వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

ఆదివారం 16, ఆగస్టు 2026 16 పేజీలు



## పరకాలలో రూ.400 కోట్లకు పైగా అభివృద్ధి పనులను ప్రారంభించనున్న సీఎం....



2లో...










### సంక్షేమ పథకాలు ప్రతి గడపకూ

# అందించడమే లక్ష్యం



7లో..

ములుగులో మిన్నంటిన దేశభక్తి..

అట్టహాసంగా స్వాతంత్య్ర దినోత్సవ సంబరాలు

చిన్నారుల ప్రదర్శనల్లో వెల్లివిరిసిన జాతీయ స్ఫూర్తి

మంత్రి సీతక్క

## ఇసుక లారీ ఢీకొని ఇద్దరి మృతి





16లో...

# పరకాలలో రూ.400 కోట్లకు పైగా అభివృద్ధి పనులను ప్రారంభించనున్న సీఎం..



సీఎం పర్యటనతో పరకాల అభివృద్ధికి కొత్త దిశ
ఎమ్మెల్యే నాగరాజు లతో కలిసి ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి పొంగులేటి..

**ఉమ్మడి వరంగల్ బ్యూరో, ఆగస్టు 15: (ప్రభాత వార్త)**

రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి మధ్యాహ్నం పరకాలలో 400 కోట్ల కు పైగా అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నారు . ఆయన పర్యటన నేపథ్యంలో పకడ్బందీ ఏర్పాట్లు పోలీస్, అధికారులు చేశారు. పరకాల లో ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, పరకాల, వర్ధన్నపేట, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యేలు రేవూరి ప్రకాశ్ రెడ్డి, కేఆర్ నాగరాజు, నాయిని రాజేందర్ రెడ్డి, హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి, వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత తో కలిసి పరకాల లోని స్థానిక అంగడి స్థలం వద్ద భారీ బహిరంగ సభ ప్రాంగణం, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రాంగణంలో హెలిపాడ్ వద్ద ఏర్పాట్లను ప్రత్యక్షంగా మంత్రి శనివారం పరిశీలించారు.

పరకాలలోని అంగడి స్థలం వద్ద సభా ప్రాంగణం, వేదిక, పార్కింగ్, ట్రాఫిక్, భద్రత, తాగునీరు, విద్యుత్, పారిశుద్ధం, వైద్య సదుపాయాలను పరిశీలించి సమర్ధవంతంగా నిర్వహించేందుకు అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా సీపీ శ్వేత, హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి, జిల్లా ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించి, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని మంత్రి ఆదేశించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా నియోజకవర్గంలో రూ.400 కోట్లకు పైగా విలువైన వివిధ అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేయనున్నట్లు తెలిపారు. ప్రజల చిరకాల అవసరాలను తీర్చే ఈ కార్యక్రమాలు పరకాల అభివృద్ధికి కొత్త ఊపునిస్తాయన్నారు.

### వంద పడకల ఆసుపత్రి పూర్తి

గతంలో శంకుస్థాపన చేసిన పరకాల వంద పడకల ఆసుపత్రి నిర్మాణాన్ని ప్రస్తుత ప్రభుత్వం అవసరమైన నిధులు సమకూర్చి పూర్తి చేసిందన్నారు. ఎంపీ డాక్టర్ కడియం కావ్య, ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి కృషి, ముఖ్యమంత్రి సహకారంతో ఆసుపత్రి అందుబాటులోకి వస్తుండటంతో పరకాల, పరిసర ప్రాంతాల ప్రజలకు మెరుగైన వైద్యం స్థానికంగానే లభించనుందని పేర్కొన్నారు.

### పేదల సొంతింటి కలకు భరోసా

ఇందిరమ్మ ఇళ్ల పథకంలో రెండు విడతల్లో పరకాల నియోజకవర్గానికి సుమారు 6,000 ఇళ్లు మంజూరయ్యాయని తెలిపారు. మొదటి విడతలో 3,500, రెండో విడతలో 2,500 ఇళ్లు మంజూరు కాగా, ఒక్కో ఇంటికి రూ.5 లక్షల చొప్పున సుమారు రూ.300 కోట్ల ఆర్థిక సహాయం అందనుందని చెప్పారు. అర్హులైన మరిన్ని కుటుంబాలకు ఇళ్లు మంజూరు చేస్తామని తెలిపారు.

ముఖ్యమంత్రి సభకు పరకాల నియోజకవర్గం నుంచి సుమారు 75 వేల నుంచి 80 వేల మంది ప్రజలు తరలిరానున్న నేపథ్యంలో పార్కింగ్, ట్రాఫిక్, భద్రతతో పాటు అత్యవసర సేవలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.

సంక్షేమం, అభివృద్ధికి సమాన ప్రాధాన్యతనిస్తూ ప్రభుత్వం ముందుకు సాగుతోందని, పరకాల నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి పథంలో తీసుకెళ్లేందుకు నిరంతరం కృషి చేస్తామని మంత్రి స్పష్టం చేశారు.

ఈ సందర్భంగా పరకాల మున్సిపల్ చైర్మన్ సునీల్ కుమార్, ఆర్ అండ్ బి ఎస్ ఇ సురేష్ బాబు, పరకాల మున్సిపల్ కమిషనర్ పవన్, ట్రైనీ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రోహిత్ నేత, పరకాల ఆర్డిఓ డి ఎస్ వెంకన్న, వివిధ శాఖల అధికారులు అరుణ్ కుమార్, తదితరులతో పాటు స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఆగస్టు 16న( ఆదివారం) మధ్యాహ్నం పరకాలలో పర్యటించనున్న నేపథ్యంలో పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అధికారులను ఆదేశించారు.

పరకాల లో ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, పరకాల, వర్ధన్నపేట, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యేలు రేవూరి ప్రకాశ్ రెడ్డి, కేఆర్ నాగరాజు, నాయిని రాజేందర్ రెడ్డి, హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి, వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత తో కలిసి పరకాల లోని స్థానిక అంగడి స్థలం వద్ద భారీ బహిరంగ సభ ప్రాంగణం, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రాంగణంలో హెలిపాడ్ వద్ద ఏర్పాట్లను ప్రత్యక్షంగా మంత్రి శనివారం పరిశీలించారు.

పరకాలలోని అంగడి స్థలం వద్ద సభా ప్రాంగణం, వేదిక, పార్కింగ్, ట్రాఫిక్, భద్రత, తాగునీరు, విద్యుత్, పారిశుద్ధం, వైద్య సదుపాయాలను పరిశీలించి సమర్ధవంతంగా నిర్వహించేందుకు అధికారులకు పలు సూచనలు చేశారు.

ఈ సందర్భంగా సీపీ శ్వేత, హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి, జిల్లా ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించి, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని మంత్రి ఆదేశించారు.

ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా నియోజకవర్గంలో రూ.400 కోట్లకు పైగా విలువైన వివిధ అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేయనున్నట్లు తెలిపారు. ప్రజల చిరకాల అవసరాలను తీర్చే ఈ కార్యక్రమాలు పరకాల అభివృద్ధికి కొత్త ఊపునిస్తాయన్నారు.

వంద పడకల ఆసుపత్రి పూర్తి గతంలో శంకుస్థాపన చేసిన పరకాల వంద పడకల ఆసుపత్రి నిర్మాణాన్ని ప్రస్తుత ప్రభుత్వం అవసరమైన నిధులు సమకూర్చి పూర్తి చేసిందన్నారు. ఎంపీ డాక్టర్ కడియం కావ్య, ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి కృషి, ముఖ్యమంత్రి సహకారంతో ఆసుపత్రి అందుబాటులోకి వస్తుండటంతో పరకాల, పరిసర ప్రాంతాల ప్రజలకు మెరుగైన వైద్యం స్థానికంగానే లభించనుందని పేర్కొన్నారు.

పేదల సొంతింటి కలకు భరోసా ఇందిరమ్మ ఇళ్ల పథకంలో రెండు విడతల్లో పరకాల నియోజకవర్గానికి సుమారు 6,000 ఇళ్లు మంజూరయ్యాయని తెలిపారు. మొదటి విడతలో 3,500, రెండో విడతలో 2,500 ఇళ్లు మంజూరు కాగా, ఒక్కో ఇంటికి రూ.5 లక్షల చొప్పున సుమారు రూ.300 కోట్ల ఆర్థిక సహాయం అందనుందని చెప్పారు. అర్హులైన మరిన్ని కుటుంబాలకు ఇళ్లు మంజూరు చేస్తామని తెలిపారు.

ముఖ్యమంత్రి సభకు పరకాల నియోజకవర్గం నుంచి సుమారు 75 వేల నుంచి 80 వేల మంది ప్రజలు తరలిరానున్న నేపథ్యంలో పార్కింగ్, ట్రాఫిక్, భద్రతతో పాటు అత్యవసర సేవలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.

సంక్షేమం, అభివృద్ధికి సమాన ప్రాధాన్యతనిస్తూ ప్రభుత్వం ముందుకు సాగుతోందని, పరకాల నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి పథంలో తీసుకెళ్లేందుకు నిరంతరం కృషి చేస్తామని మంత్రి స్పష్టం చేశారు.

ఈ సందర్భంగా పరకాల మున్సిపల్ చైర్మన్ సునీల్ కుమార్, ఆర్ అండ్ బి ఎస్ ఇ సురేష్ బాబు, పరకాల మున్సిపల్ కమిషనర్ పవన్, ట్రైనీ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రోహిత్ నేత, పరకాల ఆర్డిఓ డి ఎస్ వెంకన్న, వివిధ శాఖల అధికారులు అరుణ్ కుమార్, తదితరులతో పాటు స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**దేవరుప్పుల, ఆగస్టు 15 ప్రభాతవార్త :**



దేవరుప్పుల మండలకేంద్రంతోపాటు మండలంలోని అన్నిగ్రామాల్లో 80 స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ముందుగా దేవరుప్పుల పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ ఊర సృజన్‌కుమార్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఆతర్వాత ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో మేనకపొడెల్, తహసీల్ కార్యాలయంలో తహసిల్దార్ అహ్మద్ జాతీయ జెండాలను ఎగురవేశారు. దేవరుప్పుల బీఆర్‌ఎస్ కార్యాలయంవద్ద మండలఅధ్యక్షులు తీగలదయాకర్ జాతీయజెండాను ఆవిష్కరించారు. జిపి వద్ద సర్పంచ్ పెద్ది కృష్ణమూర్తి, కామారెడ్డిగూడెం జిపివద్ద సర్పంచ్ చింత రవి, సీతారాంపురం జిపివద్ద సర్పంచ్ బస్వపేలేంద్ర, కోలుకొండలో సర్పంచ్ కోతిస్రవంతి, కడవెండిలో సర్పంచ్ భాషి పాకరాములు జాతీయ జెండాలను ఎగురవేశారు. అదేవిధంగా ఆయాగ్రామాల పాఠశాలల్లో హెడ్మాస్టర్లు జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. అంతేకాకుండా అన్ని గ్రామ పంచాయతీలలో గ్రామసభలు నిర్వహించారు. అదేవిధంగా సీతారాంపురం గ్రామంలో సంపూర్ణ మద్యపాన నిషేధంపై గ్రామస్తులు గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ ఎలేంద్ర, ఉపసర్పంచ్ కుమార్, వార్డుసభ్యులు, సిఏలు, మహిళా సంఘాల ప్రతినిధులు, అన్ని పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



**రఘునాథపల్లి, ఆగస్టు 15 ప్రభాతవార్త :**

80వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా శనివారం రఘునాథపల్లి మండలంలోని వివిధగ్రామాల్లో జాతీయజెండా రెప రెపలాడింది. స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద తహశీల్దార్ రాజేష్‌రెడ్డి, సర్కిల్ కార్యాలయం వద్ద సీఐ ఎడబెల్లిశ్రీనివాస్‌రెడ్డి, స్థానిక పోలీస్‌స్టేషన్లో ఎస్ఐ నరేష్‌యాదవ్, ఎంపీడీవో కార్యాలయంవద్ద ఎంపీడీఓ శ్రీనివాస్, ఐకేపీ కార్యాలయం వద్ద అధ్యక్షురాలు, వ్యవసాయశాఖ కార్యాలయం వద్ద ఏఓ, ఏఈఓలు జాతీయజెండాలను ఎగురవేశారు. వివిధ జీపీకార్యాలయల వద్ద గ్రామసర్పంచ్లు, వివిధ పార్టీ కార్యాలయం వద్ద ఆయా పార్టీలమండల నాయకులు జాతీయ జెండాను ఎగురవేశారు. కార్యక్రమాలలో ఆయాశాఖల అధికారులు. సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. అలాగేమోడల్ స్కూల్‌లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవవేడుకలుఅత్యంత వైభవంగా దేశభక్తి ఉత్సాహంతో జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అమ్మ ఆదర్శ పాఠశాల చైర్పర్సన్ శ్యామల హాజరయ్యారు. పాఠశాల ఆవరణకు విచ్చేసిన ముఖ్యఅతిథికి ప్రిన్సిపాల్ పాలకుర్తి శ్రీధర్, ఉపాధ్యాయ బృందం. స్కౌట్స్, గైడ్స్ విద్యార్థులు ఘనంగా స్వాగతం పలికారు.కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు గణేష్ కందగట్ల, జయశ్రీ, మల్లంశ్రీధర్, కట్టరాజు, మోహన్‌రావు, రవి, శ్రీను, బలరాజు, రాజయ్య, వెనిల్, రుద్రమదేవి. సౌజన్యప్రియ, పార్వతి, శశికుమారి, మాలతి, వసంత మాధురి పాల్గొన్నారు.

## కొండాపూర్‌లోని బెల్టుషాపుల్లో మద్యం అమ్మకాలు బంద్

**చిల్పూర్, ఆగస్టు 15 ప్రభాతవార్త :**

చిల్పూర్ మండలం కొండాపూర్ గ్రామంలో శనివారర సర్పంచ్ దేవేందర్‌నాయక్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గ్రామసభలో సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలోని బెల్టుషాపుల్లో మద్యం అమ్మవద్దు అని సర్పంచ్ దేవేందర్ పేర్కొన్నారు. ఈసందర్భంగా గ్రామంలోని కమిటీ సభ్యులతో కూడి మద్యం నిషేధాన్ని 10 సెప్టెంబర్, 2026 నుండి అమలులోకి రావడం జరుగుతుందని సర్పంచ్ తీర్మానం అమలుచేశారు. ఎవరైనా మద్యం అమ్మినట్లయితే ఒక లక్షరూపాయలు జరిమానా వేయడం జరుగుతుంది అని సర్పంచ్ దేవేందర్ హెచ్చరించారు.

# స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలు ఆదర్శనీయం...

### - కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కటకం అశోక్

### - కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

మహాదేవపూర్, ఆగస్టు 15, ప్రభాతవార్త:



మహాదేవపూర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కటకం అశోక్ ఆధ్వర్యంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆయన జాతీయ జెండాను ఆవిష్కరించి, జాతీయ గీతాన్ని ఆలపించారు. అనంతరం దేశ స్వాతంత్రం కోసం ప్రాణాలర్పించిన సమరయోధులకు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కటకం అశోక్ మాట్లాడుతూ.. మహనీయుల త్యాగాలను నేటి యువత ఆదర్శంగా తీసుకొని దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. వేడుకల్లో భాగంగా విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ హసినాబాను అక్బర్ ఖాన్, మాజీ అధ్యక్షుడు అక్బర్ ఖాన్, పీఏసీఎస్ చైర్మన్ చల్ల తిరుపతిరెడ్డి, మాజీ జడ్పీటీసీ గుడాల అరుణ శ్రీనివాస్, మాజీ ఎంపీపీ బన్సోద రాణి బాయ్, మహిళా అధ్యక్షురాలు బండెల సత్యమ్మ, ఇతర ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# పెద్దంపేటలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు..

### – మువ్వన్నెల జెండాను ఆవిష్కరించిన సర్పంచ్ బీసుల లావణ్య రాజేష్

మహాదేవపూర్, ఆగస్టు 15, ప్రభాతవార్త:



పెద్దంపేట గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ వద్ద ఏర్పాటు చేసిన జాతీయ జెండాను సర్పంచ్ బీసుల లావణ్యరాజేష్ ఆవిష్కరించి, వందనం సమర్పించారు. దేశ స్వాతంత్రం కోసం త్యాగాలు చేసిన మహనీయుల సేవలను సర్పంచ్ ఈ సందర్భంగా గుర్తుచేసుకుంటూ, గ్రామ ప్రజలందరికీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. గ్రామాభివృద్ధికి పాలకవర్గం, ప్రజలు కలిసికట్టుగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ వేడుకల్లో ఉప సర్పంచ్ గడ్డం రాజు గౌడ్, పంచాయతీ సెక్రటరీ ఏ. సమ్మయ్యలతో పాటు పాలకవర్గ సభ్యులు, గ్రామ పెద్దలు మరియు ప్రజలు పాల్గొన్నారు.

# జాతీయ జెండాను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

ప్రభాతవార్త ప్రతినిధి, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో :



స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం స్థానిక ఐడిఓసి కార్యాలయంలో వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం జిల్లా ప్రజలందరికీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. దేశ స్వాతంత్రం కోసం పోరాడిన మహనీయుల త్యాగాలను స్మరించుకుంటూ, వారి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ పునరంకితం కావాలని పిలుపునిచ్చారు. అనంతరం విద్యాభివృద్ధికి ప్రోత్సాహంగా పలువురు ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు కలెక్టర్ నోట్‌బుక్స్‌ను పంపిణీ చేశారు. విద్యార్థులు బాగా చదువుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించి, సమాజానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ వేడుకల్లో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, డిఆర్వో వసంత కుమారిలతో పాటు వివిధ శాఖల జిల్లా అధికారులు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మహాముత్తారంలో అంబరాన్నంటిన స్వాతంత్ర్య దినోత్సవ సంబురాలు...

### - ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాల్లో మువ్వన్నెల జెండా ఆవిష్కరణ..

### - జాతీయభావంతో మార్మోగిన వాడవాడలు..

మహాముత్తారం, ఆగస్టు 15, ప్రభాతవార్త:



మహాముత్తారం మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లో శనివారం 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను అత్యంత ఘనంగా జరుపుకున్నారు. మండల వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు, పాఠశాలలు, రాజకీయ పార్టీల కార్యాలయాల వద్ద మువ్వన్నెల జెండాను రెపరెపలాడించి దేశభక్తిని చాటుకున్నారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ దండు శ్రీనివాస్, పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ గొర్ల రమేష్, ఎంపీడీఓ ఆఫీసులో ఎంపీడీఓ ప్రకాష్, ఐకేపీ కార్యాలయంలో ఏపీఎం గిరిబాబు జెండాను ఎగురవేశారు. అలాగే ప్యాక్స్ కార్యాలయంలో చైర్మన్ సోమ శాంతకుమార్, విద్యుత్ సబ్ స్టేషన్‌లో ఏఈ ప్రశాంత్ కుమార్ రెడ్డి, పశువైద్యశాలలో డాక్టర్ భరత్ జెండా వందనం చేశారు. గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ కొండగొర్ల బాపు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు సురేందర్ రెడ్డి, ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుడు ప్రభాకర్, గౌతమ్ మోడల్ స్కూల్‌లో రాంచందర్ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. బీఆర్ఎస్, బీజేపీ మండల అధ్యక్షులు మార్క రాము గౌడ్, పూర్ణ చందర్‌లు తమ పార్టీల కార్యాలయాల వద్ద జెండాలను ఎగురవేశారు. మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలు, ఇతర ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో సర్పంచులు, ఉపాధ్యాయులు, ప్రజలు పాల్గొని స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను జయప్రదం చేశారు.

# మండల కాంగ్రెస్ అధ్యక్షుడు జాడి రాజయ్య ఆధ్వర్యంలో మువ్వన్నెల జెండా ఆవిష్కరణ...

మహాముత్తారం, ఆగస్టు 15, ప్రభాతవార్త:



మహాముత్తారం మండల కేంద్రంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జాడి రాజయ్య ఆధ్వర్యంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ వేడుకల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, మహిళా మరియు యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. జెండా ఆవిష్కరణ అనంతరం నాయకులు మాట్లాడుతూ... స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకున్నారు. కార్యక్రమంలో కాటారం డివిజన్ సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు కొండగొర్ల బాపు, మాజీ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు లింగమల దుర్గయ్య, మాజీ పాక్స్ చైర్మన్ ముక్కెర రాజమల్లు గౌడ్, మహిళా మండల అధ్యక్షురాలు సుజాత, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జాటోత్ వంశీ రాజ్, మాజీ కోఆప్షన్ మెంబర్ నజీర్ ఖాన్, మండల పార్టీ ఉపాధ్యక్షుడు గద్దం రాజబాబు, మహిళా మండల ఉపాధ్యక్షురాలు బొౌతు రమ్య, ప్రధాన కార్యదర్శి లక్ష్మి, మహాముత్తారం టౌన్ యూత్ ప్రెసిడెంట్ సుధాకర్, ఉపసర్పంచ్ రామ్‌నేని పూజిత కృష్ణరాజు, గ్రామ యూత్ అధ్యక్షుడు ప్రసాద్, సీనియర్ నాయకుడు మార్క బాపు గౌడ్, మహిళా మరియు యువజన కాంగ్రెస్ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

# తెల్లవారితే పుట్టిన రోజు... రాత్రి రోడ్డు ప్రమాదం

### - యువకుడి దుర్మరణం

### - ముగ్ధుంపురంలో అలుముకున్న విషాదచాయలు

నర్సంపేట, ఆగస్టు 15, ప్రభాతవార్త:



తెల్లవారితో తన పుట్టిన రోజు వేడుకను కుటుంబంలో స్నేహితులతో గడిపి జరుపుకోవాలని ఇంటికి వస్తున్న క్రమంలో యువకుడు రాత్రి రోడ్డు ప్రమాదంలో దుర్మరణం చెందిన విషాదకర సంఘటన స్థానిక ముగ్ధుంపురంలో శనివారం నెలకొంది. స్థానికుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన చీకటి ప్రదీప్(26) అనే యువకుడు బిటెక్ పూర్తి చేసి హైదరాబాద్‌లోని ప్రముఖ మెడిసిన్ హెల్త్ కేర్ కంపెనీలో ఉద్యోగం చేస్తున్నాడు. కాగా ఇతని పుట్టిన రోజు శనివారం జరుపుకోవాల్సి ఉంది. అంతేగాక వీకెండ్ కావడంతో శుక్రవారం రాత్రి హైదరాబాద్ నుంచి ద్విచక్ర వాహనంతో బయల్దేరాడన్నారు. కాగా హైదరాబాద్ వరంగల్ ప్రధాన రహదారి అలేరు సమీపంలో వాహనం ఢీకొనడంతో యువకుడు అక్కడికక్కడే మృతిచెందాడన్నారు. కాగా యువకుడికి ఇటీవలే నర్సంపేట పట్టణానికి చెందిన ఓ యువతితో అతనికి వివాహం నిశ్చయమైంది. ఫిబ్రవరిలో వివాహం చేయాలని ఆ రెండు కుటుంబాలు సన్నాహాలు చేస్తున్న క్రమంలో ప్రదీప్ మృతితో రెండు కుటుంబాలు విశాదంలో మునిగాయి.

### - తల్లి మృతిచెందిన ఆరు నెలలకే....

కాగా గ్రామానికి చెందిన చీకటి భాగ్యమ్మ ప్రభాకర్ దంపతులకు ఇద్దరు కుమారులు భాగ్యమ్మ అంగన్‌వాడి టీచర్‌గా పనిచేయగా నర్సంపేట ఆర్టీసి డిపోలో డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. కాగా అనారోగ్యానికి గురైన భాగ్యమ్మ గత ఫిబ్రవరిలో మృతిచెందింది. తల్లి మృతి చెంది ఆరు నెలలు గడవక ముందే చిన్న కుమారుడు రోడ్డు ప్రమాదంలో దుర్మరణం చెందడంతో కుటుంబంలో తీవ్ర విషాదచాయలు అలుముకున్నాయి. కొడుకు వద్ద తండ్రి రోదిస్తున్న తీరు పలువురిని కంటతడిపెట్టించింది. చేతికందిన కొడుకు మరో ఆరు నెలలో వివాహం చేయాల్సింది పోయి ఇలా అకాల మరణం చెందడంపై వారు జీర్ణించుకోలేక పోతున్నారు. అలాగే గ్రామంలో సైతం విషాదచాయలు అలుముకున్నాయి. కాగా మృతుని తండ్రి చీకటి ప్రభాకర్ ఆర్టీసీలో డ్రైవర్‌గా విధులు నిర్వహిస్తుండటంతో ఆర్టీసి కార్మికులు వారి కుటుంబానికి సంతాపం తెలిపారు.

# ఎమ్మెల్యే నన్నపునేనితో సహా పలువురిపై కేసు నమోదు

నర్సంపేట, ఆగస్టు 15, ప్రభాతవార్త:

నర్సంపేట మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ పెద్ది సుదర్శన్‌రెడ్డి విగ్రహావిష్కరణ నేపథ్యంలో వరంగల్ తూర్పు మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్‌తో పాటు మరికొంత మందిపై పోలీసులు కేసు నమోదు చేశారు. పెద్ది సుదర్శన్‌రెడ్డి విగ్రహం ఏర్పాటు చేయాలనే లక్ష్యంతో పట్టణంలోని మెడికల్ కళాశాల ముందు బిఆర్ఎస్ శ్రేణులు 11వ రోజు గద్దె నిర్మించగా ఇట్టి గద్దెను మున్సిపల్ సిబ్బంది అనుమతి లేదంటూ కూల్చివేశారు. దీంతో బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఆందోళన చేసి మరుసటి రోజు ఆ వెంటనే గద్దె నిర్మించి విగ్రహాన్ని ప్రతిష్టాపన చేశారు. ఈ క్రమంలో పోలీసులకు, బిఆర్ఎస్ పార్టీ శ్రేణులకు మధ్య వివాదం చోటు చేసుకుంది. కానిస్టేబుల్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎమ్మెల్యేతో పాటు నర్సంపేటకు చెందిన శీలం వీరన్న, రాయిడి దుశ్యాంత్‌రెడ్డి, సంఘటి సూరయ్య, దోనాల రజితలపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు ఎఫ్ఐఆర్‌లో పేర్కొన్నారు.

# ఉత్తమ ప్రతిభ పురస్కారం అందుకున్న తహసీల్దార్ నాగరాజు

కాటారం, ఆగస్టు 15, ప్రభాతవార్త:



80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల (2026) సందర్భంగా ప్రతిష్టాత్మక ఉత్తమ ప్రతిభ పురస్కారం అందుకోవడం పట్ల తీవ్ర సంతోషాన్ని, గౌరవాన్ని కాటారం తహసీల్దార్ నాగరాజు, ఎంపిడిఓ అద్దూరి బాబు మహదేవపూర్ సిడిపిఓ ఆర్ రాధిక రెడ్డి సంతోషం వ్యక్తం చేశారు. విధి నిర్వహణలో చూపిన ప్రతిభకు గానూ ఈ గుర్తింపు లభించిందని తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఈ పురస్కారం కేవలం మా కృషి మాత్రమే కాదని, విధి నిర్వహణలో మాకు నిరంతరం సహకరించిన ఉన్నతాధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు, మీడియా మిత్రులు మరియు ప్రజలందరి సహకారానికి దక్కిన గుర్తింపు ఇది అని పేర్కొన్నారు. తమపై నమ్మకంతో బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించేలా ప్రోత్సహించిన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. భవిష్యత్తులో కూడా ఇదే స్ఫూర్తితో మరింత బాధ్యతాయుతంగా సేవలు అందిస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు.

# మేడిపల్లిలో తాగునీటి కష్టాలు...

**- 1వ వార్డులో నిలిచిన నీటి సరఫరా...**

**- వార్డు మెంబర్‌కే తప్పని ఇబ్బందులు..**

**- వెంటనే సమస్యను పరిష్కరించాలని గ్రామస్థుల డిమాండ్**

**కాటారం, ఆగస్టు 15, ప్రభాతవార్త:**

కాటారం మండలం మేడిపల్లి గ్రామ పంచాయతీ 1వ వార్డులో గత మూడు, నాలుగు రోజులుగా తాగునీటి సరఫరా నిలిచిపోవడంతో స్థానికులు తీవ్ర తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నీరు రాక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, అధికారులు తక్షణమే స్పందించి సరఫరాను



పునరుద్ధరించాలని 1వ వార్డు మెంబర్ కోరారు. ఈ సందర్భంగా స్థానిక గ్రామ సభ్యుడు అప్పాల భూమేష్ యాదవ్ మాట్లాడుతూ.. కనీసం వార్డు మెంబర్‌కే తాగునీరు అందని పరిస్థితి నెలకొంటే, ఇక సామాన్య ప్రజల పరిస్థితి ఎంత దారుణంగా ఉంటుందో అర్థం చేసుకోవచ్చని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుత పరిస్థితుల్లో నీరు లేక ప్రజలు అల్లాడుతున్నారని పేర్కొన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి, తాగునీటి ఇబ్బందులను వెంటనే తొలగించాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు.




# దేశనాయకుల త్యాగాలను స్మరించుకోవాలి...

**- పాఠశాల హెచ్ఎం వందన, కరస్పాండెంట్ వలస వెంకటేశ్వర్లు**

**- వివేకానంద ఉన్నత పాఠశాలలో ఘనంగా 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు**

**కాటారం, ఆగస్టు 15, ప్రభాతవార్త :**

స్థానిక వివేకానంద ఉన్నత పాఠశాలలో 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఆనందోత్సాహాల మధ్య నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వందన మరియు కరస్పాండెంట్ వలస వెంకటేశ్వర్లు ముఖ్య అతిథులుగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. దేశ స్వాతంత్రం కోసం ప్రాణత్యాగం చేసిన గొప్ప నాయకుల పోరాట ఫలితంగానే మనకు స్వాతంత్రం లభించిందని, వారి త్యాగాలను ప్రతి ఒక్కరూ ఎల్లప్పుడూ గుర్తుంచుకోవాలని పిలుపునిచ్చారు. ఆ స్వాతంత్రాన్ని కాపాడుకుంటూ, సన్మార్గంలో పయనిస్తూ దేశానికి



ఆదర్శంగా నిలవాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ, జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని మరియు ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షి ంచారు. కార్యక్రమ అనంతరం విద్యార్థులకు, అతిథులకు మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ వేడుకల్లో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు మరియు పుర ప్రముఖులు పాల్గొన్నారు.

# చిదినేపల్లిలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు...

**- జాతీయ జెండాను ఆవిష్కరించిన సర్పంచ్ బాల్నే జగదీశ్వర్ రెడ్డి**

**కాటారం, ఆగస్టు 15, ప్రభాతవార్త:** చిదినేపల్లి గ్రామ పంచాయతీ



పరిధిలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా సర్పంచ్ బాల్నే జగదీశ్వర్ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించి, గ్రామ ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకల్లో ఉప సర్పంచ్ కొర్రాల రాజయ్య, పంచాయతీ కార్యదర్శి దేవేందర్ తో పాటు వార్డు సభ్యులు కాయిరీ పోచమల్లు, నగురపు రజినీకాంత్, మంతెన రాజశేఖర్, సోదారి రజిత, బౌతు అరుణ, కాయిరి బాలమ్మతో పాటు గ్రామానికి చెందిన మాజీ సర్పంచులు, ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# దేశభక్తుల త్యాగాలు మరవలేనివి...

**- గృహ నిర్మాణ అసోసియేషన్ అధ్యక్షుడు తెప్పల శ్రీనివాసరెడ్డి**

**- గారెపల్లిలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు...**

**కాటారం, ఆగస్టు 15, ప్రభాతవార్త:** కాటారం మండలం గారెపల్లి గ్రామంలో గృహ నిర్మాణ అసోసియేషన్ ఆధ్వర్యంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షుడు తెప్పల శ్రీనివాసరెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. ఎందరో మహనీయులు తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా దేశ స్వాతంత్ర్య పోరాటంలో అర్పించిన త్యాగాల ఫలితంగానే నేడు మనం స్వేచ్ఛా వాయువులు పీలుస్తున్నామని ఆయన అన్నారు. మన పూర్వీకులు అందించిన ఈ స్వతంత్ర ఫలాలను కాపాడుకుంటూ, మహనీయుల పోరాట పటిమను, దేశ చరిత్రను నేటి భావి భారత పౌరులకు అందించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ప్రతి



ఒక్కరూ దేశసేవలో భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ వేడుకల్లో అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు తాటి బాపు గౌడ్, ఉపాధ్యక్షుడు బొమ్మ ప్రభాకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కొట్టె సతీష్, కోశాధికారి మారగోని సంతోష్ గౌడ్ పాల్గొనగా సభ్యులు బి. శ్రీనివాస్, సి.హెచ్. సంతోష్, పి. రాజు, ప్రజ్యోత్, మహేందర్, ఎ. శ్రీనివాస్, వెంకన్న, సంపత్, మోహన్, వెంకటేశ్వర్లు, విశాల్ తదితరులు పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమమే ధ్యేయంగా పాలకవర్గం నిర్ణయాలు...

**- మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ తిర్మల సమ్మయ్య**

**- ఏఎంసీ సర్వసభ్య సమావేశంలో పలు అభివృద్ధి పనులకు ఆమోదం...**

**కాటారం, ఆగస్టు 15, ప్రభాతవార్త:**

వ్యవసాయ మార్కెట్ కమిటీ (ఏఎంసీ) కాటారం కార్యాలయంలో శనివారం పాలకవర్గ సర్వసభ్య సమావేశం చైర్‌పర్సన్ తిర్మల సమ్మయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో రైతుల సంక్షేమం, మార్కెట్ యార్డ్ అభివృద్ధికి సంబంధించిన పలు కీలక అంశాలపై సుదీర్ఘంగా చర్చించి ఏకగ్రీవంగా తీర్మానాలు ఆమోదించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ తిర్మల సమ్మయ్య మాట్లాడుతూ.. మార్కెట్ యార్డ్‌కు వచ్చే రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని వసతులు కల్పిస్తున్నామని తెలిపారు. మార్కెట్ యార్డ్‌కు వచ్చే రైతులు మరియు వ్యాపారుల కోసం నూతనంగా మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టాలని నిర్ణయించారు. వేసవి, వ్యాపార సమయాల్లో రైతులకు ఇబ్బంది కలగకుండా నిరంతరం తాగునీటి సదుపాయం కల్పించేందుకు అవసరమైన చర్యలు చేపట్టనున్నట్లు వెల్లడించారు. పన్నుల వసూలు, అక్రమ రవాణా అడ్డుకట్ట వేసేందుకు చెక్ పోస్ట్ నిర్వహణను మరింత వేగవంతం మరియు పటిష్టం చేయాలని నిశ్చయించారు. ఈ ప్రాంత మిర్చి రైతుల ప్రయోజనార్థం, పంటకు సరైన మద్దతు ధర లభించే వరకు నిల్వ ఉంచుకునేలా నూతన కోల్డ్ స్టోరేజ్ గోదాము నిర్మించాలని తీర్మానించారు. దీంతో పాటు మార్కెట్ కమిటీ పరిధిలో చేపట్టాల్సిన పలు ఇతర అభివృద్ధి పనులకు పాలకవర్గం ఆమోదం తెలిపింది. కార్యక్రమంలో ఏఎంసీ పాలకవర్గ సభ్యులు, డైరెక్టర్లు, మార్కెటింగ్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# మెకానిక్ యూనియన్ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య వేడుకలు..

**- టూ వీలర్ మెకానిక్ యూనియన్ నూతన కార్యవర్గం ఎన్నిక...**

**కాటారం, ఆగస్టు 15, ప్రభాతవార్త:** కాటారం మండల కేంద్రంలోని టూ వీలర్ మెకానిక్స్ యూనియన్ ఆధ్వర్యంలో 80వ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మెకానిక్ సోదరులందరూ కలిసి జాతీయ జెండాను ఆవిష్కరించి, ఘనంగా వందనం సమర్పించారు.

**- నూతన యూనియన్ సంఘం ఏర్పాటు**

జెండా ఆవిష్కరణ అనంతరం టూ వీలర్ మెకానిక్స్ నూతన యూనియన్ సంఘాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘం గౌరవ అధ్యక్షులుగా జోతిరాజ్, ముఖ్య సలహాదారులుగా ఎం . శ్రీనివాస్, అధ్యక్షులుగా కుసుమ శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా పి. రాజేందర్, సెక్రటరీగా దీకొండ నరేందర్, కోశాధికారులుగా పూర్ణచందర్, శంకరి, ప్రచార కార్యదర్శులుగా రాజు, సందీప్ వీరితో పాటు పలువురిని నూతన కార్యవర్గ



సభ్యులుగా ఎన్నుకున్నారు.

**- బిఎస్ 6 ట్రెనింగ్ సర్టిఫికెట్ల పంపిణీ**

ఇటీవల జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో నిర్వహించిన బిఎస్ 6 వాహనాల సాంకేతికతపై అవగాహన సదస్సు (ట్రెనింగ్) లో పాల్గొన్న మెకానిక్ సభ్యులందరికీ ఈ సందర్భంగా సర్టిఫికెట్లను అందజేశారు. కార్యక్రమంలో సంఘం సభ్యులు, మెకానిక్ సభ్యులు పాల్గొన్నారు.

# ఏఎంసీలో మువ్వన్నెల జెండా ఎగురవేసిన పంతకాని తిర్మల సమ్మయ్య

**కాటారం ఆగస్టు 15, ప్రభాతవార్త:** కాటారం వ్యవసాయ మార్కెట్



కమిటీ కార్యాలయంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ సంబరాలు మిన్నంటాయి. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ కార్యాలయ ప్రాంగణంలో ఛైర్ పర్సన్ పంతకాని తిర్మల సమ్మయ్య జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, హాజరైన వారందరికీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. జాతీయ జెండాకు సెల్యూట్ చేస్తూ స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకున్నారు. ఈ వేడుకల్లో పాలకవర్గ సభ్యులు, కాటారం మండల పరిధిలోని వివిధ ప్రాంతాల కార్యకర్తలు, స్థానిక ప్రజలు మరియు రైతులు పాల్గొని కార్యక్రమాన్ని దిగ్విజయం చేశారు.

# జాదరావుపేటలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు..

**- విద్యార్థులకు స్కూల్ షూస్ పంపిణీ చేసిన దుర్గం చంద్రశేఖర్...**

**- గ్రామ పాలక వర్గం ఘన సన్మానం...**

**కాటారం, ఆగస్టు 15, ప్రభాతవార్త:** జాదరావుపేట గ్రామంలోని మండల పరిషత్ పాఠశాలలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ వాస్తవ్యులు దుర్గం చంద్రశేఖర్ తన సొంత ఖర్చులతో పాఠశాల విద్యార్థులందరికీ స్కూల్ షూస్‌ను పంపిణీ చేశారు. పిల్లల విద్యాభివృద్ధి, ఆరోగ్యంపై ఆయన చూపుతున్న ప్రత్యేక శ్రద్ధను అభినందిస్తూ పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు ఆయనను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గ్రామ సర్పంచ్ బండి సువర్ణ రమేష్, ఉప సర్పంచ్



కోట అశోక్ , వార్డు మెంబర్లు రవి, అజయ్, సురేష్ తదితర పాలక వర్గ సభ్యులు హాజరయ్యారు. దుర్గం చంద్రశేఖర్ సేవాభావాన్ని కొనియాడిన సర్పంచ్, పాలక మండలి సభ్యులు... ఆయన భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించి, గ్రామ అభివృద్ధికి మరిన్ని సేవా కార్యక్రమాలు అందించాలని ఆకాంక్షిస్తూ ధన్యవాదాలు తెలిపారు. ఈ వేడుకల్లో పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# కాళేశ్వరంలో మురిసిన మువ్వన్నెల జెండా...

– వాడవాడలా మిన్నంటిన 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు...

**మహాదేవపూర్, ఆగస్టు 15, ప్రభాతవార్త:**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాళేశ్వరంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా, ఉత్సాహభరిత వాతావరణంలో జరిగాయి. వేడుకల్లో భాగంగా గ్రామంలోని ప్రధాన కూడళ్లు, ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాల వద్ద మువ్వన్నెల జెండాలు రెపరెపలాడాయి.

– పంచాయతీ కార్యాలయంలో ఆవిష్కరణ...

కాళేశ్వరం గ్రామ పంచాయతీ ఆవరణలో సర్పంచ్ వెన్నపురెడ్డి మోహన్ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఉపసర్పంచ్ చెమ్మాల సుధీర్ కుమార్, వార్డు సభ్యులు మరియు స్థానికులు జెండాకు గౌరవ వందనం సమర్పించారు.

– హరిత హోటల్‌లో జాతీయ గీతాలాపన...

కాళేశ్వరంలోని స్థానిక హరిత హోటల్‌లో మేనేజర్ జక్కం సురేష్



జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం అందరూ కలిసి జాతీయ గీతాన్ని ఆలపించి దేశభక్తిని చాటుకున్నారు. గ్రామంలోని ప్రతి వాడలోనూ జాతీయ జెండాలను ఆవిష్కరించి, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకున్నారు. చిన్నారులు, యువత పెద్ద ఎత్తున పాల్గొనడంతో కాళేశ్వరం అంతటా తిరంగా పండగ శోభ సంతరించుకుంది.

# తెలంగాణను అగ్రగామిగా నిలబెట్టడమే లక్ష్యం

- ప్రభుత్వ విప్ యెన్నం శ్రీనివాస రెడ్డి
- 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో జాతీయ పతాకావిష్కరణ...
- ప్రగతి, సంక్షేమ ఫలాలను వివరించిన ప్రభుత్వ విప్

**ప్రభాతవార్త ప్రతినిధి, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో**

అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తోందని, తెలంగాణ రైజింగ్–2047 విజన్‌తో రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రగామిగా నిలబెడతామని ప్రభుత్వ విప్ యెన్నం శ్రీనివాస రెడ్డి స్పష్టం చేశారు. 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం జిల్లా కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ క్రీడా ప్రాంగణంలో నిర్వహించిన వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు. వేడుకల ప్రాంగణానికి విచ్చేసిన ప్రభుత్వ విప్‌కు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు స్వాగతం పలికారు. పోలీసుల గౌరవ వందనం స్వీకరించిన అనంతరం విప్ జిల్లా ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజాప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధికి పెద్దపీట వేస్తోందని తెలిపారు. సమస్యలకు శాశ్వత పరిష్కారం కోసం చట్టాన్ని అమలు చేస్తున్నాం. జిల్లాలోని 223 గ్రామాల్లో సదస్సులు నిర్వహించి 53,763 దరఖాస్తులు స్వీకరించాం. 15 గ్రామాల్లో రీసర్వే పనులు జరుగుతున్నాయి. జిల్లాకు 4,586 ఇళ్లు మంజూరు కాగా, రూ.87.04 కోట్ల వ్యయంతో 797 ఇళ్ల నిర్మాణాలు పూర్తయ్యాయి. మిగిలిన 3,789 ఇళ్లు నిర్మాణ దశలో ఉన్నాయి. 29,683 మంది రైతులకు రూ.299.34 కోట్ల రుణమాఫీ చేశాం. 1,27,151 మంది రైతులకు ఖరీఫ్ రైతు భరోసాకి కింద రూ.144.93 కోట్ల పెట్టుబడి సాయం అందించాం. రైతుబీమా ద్వారా 271





కుటుంబాలకు రూ.13.55 కోట్లు అందజేశాం. యాసంగిలో రూ.298.21 కోట్ల విలువైన ధాన్యాన్ని కొనుగోలు చేశామన్నారు. మహిళలకు ఉచిత ఆర్టీసీ ప్రయాణం ద్వారా 2.19 కోట్ల మంది ప్రయాణించి రూ.118.04 కోట్లు ఆదా చేసుకున్నారు. 68,373 మందికి రూ.500 కే గ్యాస్ సిలిండర్ అందిస్తూ రూ.6.55 కోట్ల సబ్సిడీ ఇచ్చామన్నారు. 200 యూనిట్లలోపు ఉచిత విద్యుత్ పథకం కింద 58,298 మంది వినియోగదారులకు 15.41 లక్షల జీరో బిల్లులు జారీ చేసి రూ.50.86 కోట్ల లబ్ధి చేకూర్చామని తెలిపారు. ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.10 లక్షలకు పెంచి, జిల్లాలో 8,679 మందికి రూ.40.75 కోట్ల వైద్య సేవలు అందించాం. పాఠశాలల్లో నాణ్యమైన విద్యతో పాటు 7 పీఎం శ్రీ పాఠశాలల్లో అటల్ టింకరింగ్ ల్యాబ్‌లు ఏర్పాటు చేశామన్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. అనంతరం ఉత్తమ సేవలు అందించిన అధికారులు, సిబ్బందికి ప్రశంసా పత్రాలు, లబ్ధిదారులకు ఆస్తుల పంపిణీ చేపట్టారు. వివిధ శాఖలు ఏర్పాటు చేసిన స్టాళ్లను, ఐఅండ్ పీఆర్ ఫొటో ఎగ్జిబిషన్‌ను విప్ పరిశీలించి, అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమాలలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పి సిరిశెట్టి సంకీర్త్, అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, డిఆర్వో వసంత కుమారి, ఆర్డీఓలు శ్రీ హరికృష్ణ, రవీందర్, శిక్షణా డిప్యూటీ కలెక్టర్ నవీన్ రెడ్డి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజాబాబు, మున్సిపల్ చైర్మన్ బుర్రా కొమురయ్య, వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాస్, కౌన్సిలర్లు, అన్ని శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది, ప్రజలు, పాఠశాలల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు...

– జాతీయ జెండాను ఆవిష్కరించిన ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్

– ఉత్తమ సేవలు అందించిన సిబ్బందికి ప్రశంసా పత్రాల అందజేత

**ప్రభాతవార్త ప్రతినిధి, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో:**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా పోలీస్ కార్యాలయంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శనివారం నిర్వహించారు. జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, పోలీసు అధికారులు మరియు సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. దేశ స్వాతంత్రం కోసం ప్రాణాలర్పించిన మహనీయుల త్యాగాలను స్మరించుకోవాలని, వారి స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ అంకితభావంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసులు కీలక పాత్ర పోషిస్తున్నారని, ప్రజలతో సన్నిహితంగా ఉంటూ వారి సమస్యలను



వేగంగా పరిష్కరించాలని సూచించారు. అనంతరం, విధి నిర్వహణలో ప్రతిభ కనబరిచిన అధికారులు, సిబ్బందికి ఎస్పీ ప్రశంసా పత్రాలను అందజేసి, మిఠాయిలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ నరేష్ కుమార్, డీఎస్పీలు సంపత్ రావు, సూర్యనారాయణ, ఏవో ఫర్హానా, ఆర్ఐలు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# కాంగ్రెస్ మండల అధ్యక్షుడికి ఘన సన్మానం...

- పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి...
- ఏఎంసీ చైర్‌పర్సన్ తిర్మల సమ్మయ్య

**కాటారం, ఆగస్టు 15, ప్రభాతవార్త:**

కాటారం మండల కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన తెప్పల దేవేందర్ రెడ్డిని కాటారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్, వైస్ చైర్మన్ మరియు డైరెక్టర్లు శనివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా దేవేందర్ రెడ్డికి శాలువా కప్పి, పూల బొకే అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో



ఏఎంసీ చైర్‌పర్సన్ తిర్మల సమ్మయ్య మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ పటిష్టతకు నాయకులు, కార్యకర్తలు నిరంతరం పాటుపడాలని పిలుపునిచ్చారు. రాబోయే ఎన్నికల్లో రాష్ట్ర సమాచార సాంకేతిక, శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబును ముఖ్యమంత్రిని చేయడమే లక్ష్యంగా అందరూ ఐక్యంగా కష్టపడి పనిచేయాలని సూచించారు. ఈ సన్మాన కార్యక్రమంలో ఏఎంసీ వైస్ చైర్మన్ బ్రహ్మారెడ్డి, డైరెక్టర్లు తిరుపతి రావు, రమేష్, సడవలి, రామకృష్ణ, ఇర్షాద్, శ్రీనివాస్, శ్రీనివాస్ రెడ్డిలతో పాటు దామరకుంట ఉపసర్పంచ్ కుమార్, డీసీసీ అధికార ప్రతినిధి పంతకాని సమ్మయ్య, ప్రవీణ్ మరియు పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ధన్వాడ జెడ్పీ పాఠశాలలో ప్రతిభావంతులకు నగదు బహుమతులు...

– విద్యార్థులను ప్రోత్సహించిన సర్పంచ్ మహేష్ గౌడ్

**కాటారం, ఆగస్టు 15, ప్రభాతవార్త:**

స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ధన్వాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సర్పంచ్ చీటూరి మహేష్ గౌడ్ ఆర్థిక సాయం అందించారు. గత విద్యాసంవత్సరం పదవ తరగతి ఫలితాల్లో ప్రథమ, ద్వితీయ ర్యాంకులు సాధించిన కోరుకొప్పుల మనస్విని (535 మార్కులు), భూత్కూరి రక్షి త (519 మార్కులు)లకు సర్పంచ్ చేతుల మీదుగా వరుసగా రూ. 5,000 మరియు రూ. 3,000 నగదు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మహేష్ గౌడ్ మాట్లాడుతూ.. విద్యార్థుల ప్రతిభను గుర్తించి ప్రోత్సహించేందుకే ఈ బహుమతులు అందించినట్లు తెలిపారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని, కష్టపడి చదివి భవిష్యత్తులో గ్రామానికి, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షి ంచారు. సర్పంచ్ తీసుకున్న ఈ చొరవను పలువురు గ్రామస్థులు, ఉపాధ్యాయులు అభినందించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ తొగరి రాజేందర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సునీల్ కుమార్, వార్డు సభ్యులు కొండ్ర శివ గౌడ్, చిటూరి పద్మ, ముత్యాల రాజక్క, బొలిశెట్టి తిరుపతి, యూత్ కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు మారగోని శ్రావణ్ గౌడ్, నాయకులు పసుల కృష్ణ, ముదురుకోళ్ల సురేష్, కొండ్రా శ్రీకాంత్, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ ప్రారంభం

– మంత్రి చేతుల మీదుగా లబ్దిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులు అందుచేత

**వరంగల్ సిటీ ఆగస్టు 15 ప్రభాతవార్త :**



వరంగల్ జిల్లాలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని రాష్ట్ర దేవాదాయ, అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ శనివారం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు లబ్ధిదారులకు మంత్రి స్మార్ట్ రేషన్ కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ గతంలో రేషన్ కార్డుల నిర్వహణలో ఉన్న లోపాలను అధిగమించేందుకు ప్రభుత్వం ఆహార భద్రత వ్యవస్థను ఆధునీకరించి స్మార్ట్ రేషన్ కార్డులను అందజేస్తోందన్నారు. పేదలు కూడా సన్న బియ్యం తినాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీకి చర్యలు చేపట్టిందన్నారు. గతంలో రేషన్ కార్డుల ద్వారా వేలు ముద్రలు పడకుండా లబ్ధిదారులు ఇబ్బందులు ఎదుర్కొనేవారని, అలాంటి సమస్యను అధిగమించుటకు స్మార్ట్ రేషన్ కార్డును రాష్ట్ర ముఖ్య మంత్రి వర్యులు రాష్ట్ర వ్యాప్తం పంపిణీ చేయడం జరిగిందని వారు పేర్కొన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, ఫీజు రీయింబర్స్మెంట్, ఇందిరమ్మ ఇళ్లు తదితర సంక్షేమ పథకాలను ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ 'రేషన్ మొబైల్ అప్లికేషన్ ద్వారా స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీలో పూర్తి పారదర్శకత ఉంటుందని తెలిపారు. లబ్ధిదారుల కుటుంబం మాత్రమే కార్డును స్వైప్ చేసే విధంగా వ్యవస్థను ప్రభుత్వం రూపొందించింది అని, ఆన్‌లైన్ ద్వారా రేషన్ అందుతున్న తీరును ట్రాక్ చేసుకునే అవకాశం ఉంటుందన్నారు. జిల్లాలో ఇప్పటికే 29,772 కొత్త రేషన్ కార్డులను పంపిణీ చేశామని తెలిపారు అందులో లబ్దిదారులు 93825 ఉన్నారన్నారు. జిల్లాలో మొత్తం 296929 రేషన్ కార్డులు ఉండగా, సుమారు 9 లక్షల మంది లబ్ధిదారులకు సన్న బియ్యం అందిస్తున్నట్లు చెప్పారు. అర్హులైన ప్రతి లబ్ధిదారునికి నెలకు 6 కిలోల చొప్పున సన్న బియ్యం పంపిణీ చేస్తున్నట్లు అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బి. సంధ్యారాణి తెలిపారు. స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ వై.వి. గణేష్, వరంగల్ ఆర్డీఓ సుమ, నర్సంపేట, ఆర్డీఓ ఉమారాణి , రాష్ట్ర మేడ కార్పొరేషన్ చైర్మన్ వెంకటరాజం, గ్రంథాలయ చైర్మన్ మీసాల ప్రకాష్, జిల్లా సివిల్ సప్లై అధికారి కిష్టయ్య, డీఎం సివిల్ సప్లైస్ సంధ్యారాణి, సంబంధిత తహసీల్దార్ ఇక్బాల్, సంబంధిత మండలాల తహసీల్దార్లు, అధికారులు, సిబ్బంది, జిల్లా రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షులు మోహన్ నాయక్, జిల్లా లోని మండలాల అధ్యక్షులు, రేషన్ డీలర్లు, లబ్ధిదారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నేడే సీఎం చేతుల మీదుగా ఐడిఓసి ప్రారంభోత్సవం

సామెత జిల్లా కార్యాలయాల సముదాయం ప్రారంభోత్సవానికి సర్వం సిద్ధం.

సీఎం రాకకు ముస్తాబైన మేడారం.

అభివృద్ధికి వేదికగా నిలువనున్న పైలాన్.

విద్యుత్ దీపాల కాంతిలో కాంతులీనుతున్న నూతన కలెక్టరేట్.

రూ.16,007 కోట్ల రహదారి అభివృద్ధికి ములుగు నుంచి శ్రీకారం.

రూ.868 కోట్ల అభివృద్ధి పనులకు పైలాన్.

రూ.63.50 కోట్లతో నూతన కలెక్టరేట్.

సీఎం పర్యటనకు అన్ని ఏర్పాట్లు పూర్తి.

మంత్రి సీతక్క





**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త ఆగస్టు15:** సీఎం రేవంత్‌రెడ్డి ఆదివారం ములుగు జిల్లాలో పర్యటించనున్న నేపథ్యంలో మేడారం నుంచి ములుగు వరకు అన్ని ఏర్పాట్లు పూర్త య్యాయి. ముఖ్యమంత్రి పర్యటించే ప్రాంతాల్లో తుది ఏర్పాట్లను రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క శనివారం మహబూబాబాద్ ఎంపీ బలరాం నాయక్‌తో కలిసి పరిశీలించారు. ములుగు ప్రభుత్వ డిగ్రీ కళాశాల హెలిప్యాడ్, గట్టమ్మ సమీపంలోని పైలాన్, నూతన సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం, మేడారం వనదేవతల ప్రాంగణం, హెలిప్యాడ్, ముఖ్య మంత్రి ప్రయాణించే మార్గాలు, చేయూత పింఛన్ల మంజూరు పత్రాల పంపిణీ ప్రాంతం, ప్యూరిఫైయర్ వాటర్ ప్లాంట్‌ను పరిశీలించి అధికారులకు సూచనలు చేశారు.

## మేడారంలో ప్రత్యేక ఏర్పాట్లు.

ముఖ్య మంత్రి మేడారం చేరుకునే హెలి ప్యాడ్‌తో పాటు అక్కడి నుంచి సమ్మక్క -సారలమ్మ వనదేవతల ప్రాంగణం వరకు రహదారులు, భద్రతా ఏర్పాట్లు పూర్తి చేశారు. వనదేవతల దర్శనం, ప్రత్యేక పూజల సమయంలో ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ అధి కారులతో సమన్వయం చేశారు. ప్రాంగణం లో బారికేడింగ్, క్యూలైన్లు, వీఐపీ, వీవీఐపీ ఏర్పాట్లు, అత్యవసర మార్గాలు, విద్యుత్, తాగునీటి సదుపాయాలు సిద్ధం చేశారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు ల్యాండ్ స్కేపింగ్, మొక్కలు, పూలతో సుందరీకరణ చేపట్టారు.

## రూ.16,007 కోట్ల రహదారి అభివృద్ధికి శ్రీకారం.

గ్రామాలు, మండల కేంద్రాలు, ప్రధాన రహదారుల మధ్య అను సంధానం మెరుగుపరిచేందుకు రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టనున్న పంచాయతీరాజ్ రహదారుల అభివృద్ధి కార్యక్రమానికి ముఖ్య మంత్రి ములుగు నుంచి శ్రీకారం చుట్టనున్నారు. రూ.16,007 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న కార్య క్రమానికి గుర్తుగా గట్టమ్మ ఆలయ సమీపంలో భారీ పైలాన్‌ను ఏర్పాటు చేశారు. తొలి దశలో 2,145 రహ దారులను 7,448 కిలోమీటర్ల మేర అభివృద్ధి చేయనున్నట్లు మంత్రి తెలిపారు.

## రూ.63.50 కోట్లతో నూతన కలెక్టరేట్

రూ.63 కోట్ల 50 లక్షల నిధులతో నిర్మించిన నూతన సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయాన్ని ముఖ్యమంత్రి ప్రారంభించ నున్నారు. భవనంలో కలెక్టర్ ఛాంబర్, సమావేశ మందిరం, వివిధ శాఖల కార్యాలయాలతో పాటు విద్యుత్, జనరేటర్, తాగునీరు, పార్కింగ్ సదుపాయాలు ఏర్పాటు చేశారు. ఆవరణలో పారిశుధ్యం, ల్యాండ్‌స్కేపింగ్, విద్యుత్ దీపాల అలంకరణతో సుందరీకరణ పనులు పూర్తి చేశారు.

## రూ.868 కోట్ల పనులకు పైలాన్..

జిల్లాలో చేపట్టిన రూ.868 కోట్ల విలువైన వివిధ అభివృద్ధి పనులను సూచించే పైలాన్‌ను కూడా ముఖ్యమంత్రి ప్రారంభించనున్నారు. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లు పూర్తయ్యాయి. నూతన కలెక్టరేట్ వద్ద వీఐపీ వాహనాల పార్కింగ్, బారికేడింగ్, పోలీస్ బందోబస్తు, అగ్నిమాపక, వైద్య బృందాలు, అంబులెన్స్ తదితర అత్యవసర సేవలను అందుబాటులో ఉంచారు.

## చేయూత లబ్ధిదారులకు పింఛన్ పత్రాలు..

మేడారం వనదేవతల ప్రాంగణంలో ముఖ్య మంత్రి చేయూత పింఛన్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందించనున్నారు. లబ్ధిదారులకు కూర్చునే సదుపాయం, తాగునీరు, వైద్య సహాయం ఏర్పాటు చేశారు. భక్తులకు స్వచ్ఛమైన తాగునీరు అందించేందుకు ఏర్పాటు చేసిన ప్యూరిఫైయర్ వాటర్ ప్లాంట్‌ను ముఖ్యమంత్రి ప్రారంభించనున్నారు.

## పర్యటన షెడ్యూల్..

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదివారం మధ్యాహ్నం 1.30 గంటలకు మేడారం చేరుకుంటారు. 1.40 నుంచి 1.50 గంటల వరకు సమ్మక్క-సారలమ్మ వనదేవతలను దర్శించుకుంటారు. అనంతరం చేయూత పింఛన్ల మంజూరు పత్రాలను పంపిణీ చేసి, ప్యూరిఫైయర్ వాటర్ ప్లాంట్‌ను ప్రారంభిస్తారు. మధ్యాహ్నం 2.20 గంటలకు ములుగు ప్రభుత్వ డిగ్రీ కళాశాల హెలిప్యాడ్‌కు చేరుకుంటారు. 2.30 గంటలకు గట్టమ్మ ఆలయ సమీపంలోని రూ.16,007 కోట్ల పంచాయతీరాజ్ రహదారుల అభివృద్ధి కార్యక్రమం పైలాన్‌ను ఆవిష్కరిస్తారు. 2.40 గంటలకు రూ.868 కోట్ల అభివృద్ధి పనుల పైలాన్‌ను ప్రారంభించి, నూతన సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయాన్ని ప్రారంభిస్తారు. అనంతరం 3 గంటలకు హెలికాప్టర్‌లో పరకాల పర్యటనకు బయలు దేరుతారు.

## లోటుపాట్లకు తావులేకుండా..

ముఖ్య మంత్రి పర్యటనలో ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా ప్రతి శాఖకు అప్పగించిన బాధ్యతలను సమన్వయంతో పూర్తి చేయాలని మంత్రి సీతక్క అధికారులను ఆదేశించారు. భద్రత, పారిశుధ్యం, తాగునీరు, విద్యుత్, వైద్యం, ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్, బారికేడింగ్ ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలని సూచించారు. పర్యటన పూర్తయ్యే వరకు అధికారులు తమకు కేటాయించిన ప్రాంతాల్లో అందుబాటులో ఉండాలని ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు, జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్, ఐటీడీఏ పీవో లెనిన్ వత్సల్ టోప్పో, భూపాలపల్లి ఎస్పీ సంకీర్త్, ఏటూరునాగారం ఏఎస్పీ మనన్ భట్, అదనపు కలెక్టర్లు సిహెచ్ మహేందర్ జి, సంపత్‌రావు, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ రేగ కళ్యాణి, ఆర్డీవో కృష్ణవేణి, స్థానిక ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ములుగు వార్త

## స్వాతంత్ర్య వేడుకల్లో ప్రత్యేక ఆకర్షణగా మీసేవ స్టాల్

**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాతవార్త ఆగస్టు 15:**



80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా ములుగులో ఏర్పాటు చేసిన మీసేవ స్టాల్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. మీసేవ ద్వారా అందు బాటులోకి వచ్చిన నూతన సేవలపై ప్రజలకు అవగాహన కల్పించేలా స్టాల్‌ను ఏర్పాటు చేసినట్లు అదనపు కలెక్టర్ సిహెచ్ మహేందర్ జి తెలిపారు. మీసేవ ద్వారా రైతులకు ఉపయోగపడే యూరియా బుకింగ్, ఎస్ఎస్‌సీ ఈమెమో ప్రింట్, రెండు నిమిషాల్లో కుల ధ్రువీకరణ పత్రం వంటి సేవలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. యూరియా బుకింగ్ కోసం రైతులు పట్టాదారు పాసుపుస్తకం, రిజిస్టర్డ్ మొబైల్ నంబర్ వివరాలతో సమీప మీసేవ కేంద్రాన్ని సంప్రదించ వచ్చన్నారు. ఈ సేవకు రూ.10 రుసుము చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. పోడు పట్టాలు కలిగిన రైతులు కూడా ఈ సేవను వినియోగించు కోవచ్చన్నారు. ఎస్ఎస్‌సీ ఈమెమో సేవ ద్వారా 2004 నుంచి పూర్తయిన పదో తరగతి పరీక్షల ఈమెమోను మీసేవ కేంద్రాల్లో పొందవచ్చన్నారు. హాల్‌టికెట్ నంబర్, పరీక్ష పూర్తయిన సంవత్సరం వివరాలు అందిస్తే మీసేవ స్టేషనరీపై ప్రింట్ ఇస్తారని, ఇందుకు రూ.62 రుసుము నిర్ణయించినట్లు తెలిపారు. గ్రామ పాలనాధికారులు, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ల కోసం ప్రత్యేక మీసేవ మొబైల్ యాప్‌లను ప్రభుత్వం అందుబాటులోకి తీసుకువచ్చిందన్నారు. ఆదాయం, కులం, నివాసం, కుటుంబ సభ్యుల ధ్రువీకరణ, లేట్ రిజిస్ట్రేషన్ బర్త్, డెత్ తదితర సేవలను ఆన్‌లైన్‌లో అందిస్తున్నట్లు తెలిపారు. దీంతో ప్రజలు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగే అవసరం తగ్గుతుందన్నారు. ఒకసారి కుల ధ్రువీకరణ జరిగితే ఆధార్ నంబర్ ఆధారంగా రెండు నిమిషాల్లో మళ్లీ కమ్యూనిటీ సర్టిఫికెట్ పొందే అవకాశం ఉందన్నారు. ఆధార్ వివరాలను ఎప్పటికప్పుడు సరిచూసుకుని, పదేళ్లకోసారి డెమోగ్రాఫిక్ వివరాలను అప్డేట్ చేసుకోవాలని సూచించారు. ఐదేళ్లు దాటిన పిల్లలకు బయోమెట్రిక్ అప్డేట్ చేయించుకోవాలని తెలిపారు. వాట్సాప్ ద్వారా 400కుపైగా మీసేవ సేవలు అందుబాటులో ఉన్నాయని, 8096958096 నంబర్ ద్వారా సేవల సమాచారం, దరఖాస్తు విధానం, స్థితి తదితర వివరాలను తెలుసుకోవచ్చన్నారు. టాస్క్ ద్వారా నైపుణ్య శిక్షటాస్క్, ములుగు జిల్లా ఆధ్వర్యంలో యువతకు వివిధ రంగాల్లో నైపుణ్య శిక్షణ అందిస్తున్నట్లు అదనపు కలెక్టర్ తెలిపారు. సీ, ఎస్‌క్యూఎల్, జావా, పైథాన్, డేటా సైన్స్, ఫ్రంట్‌ఎండ్ డెవలప్‌మెంట్‌తో పాటు కమ్యూనికేషన్, రెజ్యూమ్ తయారీ, ఇంటర్వ్యూ, ఆప్టిట్యూడ్, రీజనింగ్ తదితర అంశాల్లో శిక్షణ ఇస్తున్నట్లు పేర్కొన్నారు. ఇప్పటివరకు 200 మందికిపైగా విద్యార్థులకు శిక్షణ ఇవ్వగా, 80 మందికిపైగా యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించినట్లు తెలిపారు. మీసేవ స్టాల్‌ను ఏర్పాటు చేసిన ఈడిస్ట్రిక్ట్ మేనేజర్ దేవేందర్, జిల్లా మేనేజర్లు విజయ్, రాకేష్, మీసేవ నిర్వాహకుల బృందాన్ని అదనపు కలెక్టర్ అభినందించారు.

## పేదల ఇంట సన్న బియ్యం

**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త ఆగస్టు 15:** అర్హత కలిగిన ప్రతి పేద కుటుంబానికి ఆహార భద్రత కార్డులు మంజూరు చేస్తున్నామని రాష్ట్ర మంత్రి సీతక్క అన్నారు. శనివారం ములుగు జిల్లా కేంద్రంలోని తంగేడు మైదానం లో నిర్వహించిన పీవీసీ స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావుతో కలిసి లబ్ధిదారులకు కార్డులు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పేద కుటుంబాలు నాణ్యమైన సన్న బియ్యంతో రెండు పూటలా కడుపునిండా భోజనం చేయాలనే ఉద్దేశంతో ప్రభుత్వం రేషన్ దుకాణాల ద్వారా సన్న బియ్యం



పంపిణీ చేపట్టిం దన్నారు. అర్హులైన ప్రతి కుటుంబానికి సన్న బియ్యం ప్రయో జనం అందాలంటే రేషన్ కార్డు కీలకమని పేర్కొన్నారు. గతంలో రేషన్ కార్డుల కోసం ఎదురుచూసిన అర్హులైన కుటుంబాలను గుర్తించి కార్డులు అందించే ప్రక్రియను ప్రభుత్వం వేగవంతం చేసిందన్నారు. రేషన్ కార్డు ద్వారా బియ్యంతో పాటు ఆరోగ్యశ్రీ, ఇతర సంక్షేమ పథకాల ప్రయోజనాలు పొందవచ్చని తెలిపారు. అర్హత ఉన్నప్పటికీ కార్డు లేని పేద కుటుంబాలను గుర్తించి ముందుగా వారికి కార్డులు అందేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు. నిజమైన పేద కుటుంబాలకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఇందిరమ్మ ఇళ్లు, గృహజ్యోతి కింద 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, మహిళా స్వయం సహాయక సంఘాలకు వడ్డీలేని రుణాలు వంటి సంక్షేమ పథకాలను ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. అర్హులైన ఒంటరి మహిళలు, వితంతువులకు పింఛన్లతో పాటు తలసేమియా బాధితులకు పింఛన్ సౌకర్యం కల్పించేందుకు చర్యలు చేపట్టిందన్నారు. పేదల జీవితాల్లో భరోసా కల్పించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని మంత్రి పేర్కొన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు సిహెచ్ మహేందర్ జి, సంపత్‌రావు, ఆర్డీవో కృష్ణవేణి, సివిల్ సప్లై అధికారి షా ఫైజల్ హుస్సేని, డీఎం కృష్ణవేణి, ఆత్మ కమిటీ చైర్మన్ రవీందర్‌రెడ్డి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ట్యాంక్ ఎక్కలేం...ట్యాంక్ కడగలేం

**14 నెలలుగా పదిహేడు వందల జనాభాకి,మురికి నీళ్లే సరఫరా**

**శిథిలావస్థలో 1.5 లక్షల లీటర్ల ట్యాంక్...**

**లీకేజీలతో కలుషితమైన పసర రాంపూర్ 10, 11 వార్డులు**

**8 నెలలుగా అధికారంలో ఉన్నా పట్టించుకోని పాలకవర్గం**

గోవిందరావుపేట ప్రభాతవార్త



పసర:"మిషన్ భగీరథ" పేరుతో సురక్షిత తాగునీరు అందిస్తున్నామని, పసర రాంపూర్ పరిధిలో ఉన్న 10 ,11 వార్డులలో త్రాగునీరు లేక మురికి నీరే తాగుతున్న 10 11 వార్డులలో ప్రజలు..!!! ఎనిమిది నెలలుగా చూసి చూడనట్టుగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న పాలకవర్గం..? గత 14 నెలలుగా,పసర గ్రామపంచాయతీ పరిధిలోని రాంపూర్ 10, 11వ వార్డుల్లోని సుమారు పదిహేడు వందల జనాభా మురికి, కలుషిత నీళ్లనే తాగిస్తోంది. పసర గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న 1 లక్ష 50 వేల లీటర్ల తాగునీటి ట్యాంక్ పూర్తిగా శిథిలావస్థకు చేరింది. ట్యాంక్ ఎక్కేందుకు మెట్లే లేవు. దీంతో గత 14 నెలలుగా ఆ ట్యాంక్‌ను ఒక్కసారి కూడా శుభ్రం చేయలేదు. ఫలితంగా ట్యాంక్‌లో పేరుకుపోయిన బురద, నాచు నేరుగా కుళాయిల ద్వారా ఇళ్లకు వస్తోంది.

### పంప్ ఆపరేటర్ సంచలన ప్రకటన "ఈ నీళ్లు తాగొద్దు"

రాంపూర్ 10,11వ వార్డులో తాగునీరు విపరీతంగా మురికి వాసనతో, వస్తుండటంతో స్థానికులు తాగునీరు పంపు ఆపరేటర్ నూకల కృష్ణకు 10, 11 వార్డులలో ఉన్న ప్రజలు తెలియజేశారు. ట్యాంక్ పరిస్థితిని చూసిన పంప్ ఆపరేటర్ "ట్యాంక్ శిథిలంగా ఉంది. మెట్లు లేవు. దీన్ని కడగక 14 నెలలు అయింది. అధికారులకు అంతా తెలుసు. ఎవరూ ఈ తాగునీరు తాగొద్దు" అని వార్డు ప్రజలకు స్పష్టంగా పంపు ఆపరేటర్ తెలియజేశారు.

### 8 నెలలుగా ఏం చేస్తున్నారు..?

పాలకవర్గం అధికారంలోకి వచ్చి 8 నెలలు అవుతున్నా, ఈ సమస్యను ఒక్కోసారి కూడా అధికారుల దృష్టికి తీసుకెళ్లలేదని, ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పైప్ లైన్ల లీకేజీల కారణంగా మురుగునీరు తాగునీటిలో కలుస్తోంది. గత 5 నెలలుగా ఫిర్యాదులు వస్తున్నా కనీసం రిపేర్లు చేయలేదు.ఈ అంశంపై మిషన్ భగీరథ లైన్మెన్ గజ్జి మల్లికార్జున్ స్పందిస్తూ... "మేము మండలంలోని అన్ని గ్రామాలకు సురక్షిత నీరు ఇస్తున్నాం. కలుషితం అవుతుంటే అది గ్రామ పంచాయతీ లో ఉన్న ట్యాంక్ శుభ్రత లేకపోవడం వలన, పైప్ లైన్ల లీకేజీల వల్లే" అని పాలకవర్గంపై నెపం నెట్టారు.

### పాలకవర్గం నిర్లక్ష్యం బట్టబయలు

"ఎక్కడ లీక్ ఉందో గుర్తించే నాథుడే లేదు. రిపేర్లు చేయకుండా ప్రజల ప్రాణాలతో చెలగాట మాడుతున్నారు" అని స్థానికులు మండ



పడుతున్నారు. ఫలితంగా పిల్లలు, వృద్ధులు కడుపునొప్పి, వాంతులు, జ్వరం వంటి అనారోగ్యాల బారిన పడుతున్నారు .

### ప్రజలకు కీలక విజ్ఞప్తి

మిషన్ భగీరథ ద్వారా వస్తున్న కలుషిత నీటిని ఎట్టి పరిస్థితుల్లోనూ నేరుగా తాగవద్దు. తప్పనిసరిగా తాగాల్సి వస్తే బాగా వేడి చేసి చల్లార్చి తాగాలని, లేకుంటే రోగాల పాలవుతారని ,పసర గ్రామ పరిధిలో ఉన్న మేధావులు ఐ .టి. డి.ఏ. చెట్టు కింద గ్రామపంచాయతీలో ఉన్న ట్యాంక్ గురించి చర్చించుకోవడం జరిగింది.

### రాంపూర్ 10,11, వార్డుల ప్రజల డిమాండ్

పాలకవర్గం వెంటనే స్పందించి శిథిలమైన ట్యాంక్‌ను పూర్తిగా తీసివేసి ఆ స్థానంలో వేరే ట్యాంక్ ఏర్పాటు చేసి వేరే స్థానంలో అయినా నూతన ట్యాంకును ఏర్పాటు చేస్తే రాంపూర్ పరిధిలో ఉన్న పదవ 11 వార్డు ప్రజలకు సురక్షితమైన తాగునీరు అందించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. లేకుంటే పెద్ద ఎత్తున ఆందోళనలు, రాస్తారోకోలు చేస్తామని వారు హెచ్చరిస్తున్నారు.ప్రాణాల కంటే పాలకులకు ఓట్లు ముఖ్యమయ్యాయా..? ఇదే ఇప్పుడు పదిహేడు వందల జనాభా పసర ప్రజల సూటి ప్రశ్న.

# సంక్షేమ పథకాలు ప్రతి గడపకూ అందించడమే లక్ష్యం

**మంత్రి సీతక్క**

**ములుగులో మిన్నంటిన దేశభక్తి..**

**అట్టహాసంగా స్వాతంత్ర్య దినోత్సవ సంబరాలు**

**చిన్నారుల ప్రదర్శనల్లో వెల్లివిరిసిన జాతీయ స్ఫూర్తి**

**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాతవార్త ఆగస్టు 15:** సంక్షేమ పథకాలు ప్రతి గడపకూ అందించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు.ములుగు జిల్లా కేంద్రంలోని తంగేడు మైదానంలో శనివారం నిర్వహించిన 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు దేశభక్తి, జాతీయ స్ఫూర్తి వెల్లివిరిసేలా అట్టహాసంగా జరిగాయి. ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి సీతక్క త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించి, పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం జిల్లా ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.



ఈ సందర్భంగా మంత్రి జిల్లా ప్రగతి నివేదికను వివరిస్తూ ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా చర్యలు చేపడుతున్నామని తెలిపారు. జిల్లాలో వివిధ రంగాల్లో సాధించిన ప్రగతిని వివరించారు. అనంతరం స్వాతంత్ర్య సమర యోధులను ఘనంగా సత్కరించారు. విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన అధికారులు, ఉద్యోగులు, సిబ్బందికి మంత్రి ప్రశంసా పత్రాలు అందజేసి అభినందించారు. ఆకట్టుకున్న చిన్నారుల ప్రదర్శనలువేడుకల్లో జెడ్పీ హెచ్‌ఎస్ ములుగు, పీఎం శ్రీ టీజీఎంఎస్ బండారుపల్లి, బ్రహ్మణి విద్యాలయం, టీజీఎస్‌డబ్ల్యూ ఆర్ఎస్‌జేసీ (బాలికల) ములుగు, బాలసదనం చిన్నారులు, విద్యార్థులు ప్రదర్శించిన దేశభక్తి, జాతీయ సమైక్యతను చాటిచెప్పే సాంస్క ృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. చిన్నారుల ప్రదర్శనలు ఆహూతులను అలరించడంతో పాటు ప్రతి ఒక్కరిలో దేశభక్తి భావాన్ని పెంపొందించాయి. విద్యార్థులను మంత్రి, జిల్లా ఉన్నతాధికారులు ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం వివిధ ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల ప్రదర్శన స్టాళ్లను మంత్రి సీతక్క సందర్శించారు.ఈ వేడుకల్లో జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు, జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్, డీఎఫ్ఓ వికాస్ మీనా, అదనపు కలెక్టర్లు సీహెచ్ మహేందర్ జి, సంపత్ రావు, అదనపు ఎస్పీ సదానందం, గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవిచందర్, మున్సిపాలిటీ చైర్‌పర్సన్ చింతనిప్పుల చంద్రకళ, ఆర్డీవో కృష్ణవేణి, డీఆర్వో రవికుమార్, ఆత్మ కమిటీ ములుగు డివిజన్ చైర్మన్ రవీందర్ రెడ్డి, జిల్లాఅధికారులు, ప్రజాప్రతినిధులు, ఉద్యోగులు, విద్యార్థులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఏటూరునాగారం వార్త

## ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**వెంకటాపురం అర్బన్ ప్రభాతవార్త :**వెంకటాపురంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వేల్పురి లక్ష్మీ నారాయణ గారు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా వెంకటాపురం బిఆర్ఎస్ మండల అధ్యక్షులు గంప రాంబాబు మరియు బిఆర్ఎస్ సీనియర్ నేత ముదుంబా శ్రీనివాస్ హాజరయ్యారు. జెండా ఆవిష్కరణ అనంతరం వెంకటాపురం ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షులు వేల్పురి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ... జాతీయ జెండా మన దేశభక్తికి చిహ్నామని పేర్కొన్నారు. దేశ స్వాతంత్రం కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయులు, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలని పిలుపునిచ్చారు. ఐక్యత, సమానత్వం, సోదరభావంతో ముందుకు సాగుతూ ప్రాంతీయ అభివృద్ధికి, ప్రజా సంక్షేమానికి ప్రతి ఒక్కరూ బాధ్యతతో కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షులు బచ్చు రవిచందర్ , మడుగురి సత్యం, వేల్పురి సత్యనారాయణ, మడుగురి శ్రీనివాస్ ,కలకోట సంతోష్ ,బచ్చు పూర్ణచంద్రరావు ,వేల్పూరి రవి ,వేల్పూరి రాజేష్ ,కోట మల్లికార్జున రావు ,సోమ చంద్రశేఖర్ ,మడుగురి సురేష్ ,రామారావు, నాని ,రాజేష్, సాయి సచిన్ మరియు వెంకటాపురం ఆర్యవైశ్య సంఘం మహిళా అధ్యక్షురాలు బచ్చు జ్యోత్స్న సుమతి పద్మ లక్ష్మి విజయ రమ రూప సావిత్రి రజిని స్వప్న కృష్ణవేణి ధనలక్ష్మి పాల్గొన్నారు.

## రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

**మండల కేంద్రంలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు**



**ప్రభాతవార్త ఏటూర్ నాగారం ఆగస్టు 15:** దేశ 80వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలో మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. చిన్న పెద్ద తేడా లేకుండా భారత్ మాతాకీ జై అంటూ స్వాతంత్ర సమరయోధులను స్మరిస్తూ చిన్నారుల ఆటపాటల మధ్య స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ఐటిడిఏ కార్యాలయంలో పిఓ లెనిన్ వాత్సల్ టోప్పో, ఐఏఎస్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించి జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం స్థానిక కొమురం భీం స్టేడియంలో 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో చిన్నారుల ఆటపాటలు నృత్యాలు పలువురిని ఆకట్టుకున్నాయి . గ్రామపంచాయతీ కార్యాలయంలో , ఎంపీడీవో కార్యాలయంలో రెవెన్యూ కార్యాలయంలో పోలీస్ స్టేషన్లో. మరియు వివిధ ప్రభుత్వ ,ప్రైవేటు కార్యాలయాల్లో జాతీయ జెండాను ఎగురవేశారు. మండల కాంగ్రెస్ పార్టీ . బిఆర్ఎస్ పార్టీ ,బిజెపి పార్టీ కార్యాలయాల్లో జాతీయ జెండాను ఎగరవేశారు .మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అధ్యక్షులు బచ్చు సతీష్ కుమార్ ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు గంజి స్వామి, అయ్యప్ప ఆలయ కమిటీ చైర్మన్ బొలుసాని గౌరీ శంకర్, వెలగందుల మాధవ్, శివాలయం కమిటీ చైర్మన్ మ డుగూ రి ప్రసాద్, సాయిబాబా దేవాలయ కమిటీ అధ్యక్షులు పెండ్యాల ప్రభాకర్ ,గంజి రమేష్ మాదార పు శివప్రసాద్ గుంత రమేష్, బచ్చు చంద్రశేఖర్, సందీప్ ఉప్పల సాంబయ్య, విద్యార్థినీ విద్యార్థులు దళితులు పాల్గొన్నారు

# రేషన్ కార్డుల పంపిణీతో పేద కుటుంబాలకు భరోసా




### .గత పదేళ్లలో జరగని సంక్షేమం.. కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రతి పేద కుటుంబానికి అండ:

**ప్రభాత వార్త సుబేదారి**

:హనుమకొండ జిల్లా కేంద్రంలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ భవన్‌లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా హాజరైన తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ,గృహ నిర్మాణ శాఖ,జిల్లా ఇన్‌చార్జి మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారు..ఈ కార్యక్రమంలో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు శ్రీమతి కడియం కావ్య, శాసనమండలి సభ్యులు శ్రీ బస్వరాజు సారయ్య, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు లతో కలిసి పాల్గొన్న వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి గారు..ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ గత పది సంవత్సరాల్లో పేదలకు కొత్త రేషన్ కార్డులు, ఇళ్లు, సంక్షేమ పథకాలు అందిన పరిస్థితి ఏమిటో ప్రజలు ఒక్కసారి ఆలోచించాలని అన్నారు.రేషన్ కార్డులు లేక అనేక కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్న సమయంలో ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులు అందించడం సంతోషకరమైన విషయమని నాయిని అన్నారు. కొత్త రేషన్ కార్డుల్లో కుటుంబ సభ్యుల పేర్లను నమోదు చేయడం ద్వారా అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు చేరువవుతాయని చెప్పారు.పేదల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు, పెన్షన్లు, ఉచిత విద్యుత్ సహా అనేక పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో తొలి విడతగా 3,500 ఇళ్లు, రెండో విడతగా మరో 2,000 ఇళ్లను మంజూరు చేసే దిశగా ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు.సామాన్య ప్రజలకు ఉపశమనం కలిగించేలా ప్రభుత్వం అనేక నిర్ణయాలు తీసుకుంటోందని, పేద, బడుగు, బలహీన



వర్గాలకు సంక్షేమ ఫలాలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు.రేషన్ కార్డుపై ముఖ్యమంత్రి ఫొటోపై కొందరు రాజకీయ విమర్శలు చేయడాన్ని నాయిని తప్పుబట్టారు. ప్రజలకు సంక్షేమ పథకాలు అందించిన ప్రభుత్వాన్ని గుర్తు చేసుకోవడంలో తప్పేమీ లేదన్నారు. గత పదేళ్లలో ఇచ్చిన హామీల్లో ఎన్ని అమలు చేశారో ప్రజలు ప్రశ్నించాల్సిన సమయం వచ్చిందని, కాంగ్రెస్ ప్రభుత్వం రెండున్నరేళ్లలోనే అనేక హామీలను అమలు చేసిందని పేర్కొన్నారు.హనుమకొండ జిల్లా అభివృద్ధిలో ఇన్‌చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సహకారం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మార్గదర్శకత్వంతో జిల్లా వేగంగా ముందుకు సాగుతోందని నాయిని తెలిపారు. రాబోయే కాలంలో మిగిలిన హామీలు, సంక్షేమ కార్యక్రమాలను కూడా ప్రభుత్వం పూర్తి చేస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, అదనపు కలెక్టర్ రవి, ఆర్డీఓ వెంకటేష్, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## పంద్రాగస్టు రోజున అంబేద్కర్ బాబు జగ్జీవన్ రావ్ విగ్రహాల వద్ద జాతీయ జెండా ఎగరవేసిన దళిత రత్న అయిత మల్లేష్

**రాయపర్తి ప్రభాతవార్త ఆగస్టు 15**



పూలమాలవేసి..రాయపర్తి మండల కేంద్రంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ తొలి మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ శాశ్వత విగ్రహాల కమిటీ ఆధ్వర్యంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవాని పురస్కరించుకొని అంబేద్కర్ బాబు జగ్జీవన్ రామ్ శాశ్వత విగ్రహాల కమిటీ అధ్యక్షుడు దళిత రత్న అయిత మల్లేష్ జాతీయ మూడు రంగుల జెండా మువ్వెనల పథకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గారే కృష్ణమూర్తి, ప్యాక్స డైరెక్టర్ కుంట రమేష్, కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు మాచర్ల ప్రభాకర్ ,మెప ఉద్యోగుల సంఘం అధ్యక్షులు సోడెపు శ్రీనివాస్, ముదిరాజ్, అంబేద్కర్ సంఘం మాజీ అధ్యక్షులు ఐత శ్రీనివాస్,చెడుపాక నాగేష్, చందు మల్లయ్య, ఐత వెంకన్న, ఉపాధ్యాయుల బృందం విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీచెన్నకేశవ స్వామి ఆటో యూనియన్ ఆధ్వర్యంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**ఆత్మకూర్, ప్రభాతవార్త, ఆగస్టు 15:**

మండలంలోని నీరుకుళ్ల గ్రామంలో శ్రీ చెన్నకేశవ స్వామి ఆటో యూనియన్ ఆధ్వర్యంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్షుడు మానగాని నాగరాజు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా యూనియన్ సభ్యులు స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ దేశభక్తిని చాటుకున్నారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల ఫలితంగానే దేశానికి స్వేచ్ఛ లభించిందని, వారి ఆశయాలను నేటి తరం కొనసాగించాలని



పలువురు పేర్కొన్నారు.కార్యక్రమంలో గౌరవ అధ్యక్షుడు ప్రభాకర్, ఉడుత తిరుపతి, వందేటి వేణు, అర్షం బిక్షపతి, పుష్కరాజు, యూనియన్ ఉపాధ్యక్షుడు బత్తుల అశోక్, ప్రధాన కార్యదర్శి అర్షం జగన్మోహన్, కోశాధికారి ఉడుత శ్రీనివాస్, కార్యదర్శి పెరుమాండ్ల కిషోర్‌తో పాటు కార్యవర్గ సభ్యులు, యూనియన్ సభ్యులు పాల్గొన్నారు

## మండల వ్యాప్తంగా ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**కమలాపూర్: ప్రభాతవార్త,**

కమలాపూర్ మండలంలోని అన్ని గ్రామాల్లో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. ఉదయం నుండే అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు, పాఠశాలలు, గ్రామ పంచాయతీల వద్ద జాతీయ జెండాలు రెపరెపలాడాయి. మండలం అంతా దేశభక్తి నినాదాలతో మార్మోగింది.మండల తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ సురేష్, ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ బాబు, పోలీస్ స్టేషన్‌లో సీఐ నవీన్, ఎంఈవో కార్యాలయంలో ఎంఈవో శ్రీధర్ తమ తమ కార్యాలయాల్లో జాతీయ జెండాను ఎగురవేసి,



జాతీయ గీతాలాపన చేశారు.తహశీల్దార్ సురేష్ 80వ స్వాతంత్ర్య దినోత్సవ విశిష్టతను వివరిస్తూ మాట్లాడారు.ఈ సందర్భంగా ఎంపీడీఓ బాబు మాట్లాడుతూ, “80 సంవత్సరాల స్వాతంత్ర్య ప్రస్థానంలో మన దేశం ఎన్నో రంగాల్లో అద్భుతమైన ప్రగతి సాధించింది. నేడు గ్రామాల్లో రోడ్లు, విద్యుత్, తాగునీరు, ఆరోగ్యం, విద్య వంటి అన్ని రంగాల్లో అభివృద్ధి కనిపిస్తోంది. మన ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు ప్రతి పేదవాడి ఇంటికీ చేరుతున్నాయి. స్వాతంత్ర్య ఫలాలు అందరికీ అందాలంటే మనం అందరం కలిసి కట్టుగా పని చేయాలి. యువత దేశ నిర్మాణంలో భాగస్వాములు కావాలి. మన గ్రామాలను ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలి“ అని పిలుపునిచ్చారు.ఇట్టి కార్యక్రమంలో ఎస్ఐలు దిలీప్,మధు, ఆర్ఐలు, సర్పంచ్ లు పబ్బు సతీష్, బండి వనజ కళాధర్,కార్యదర్శులు స్వప్న రెడ్డి, జ్యోతి,శ్రీనివాస్,సిబ్బంది, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, అధికారులు,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, ప్రజా ప్రతినిధులు, విద్యార్థులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొని జాతీయ పర్వాన్ని ఘనంగా జరుపుకున్నారు.

## ఉత్తమ పర్యవేక్షకుడిగా కమలాపూర్ ఎంపీడీవో కార్యాలయ సూపరింటెండెంట్ కరణ్ సింగ్

### 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా అవార్డు ప్రదానం

**కమలాపూర్: ప్రభాతవార్త.**

80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా హనుమకొండ జిల్లాలోని వివిధ శాఖల్లో విశేష సేవలందించిన అధికారులు, సిబ్బందికి జిల్లా యంత్రాంగం సన్మానించింది. ఇందులో భాగంగా హనుమకొండ జిల్లా పరిధిలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయాల్లో ఉత్తమ పర్యవేక్షకుడిగా కమలాపూర్ మండల ఎంపీడీవో కార్యాలయ సూపరింటెండెంట్ కరణ్ సింగ్ అవార్డుకు ఎంపికయ్యారు.జిల్లా కేంద్రంలో నిర్వహించిన అధికారిక స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో జిల్లా అదనపు కలెక్టర్ రవి చేతుల మీదుగా కరణ్ సింగ్ ఈ ఉత్తమ పర్యవేక్షకుడి అవార్డును అందుకున్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, మండల కార్యాలయ నిర్వహణ, రికార్డుల నిర్వహణలో ఆయన చూపిన నిబద్ధత, క్రమశిక్షణను గుర్తించి ఈ అవార్డును ప్రదానం చేశారు.ఈ సందర్భంగా కమలాపూర్ మండల స్థాయిలోనూ కరణ్ సింగ్‌ను అధికారులు, ప్రజా ప్రతినిధులు ఘనంగా అభినందించారు. ఎంపీడీఓ బాబు, ఎంపీఓ చేతన్ రెడ్డి, ఏపీఓ రమేష్ తో పాటు మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది, ప్రజా ప్రతినిధులు, ఇతర అధికారులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.ఎంపీడీఓ బాబు



మాట్లాడుతూ “కరణ్ సింగ్ కార్యాలయంలో ప్రతి పనిని చాలా చక్కగా, సకాలంలో పూర్తి చేస్తారు. పై అధికారుల ఆదేశాలను అమలు చేయడంలో, సిబ్బందిని సమన్వయం చేయడంలో ఆయన పాత్ర ఎంతో ఉంది. ఇటువంటి అవార్డు రావడం కమలాపూర్ మండలానికి గర్వకారణం“ అని పేర్కొన్నారు.అవార్డు అందుకున్న అనంతరం కరణ్ సింగ్ మాట్లాడుతూ “ఈ గుర్తింపు నా ఒక్కడిదే కాదు. మండల కార్యాలయంలోని మొత్తం సిబ్బంది సహకారం, అధికారుల మార్గదర్శనం వల్లే ఇది సాధ్యమైంది. రాబోయే రోజుల్లో కూడా ఇదే స్ఫూర్తితో ప్రజా సేవలో ముందుంటాను“ అని తెలిపారు.

## ఆదరణకు ఆదాం ఫౌండేషన్ నిరంతరం పనిచేస్తుంది

**ధర్మసాగర్, ఆగస్టు 15 (ప్రభాతవార్త):**

ఆదరణకు ఆదాం ఫౌండేషన్ నిరంతరం పనిచేస్తోందని ఏలూరు బిషప్ పొలిమేర జయరావు, వరంగల్ బిషప్ విజయపాల్ రెడ్డి అన్నారు. ధర్మసాగర్ మండల కేంద్రంలో కీర్తిశేషులు గంగారపు ఆదాం ప్రథమ వర్ధంతి సందర్భంగా గంగారపు ఆదాము శాంతమ్మ ఫౌండేషన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన కార్యక్రమానికి వారు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు.తండ్రి జ్ఞాపకాలను, ఆయన చేసిన సేవలను చిరస్మరణీయంగా నిలిపేలా ఆయన కుమారుడు గంగారపు అజయ్ ఆదాం పలు సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రతి నెల మూడో తేదీన అనాథలు, అభాగ్యులు, చెవిటి-మూగలు, ఎయిడ్స్ కేంద్రాల్లో అన్నదానం చేయడంతో పాటు విద్యార్థులకు పరికరాలు, పుస్తకాలునియాడారు. ప్రతి ఒక్కరూ సేవా భావంతో ముందుకు సాగాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఉప ముఖ్యమంత్రి తాటికొండ రాజయ్య, మాజీ ఎంపీ పసునూరి దయాకర్, రాష్ట్ర ఆయిల్‌సీడ్స్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి, దుమ్మటి సాంబయ్య, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు గుర్రపు ప్రసాద్, ఎనుమాముల మార్కెట్ డైరెక్టర్ బొడ్డు ప్రదీప్ కుమార్, బొడ్డు లెనిన్, జాలిగపు దుర్గయ్య, స్థానిక సర్పంచ్ మాచర్ల జ్యోతి ఏలియా, కొట్టే భాస్కర్, కొట్టే ఏసేబు, ఫాదర్ గంగారపు అరుణ్, జోజి బాబు, మాచర్ల నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ జిల్లా స్థాయిలో పిఎల్ఐ డ్రైవ్‌లో ప్రథమ విజేతగా కల్లెడ బిపిఎమ్ బి.రాజు

- రూ.5.01 లక్షల ప్రీమియం సేకరించి సరికొత్త రికార్డు
- పర్వతగిరి మండలానికి గర్వకారణంగా నిలిచిన గ్రామీణ డాక్ సేవక్
- సర్టిఫికేట్ ఆఫ్ ఎక్సలెన్స్ ప్రశంసా పత్రం అందజేసిన పోస్టల్ సూపరింటెండెంట్ బి. రవికుమార్



ప్రభాతవార్త పర్వతగిరి: వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం కల్లెడ గ్రామ శాఖ పోస్ట్ మాస్టర్ బి. రాజు డివిజన్ స్థాయిలో సరికొత్త రికార్డు సృష్టించారు. భారత ప్రభుత్వ పోస్టల్ శాఖ వరంగల్ డివిజన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక పిఎల్ఐ/ఆర్పిఎల్ఐ స్పెషల్ డ్రైవ్‌లో ఆయన జిల్లాలోనే ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకున్నారు. ఈ నెల 10వ తేదీ నుండి 14వ తేదీ వరకు జరిగిన ప్రత్యేక డ్రైవ్‌లో కల్లెడ గ్రామ పరిధిలో అత్యంత ప్రతిభ కనబరిచి, కేవలం ఐదు రోజుల్లోనే రూ. 5,01,969 ల నూతన ప్రీమియంను సేకరించారు. గ్రామీణ డాక్ సేవక్ విభాగంలో వరంగల్ డివిజన్ మొత్తంలోనే అత్యధిక ప్రీమియం సాధించిన ఏకైక వ్యక్తిగా ఆయన మొదటి స్థానంలో నిలిచారు. కల్లెడ గ్రామానికి, పర్వతగిరి మండలానికి పేరు తెచ్చిన బి. రాజు ప్రతిభను గుర్తిస్తూ, స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా నేడు వరంగల్ డివిజన్ పోస్టల్ సూపరింటెండెంట్ బి. రవికుమార్ చేతుల మీదుగా రాజుకు ప్రతిష్టాత్మక "సర్టిఫికేట్ ఆఫ్ ఎక్సలెన్స్" ప్రశంసా పత్రాన్ని అందజేశారు. కల్లెడ గ్రామానికి చెందిన యువకుడు డివిజన్ స్థాయిలో ప్రథమ స్థానం సాధించడం పట్ల గ్రామ ప్రజలు, పర్వతగిరి మండల పోస్టల్ సిబ్బంది హర్షం వ్యక్తం చేస్తూ రాజుకు ఘనంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నార్త్ సబ్ డివిజన్ ఇన్స్పెక్టర్ లావుడ్య సైదానాయక్, ఏఏస్పీ వరప్రసాద్, ఐపిసి సుమన్, యంఓ నాగరాజు, పోస్ట్ మాస్టర్ నసిరుద్దిన్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# గీసుగొండలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు..

- సర్పంచ్ వీరగోని రాజ్ కుమార్ ఆధ్వర్యంలో






గీసుకొండ ఆగస్టు 15 ప్రభాతవార్త:

గీసుగొండ గ్రామపంచాయతీ, మండల మెజిస్ట్రేట్, మండల పరిషత్, రక్షక బటనిలయము, ఆరోగ్య కేంద్రం, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం, మండలములోని అన్ని గ్రామ పంచాయితీల ఆధ్వర్యంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. గీసుగొండ గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ వీరగోని రాజ్ కుమార్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు, పాలకవర్గ సభ్యులు, గ్రామ ప్రజల సమక్షంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. మండల మెజిస్ట్రేట్ కార్యాలయంలో ఎమ్మార్వో, మండల పరిషత్ కార్యాలయం లో ఎంపీడీవో పోలీస్ స్టేషన్లో ఇన్స్పెక్టర్ ఆరోగ్య కేంద్రంలో డాక్టర్స్ మండలంలోని అన్ని గ్రామాలలో గ్రామ సర్పంచులు పతాకావిష్కరణలు ఘనంగా జరిపారు. అనంతరం స్వాతంత్ర్య దినోత్స ప్రాధాన్యతను వివరిస్తూ దేశ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు... ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు స్వాతంత్ర్య సమరయోధుల వేషధారణలో పాల్గొని ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. విద్యార్థుల దేశభక్తి ప్రదర్శన అందరినీ ఆకట్టుకుంది... ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాల హెడ్మాస్టర్ సుభాష్, ప్రాథమిక పాఠశాల హెడ్మాస్టర్ నర్మద, ఉప సర్పంచ్ కోట ప్రమోద్ మాజీ సర్పంచులు కోలా కుమారస్వామి, డౌడు బాబు, మాజీ ఉపసర్పంచ్ లు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# జెడ్పిహెచ్ఎస్ పర్వతగిరి పాఠశాలలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు..




**ప్రభాతవార్త పర్వతగిరి:** వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం లోని జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో 80 వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా జడ్పిహెచ్ఎస్ పర్వతగిరి పాఠశాలలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కందుకూరి నవీన్ కుమార్ మాట్లాడుతూ స్వాతంత్ర ఫలాలను ప్రతి ఒక్క భారతీయుడు అందుకోవాలని అందుకు ప్రతి భారతీయ పౌరుడు విజ్ఞానవంతుడు అయినప్పుడే సాధ్యమవుతుందని అన్నారు. సీనియర్ ఉపాధ్యాయులు పాక రమేష్ బాబు మాట్లాడుతూ స్వాతంత్ర్య అమరవీరుల త్యాగాలను వృధా కాకుండా మన దేశ ప్రగతికి ప్రతి పౌరుడు తన హక్కులకై మాత్రమే పోరాడకుండా పౌర విధులకు బాధ్యత వహించాలని విద్యార్థులకు సూచించారు. స్టాఫ్ సెక్రటరీ శానం వెంకన్న మాట్లాడుతూ ప్రతి విద్యార్థి దేశభక్తిని కలిగి ఉండాలని సమాజ చైతన్యం కలిగి ఉండాలని అన్నారు.. ఈ సందర్భంగా విద్యార్థిని, విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. స్వాతంత్ర సమరయోధులను స్మరించుకుంటూ దేశభక్తి పాటలు పాడుకుంటూ విద్యార్థులతో ప్రభాతభేరి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఖిలా వరంగల్‌లో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

- ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి కొండా సురేఖ
- గౌరవ వందనం స్వీకరించిన అనంతరం జాతీయ జెండా ఆవిష్కరణ చేసిన మంత్రి




వరంగల్ సిటీ ఆగస్టు 15 ప్రభాతవార్త:

ఖిలా వరంగల్ ఖుషీ మహల్ ప్రాంగణంలో 80వ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర పర్యావరణ, అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, డీసీపీ అంకిత్ కుమార్, డి ఎఫ్ ఓ నిఖిత, ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులు, ప్రజలు, స్కూల్ పిల్లలు హాజరయ్యారు. స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు ముందు మంత్రి కొండా సురేఖ పోలీసు గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం జాతీయ గేయాలాపన చేసిన అనంతరం జాతిపిత మహాత్మా గాంధీ, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, జాతీయ గీతం, తెలంగాణ రాష్ట్ర గీతాన్ని ఆలపించారు. అనంతరం పోలీసు పరేడ్‌ను మంత్రి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి జిల్లాలో అమలవుతున్న వివిధ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అయినటువంటి రైతు సంక్షేమ పథకాలు, రోడ్డు విస్తరణ అభివృద్ధి పనులు, అభయహస్తం, మహాలక్ష్మి ్ర పథకం, రైతు భరోసా, రుణమాఫీ, ఎయిర్ పోర్ట్ అభివృద్ధి పనులు, వరంగల్ బస్ డిపో నిర్మాణం, ఇందిరమ్మ ఇళ్లు, పట్టణ ప్రగతి ప్రణాళిక కార్యక్రమాలు, సాధించిన ప్రగతిపై జిల్లా ప్రగతి నివేదికను మంత్రి సందేశము ప్రజలకు వివరించారు. తదుపరి ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలను మంత్రి కొండా సురేఖ తిలకించారు. అనంతరం స్వాతంత్ర్య సమర యోధులను పర్యావరణ, అటవీ, దేవాదాయశాఖ మంత్రి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద లు పూల మాలలు, శాలువాల తో సన్మానించారు. ఈ సందర్భంగా స్వాతంత్ర్య సమరయోధుల డబుల్ బెడ్ రూం లు అడగగా వెంటనే మంత్రి వారికి హామీ ఇవ్వడం జరిగింది. ఉత్తమ అధికారులు, ఉద్యోగస్తులకు మంత్రి చేతుల మీదుగా ప్రశంస పత్రాలను అందజేశారు. వివిధ శాఖలచే ఏర్పాటు చేసిన స్టాల్స్ ను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, అదనపు కలెక్టర్ రెవెన్యూ జి సంధ్యారాణి, అదనపు కలెక్టర్ లోకల్ బాడీ వైవి గణేష్, తదితరులు మంత్రి సురేఖ తో పాటు సందర్శించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ జి సంధ్యారాణి, అదనపు కలెక్టర్ లోకల్ బాడీ వైవి గణేష్, గ్రంథాలయ చైర్మన్ మీసాల ప్రకాశ్ , రేషన్ డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

వరంగల్ వార్త

# ఉత్తమ ఆఫీసరులుగా రాజగోపాల్, ఆర్.గౌతమి, కే.శ్యాంసుందర్

**ప్రభాతవార్త పర్వతగిరి:** వరంగల్ జిల్లా పర్వతగిరి పోలీస్ ఇన్స్పెక్టర్




పోలీస్ మెడల్ అందుకున్న రాజగోపాల్, పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న మహిళా కానిస్టేబుల్ ఆర్ గౌతమి, 108లో పనిచేసే ఈఎంటి కే.శ్యాంసుందర్ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా ఉత్తమ ఆఫీసర్లుగా మంత్రి కొండ సురేఖ, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, ఈస్ట్ జోన్ డీసిపి




అంకిత్ కుమార్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు అందుకున్నారు.

# ఆర్డిఎఫ్ పాఠశాలలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**ప్రభాతవార్త పర్వతగిరి:** వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం కల్లెడ గ్రామంలోనీ ఆర్డిఎఫ్ పాఠశాలలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో ఆదర్శ రైతు బూరుగు విరేష్ చేతుల మీదిగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం జాతీయ గీతాన్ని ఆలపిస్తూ దేశభక్తి భావాలను చాటుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే. శ్రీనివాస్ , పాఠశాల ఇంచార్జ్ ఏ. సంతోష్, జి. రమేష్ పాఠశాల ఏవో ఎస్. రాజు పాల్గొని విద్యార్థులకు స్వాతంత్ర్య దినోత్సవ ప్రాముఖ్యతను వివరించారు. విద్యార్థులు దేశభక్తి గీతాలు, సాంస్కృతిక కార్యక్రమాలు, ప్రసంగాలతో ఆకట్టుకున్నారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ, దేశ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

# కల్లెడ అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా స్వతంత్ర దినోత్సవ వేడుకలు

**ప్రభాత వార్త పర్వతగిరి:** వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం కల్లెడ గ్రామంలో 80 వ స్వతంత్ర దినోత్సవం జెండా ఆవిష్కరణ కార్యక్రమం గౌరవ అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు తక్కలపల్లి రాజు ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమం చేపట్టడం జరిగింది .ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి అధ్యక్షులు మాట్లాడుతూ ఎంతోమంది మహానుభావుల ప్రాణ త్యాగ ఫలితమే మనం అనుభవిస్తున్న ఈ ఫలితాలు ఈ ఫాల్లాలు ఈ స్వతంత్రం పోరాటంలో ప్రాణాలు సైతం లెక్కచేయకుండా బలిదానాలు చేసుకున్న మహానుభావులకు శతకోటి అభివందనాలు ఈ కార్యక్రమంలో గౌరవ సర్పంచ్ తక్కలపల్లి శ్రీనివాస్ , మాజీ సర్పంచ్ చిన్నపాక శ్రీనివాస్ కమిటీ సభ్యులు దాసరి సారయ్య ,రాపాకా అరుణ్ ,పసుల శీను ,బుర్కి వెంకన్న వార్డు సభ్యులు నక్క రాములు, దాసరి యాకలక్ష్మి ్ర లచ్చయ్య వివిధ శాఖలకు సంబంధించి అధికారులు మాజీ అధ్యక్షులు చిన్నపాక శ్రీకాంత్, మాజీ వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు యువకులు, వివిధ పార్టీలకు సంబంధించిన నాయకులు పుర ప్రముఖులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయడం జరిగింది.

జనగామ వార్త

# అంగరంగ వైభవంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**- ప్రజాసంక్షేమం అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం**

**- ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య**

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

ప్రజా సంక్షేమం, అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యంఅని ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వవిప్ బీర్ల ఐలయ్య అన్నారు. శనివారం జనగామ జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను అంగరంగవైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా, అదనపు కలెక్టర్ బెన్షాలోమ్, డీసీపీ రాజమహేంద్ర నాయక్, జనగామ మున్సిపల్ ఛైర్పర్సన్ కడకంచి బాలమణి, స్టేషన్‌ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరితో కలిసి ముఖ్యఅతిథిగా ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య పాల్గొని జాతీయజెండాను ఎగురవేసి జాతీయ గీతాలాపన చేశారు. అనంతరం పోలీసుకవాతులో పాల్గొని గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథి ప్రభుత్వ విప్ ఐలయ్య మాట్లాడుతూ ప్రధానంగా స్వాతంత్ర్యంవచ్చి 79వసంతాలు పూర్తి చేసుకొని 80వ



సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా జిల్లా ప్రజలందరికీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. "తెలంగాణ రైజింగ్-2047" లక్ష్యంతో జిల్లాలో సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను సమర్థవంతంగా అమలుచేస్తున్నట్లు తెలిపారు. మహాలక్ష్మీపథకం ద్వారా 3.77కోట్లకు పైగా మహిళా ప్రయాణికులు ఉచితబస్సు ప్రయాణాన్ని వినియోగించు కున్నారన్నారు. గృహజ్యోతి కింద 97,449 కుటుంబాలకు ఉచిత విద్యుత్ అందుతోందన్నారు. ఇందిరమ్మ ఇళ్లపథకం కింద 5,756 ఇళ్లు మంజూరు కాగా, 94 శాతం గ్రౌండింగ్‌తో జిల్లా రాష్ట్రంలో రెండో స్థానంలో నిలిచిందన్నారు. రైతు భరోసా కింద 1,85,204 మంది రైతులకు రూ.233.10కోట్లు జమ చేశారన్నారు. యాసంగిలో 2.48 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసి రూ.591.59 కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేశారన్నారు. వైద్యరంగంలో రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా 20,741మంది పేదలకు చికిత్స అందించారన్నారు. విద్యారంగంలో 2025-26 ఎస్ఎస్‌సీ ఫలితాల్లో 97.66శాతం ఉత్తీర్ణత సాధించి, జిల్లా రాష్ట్రంలో 17వస్థానంలో నిలిచిందన్నారు. వరుసగా రెండేళ్లు పీజీఐలో రాష్ట్రస్థాయిలో ప్రథమస్థానాన్ని సాధించిందన్నారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో జిల్లాలో వందశాతం డిజిటలైజేషన్ పూర్తి చేశారన్నారు. మహిళా స్వయంసహాయక సంఘాలకు బ్యాంక్ లింకేజీ, స్త్రీనిధి రుణాలు, వివిధ జీవనోపాధి అవకాశాలు కల్పిస్తున్నారన్నారు. స్వచ్ఛత హిసేవ కార్యక్రమంలో జిల్లా రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానాన్ని సాధించిందన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలను అర్హులైన ప్రతిఒక్కరికీ చేరవేస్తూ జనగామ జిల్లాను అన్నిరంగాల్లో అభివృద్ధిపథంలో ముందుకు తీసుకెళ్తున్న జిల్లా యంత్రాంగం కృషి అభినందనీయమన్నారు. అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

## జిల్లాలో ప్రభుత్వవిప్ చేతులమీదుగా ఉత్తమ ఉద్యోగుల అవార్డులు

**జనగామ టౌన్, ఆగస్టు 15 ప్రభాతవార్త :**



80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జనగామ జిల్లా వ్యాప్తంగా ఉత్తమ ఉద్యోగులకు జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా, స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి లతో కలిసి ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ఉత్తమ ఉద్యోగి అవార్డు పత్రాలను అందచేశారు. ఈసందర్భంగా కలెక్టరేట్‌లోని ఇ-డిస్ట్రిక్ట్ మేనేజర్ ఓ.గౌతమ్‌రెడ్డి ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య చేతుల మీదుగా ఉత్తమ ఉద్యోగి అవార్డును అందుకున్నారు. అలాగే స్టేషన్‌ఘన్‌పూర్‌లోని ప్రభుత్వ గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాల ఉపాధ్యాయుడు బి.వాసు, జనగామ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అధ్యాపకులు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ మరిపెల్ల రవిప్రసాద్ ఉత్తమ ఉద్యోగులుగా అవార్డులను అందుకున్నారు. అలాగే బచ్చన్నపేటకు చెందిన సీఆర్‌పీగా విధులు నిర్వహిసునతన్న కె.శ్రీనివాస్, పోలీస్ కానిస్టేబుల్ ఎ.వినయ్, సెంట్రల్ బ్యాంక్ మేనేజర్ గోపినాయక్ ఉత్తమ ఉద్యోగులుగా అవార్డులు అందుకోగా, గ్రామాభివృద్ధికి నిరంతరం కృషిచేస్తున్న బచ్చన్నపేట మండలం పడమటికేశ్వాపూర్ సర్పంచ్ ఎర్రోళ్ల విజయ సోములుకు అరుదైన గౌరవం దక్కి ఉత్తమ సర్పంచ్‌గా అవార్డు అందుకున్నారు. అలాగే రఘునాథపల్లి మండలం కన్నాపల్లి గ్రామాభివృద్ధికి కృషిచేసిన గ్రామ సర్పంచ్ లోనె అంజమ్మకు ఉత్తమ సర్పంచ్‌గా అవార్డు అందుకున్నారు.

## ఉన్నతంగా చదివితే ఉన్నత లక్ష్యాలు సాధించవచ్చు

**బచ్చన్నపేట, ఆగస్టు 15 ప్రభాతవార్త :**

విద్యార్థులు ఉన్నతంగా చదివి ఉన్నత లక్ష్యాలను సాధించాలని కొన్నెగ్రామ సర్పంచ్ కోడూరు స్వర్ణలత శివకుమార్‌గౌడ్ సూచించారు. 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని కొన్నె జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతిలో ప్రతిభ కనబరిచిన యాటఅక్షర, కొంక అఖిల, దొమ్మాట నితీష్‌లకు ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల క్రమంలో నగదు ప్రోత్సాహకాలు అందజేశారు. కొన్నెగ్రామానికి చెందిన ఉపాధ్యాయులు కొప్పరపు ఉప్పల్‌రెడ్డి పంపించిన నగదు ప్రోత్సాహకాలను కూడా విద్యార్థులకు అందించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ క్రమశిక్షణతో చదువుతూ చెడువ్యసనాలకు దూరంగా ఉండాలని, పట్టుదలతో చదివి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి, అంగన్వాడీ టీచర్లు, ఏఎన్ఎంలు, పంచాయతీ సిబ్బంది, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# స్మార్ట్ రేషన్‌కార్డులు పంపిణీచేసిన ప్రభుత్వ విప్ ఐలయ్య

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

స్మార్ట్ రేషన్‌కార్డు లబ్ధిదారుల గౌరవానికి ప్రతీకగా నిలుస్తుందని ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వవిప్ బీర్ల ఐలయ్య అన్నారు. శనివారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయ ఆవరణలో పౌరసరఫరాలశాఖ ఆధ్వర్యంలో స్మార్ట్ రేషన్‌కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి జిల్లాకలెక్టర్ సందీప్‌కుమార్ ఝా, అదనపు కలెక్టర్ బెన్షాలోం, జనగామ మున్సిపల్ ఛైర్పర్సన్ కడకంచి బాలమణిలతో కలిసి ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ముఖ్యఅతిథిగా హాజరై లబ్ధిదారులకు స్మార్ట్‌రేషన్ కార్డులను పంపిణీచేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడుతూ ప్రతి కుటుంబానికి 6కిలోల బియ్యంపొందే సౌకర్యంతోపాటు, క్యూఆర్ కోడ్‌ద్వారా స్మార్ట్‌రేషన్ కార్డుకు భద్రత కల్పించామని తెలిపారు. పుట్టిన పిల్లల నమోదు, కొత్తరేషన్ కార్డులు, పెన్షన్లకోసం దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించామని, ఈ ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని చెప్పారు. ప్రజాప్రభుత్వం అమలు చేస్తున్న



అభివృద్ధి, సంక్షేమ పథకాలఫలాలను అర్హులైన ప్రతి కుటుంబానికి చేరవేయడంలో జనగామ జిల్లా ముందంజలో ఉండేలా కృషిచేస్తున్న జిల్లా కలెక్టర్‌ను విప్ అభినందించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా స్మార్ట్‌రేషన్ కార్డుల పంపిణీకి ప్రభుత్వం శ్రీకారం చుట్టడం సంతోషకరమన్నారు. ఆధార్ కార్డు తరహాలో స్మార్ట్‌రేషన్ కార్డు కూడా రాష్ట్ర ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు పొందేందుకు ఉపయోగపడుతుందని తెలిపారు. స్మార్ట్‌రేషన్ కార్డులో 11ప్రత్యేక ఫీచర్లు ఉంటాయని, క్యూర్‌కోడ్ వంటి భద్రతా అంశాలతో కార్డును నకిలీ చేయడం అత్యంత కష్టతరమన్నారు. లబ్ధిదారులు కార్డులను అత్యంత జాగ్రత్తగా భద్రపరచుకోవాలని సూచించారు. జిల్లాలో మంజూరైన 1,87,214 స్మార్ట్‌రేషన్ కార్డులను మండలస్థాయి అధికారులు, శాసనసభ్యుల ద్వారా 15రోజుల్లో లబ్ధిదారులకు పంపిణీ చేస్తామని తెలిపారు.

**- మీ సేవా కేంద్రం ప్రారంభం..:**

కలెక్టరేట్‌లో ఏర్పాటుచేసిన మీ సేవాకేంద్రాన్ని జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా, అదనపు కలెక్టర్ బెన్షాలోం, జనగామ మున్సిపల్ ఛైర్పర్సన్ కడకంచి బాలమణిలతో కలిసి ముఖ్యఅతిథి ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ప్రారంభించారు. మీ సేవాకేంద్రానికి వచ్చే ప్రజలకు మెరుగైనసేవలు అందించి, వారి మన్ననలు పొందాలని నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షురాలు లకావత్ ధన్వంతి, యాదగిరిగుట్ట దేవస్థానం బోర్డు సభ్యులు లక్ష్మీనారాయణ నాయక్, జనగామ, స్టేషన్‌ఘనపూర్ ఆర్డీఓలు గోపిరామ్, కిరణ్‌ప్రకాష్, డీసీఎస్ఓ సురేష్‌రెడ్డి, వివిధ శాఖల జిల్లాఅధికారులు, రేషన్‌కార్డు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# పీసీసీ అధ్యక్షుడిపై అనుచిత వ్యాఖ్యలు తగవు

**- ధర్మపురి అరవింద్ వ్యాఖ్యలను ఖండించిన ప్రభుత్వ విప్ ఐలయ్య**

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్‌పై బీజేపీ ఎంపీ ధర్మపురి అరవింద్‌చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ ప్రభుత్వవిప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఆధ్వర్యంలో జనగామ జిల్లాకాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ధర్మపురి అరవింద్ చేసిన వ్యాఖ్యలపై బీర్ల ఐలయ్య తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో రాజకీయపార్టీల మధ్య భిన్నాభిప్రాయాలు, విమర్శలు సహజమేనని, అయితే వ్యక్తిగతంగా కించపరిచే విధంగా వ్యాఖ్యలు చేయడం సరైనపద్ధతి కాదన్నారు. రాజకీయ నాయకులు ప్రజలకు ఆదర్శంగా ఉండాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ముఖ్యంగా ప్రజాప్రతినిధులు మాట్లాడే ప్రతి మాటకు బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. పీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్‌పై ధర్మపురి అరవింద్ చేసిన వ్యాఖ్యలను కాంగ్రెస్‌పార్టీ తీవ్రంగా ఖండిస్తోందని బీర్ల ఐలయ్య తెలిపారు. కాంగ్రెస్‌పార్టీ నాయకత్వాన్ని, పార్టీఅధ్యక్షుడిని లక్ష్యంగా చేసుకుని వ్యక్తిగత విమర్శలు చేయడం సరికాదన్నారు. రాజకీయ విమర్శలు విధానాలు, ప్రజా సమస్యలు, పాలనకు సంబంధించిన అంశాలకే పరిమితం కావాలని సూచించారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలసంక్షేమం, అభివృద్ధికోసం పనిచేస్తోందని బీర్ల ఐలయ్య పేర్కొన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీల అమలుకు ప్రభుత్వం కృషిచేస్తోందన్నారు. కాంగ్రెస్‌పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజలసమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తూ పరిష్కారానికి కృషి చేస్తున్నారని తెలిపారు. ప్రతిపక్షపార్టీలు ప్రభుత్వ విధానాలపై విమర్శలు చేయవచ్చని, వాటికి కాంగ్రెస్‌పార్టీ ప్రజాస్వామ్యబద్ధంగా సమాధానం ఇస్తుందన్నారు. అయితే వ్యక్తిగత దూషణలు, అనుచిత వ్యాఖ్యలను మాత్రం సహించేది లేదని స్పష్టంచేశారు. రాజకీయాల్లో పరస్పర గౌరవం, హుందాతనం కొనసాగాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ధర్మపురి అరవింద్ తనవ్యాఖ్యలను వెనక్కి తీసుకుని పీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్‌కు క్షమాపణ చెప్పాలని బీర్ల ఐలయ్య డిమాండ్ చేశారు. భవిష్యత్తులో ఇలాంటి వ్యాఖ్యలు పునరావృతం కాకుండా రాజకీయ నాయకులు సంయమనం పాటించాలని సూచించారు. సమావేశంలో జిల్లా కాంగ్రెస్‌పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు, యువజన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గ్రామ గ్రామాన ఘనంగా 80వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు

**నల్లబెల్లి, ఆగస్టు 15, ప్రభాతవార్త:** 8వ స్వతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని మండల కేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాలలో మువ్వన్నెల జెండా రెపరెపలాడుంది. మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయం ఆవరణలో తాసిల్దార్ ముప్పుకృష్ణ, ఎంపీడీవో కార్యాలయంలో కార్యాలయ పర్యవేక్షకులు ఎండి అబిద్ అలీ, పోలీస్ స్టేషన్లో ఎస్సై సాయి ప్రసన్నకుమార్, మదర్ తెరిసా మహిళా సమాఖ్య కార్యాలయం ఆవరణలో అధ్యక్షురాలు జంగిలి.మమత, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో చైర్మన్ ఎర్రబెల్లి రఘుపతిరావు, జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ నేపథ్యంలో అన్ని గ్రామాల గ్రామపంచాయతీలలో సర్పంచులు పతాకావిష్కరణ చేపట్టారు, ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలతో పాటు ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాల్లో వివిధ పార్టీల కార్యాలయాల్లో, ఆటో యూనియన్,కుల సంఘాల ఆధ్వర్యంలో,జాతీయ జెండా రెపరెపలాడింది. మొత్తానికి మండలంలోని అన్ని గ్రామాలతో పాటు మండల కేంద్రంలో 80 వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.



## మృతుని కుటుంబానికి బియ్యం పంపిణి

చెన్నారావుపేట, ఆగస్టు 15, ప్రభాతవార్త:



మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో బాధిత కుటుంబానికి కాంగ్రెస్ నాయకులు బియ్యం పంపిణి చేశారు. గ్రామానికి చెందిన మేకల కట్టయ్య ఇటీవలే అనారోగ్యంతో మృతిచెందారు. కాగా నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు మండల పార్టీ అధ్యక్షులు సిద్దెన రమేష్, గ్రామ పార్టీ అధ్యక్షులు వట్టె తిరుపతిరెడ్డిల సూచనతో బాధిత కుటుంబానికి ఆ పార్టీ నాయకులు పరామర్శించారు. తమవంతు సహాయంగా వారి కుటుంబానికి 50 కిలోల బియ్యాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు బొమ్మెర కొమ్మాలు, నమిండ్ల మల్లయ్య, చిలపాక రాజు, బొమ్మెర రవీందర్, పులి సారయ్య, పులి సాంబయ్య, మంద ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేకు జాతీయ చిహ్నాం బహూకరణ

నర్సంపేట, ఆగస్టు 15, ప్రభాతవార్త:



నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డికి జాతీయ చిహ్నాన్ని జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు, నర్సంపేట మున్సిపాలిటీ మాజీ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్ బహుకరించారు. గత 20 రోజుల క్రితం అమెరికా కెనడా దేశాలను పర్యటించి స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా నర్సంపేట క్యాంపు కార్యాలయం వచ్చి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే దొంతికి వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు, మున్సిపాలిటీ మాజీ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్ 29 కౌన్సిలర్ వేముల సంధ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి జాతీయ చిహ్నాన్ని బహుకరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు దండేం రతన్ కుమార్, పట్టణ ఉపాధ్యక్షులు వేముల సారంగం గౌడ్ పట్టణ కార్యదర్శి నాంపల్లి వెంకటేశ్వర్లు గౌడ్ , 29వ డివిజన్ ప్రెసిడెంట్ వేముల బిక్షపతి,ఎన్ ఎస్ యు ఐ ప్రెసిడెంట్ కటారి ఉత్తంకుమార్, పట్టణ కమిటీ నాయకులు తోకల శ్రీనివాస్, తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, కొయ్యడి కిరణ్ డివిజన్ యూత్ నాయకులు జిజుల కార్తీక్, మైనార్టీ నాయకులు ఎండి నిజాం పాషా తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకోవడం మన అందరి బాధ్యత

నల్లబెల్లి, ఆగస్టు 15, ప్రభాతవార్త :



అనుభవం అంకితభావం అర్హతగల ఉపాధ్యాయులచే విద్యాబోధన, ప్రభుత్వం కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను ఏర్పాటు చేసిందని ఆ పాఠశాలలను కాపాడుకోవడం మనందరి బాధ్యతని ప మండలంలోని శనిగరం గ్రామ ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఫ్రాన్సిస్ జేవియర్ పేర్కొన్నారు. 80వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ పాఠశాలలో విద్య అభ్యసిస్తున్న విద్యార్థులకు ప్రభుత్వము నుండి ఏకరూప దస్తులు అందకపోగా విద్యార్థుల తల్లిదండ్రులే విద్యార్థులకు ఏకరూప దుస్తులను సొంత కర్చులతో అందజేయడం అభినందనీయమని ఆయన గుర్తు చేశారు. అనంతరం తెలుగు బోధిస్తున్న ఉపాధ్యాయురాలు జంగా సుధారాణి లక్ష్మణ్ దంపతులు వారి సొంత ఖర్చులతో విద్యార్థులకు అవసరమైన స్కూలు షూస్,సాక్స్, టై, బెల్టులు, అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు బంగారు భవిష్యత్తును అందించాలంటే విద్యను కొనుక్కోవడం బాధాకరమని ఎలాంటి డబ్బు ఖర్చు లేకుండా ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల ద్వారా కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా అందించే నాణ్యమైన విద్యను అభ్యసిస్తే సునాయాసంగా ఉన్నత శిఖరాలు అధిరోహించవచ్చని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నటరాజ్ శ్రీనివాస్ సుశీల మంజుల సుధారాణి,రవుఫ్, వెంకట్రాజం,నరసయ్య, శ్రీలత సుల్తానా విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో రెప రెపలాడిన మువ్వెన్నల జెండా

చెన్నారావుపేట, ఆగస్టు 15, ప్రభాతవార్త:



మండలంలో భారత స్వాతంత్ర్య 80వ ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా జాతీయ జెండా రెప రెపలాడింది. ఈ వేడుకలను పురస్కరించుకొని స్థానిక రెవిన్యూ కార్యాలయంలో తహసీల్దార్ అబీద్అలీ, పోలిస్టేషన్‌లో ఎస్ఐ రాజేష్‌రెడ్డి, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడివో వెంకటసాయిశివానంద్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారిని డా.సరోజ, కస్తూర్బా గురుకులంలో ప్రిన్సిపాల్ జ్యోతి, మోడల్ కళాశాలలో ప్రిన్సిపాల్ చిట్టె జ్యోతి మండల సమాఖ్యలో ఏపిఎం తిలక్,జాతీయ జెండాలను ఆవిష్కరించారు. అలాగే చెన్నారావుపేట అమీనాబాద్ సహకార సంఘాల్లో చైర్మన్లు భూక్య గోపాల్‌నాయక్, మొగిళి వెంకటరెడ్డి, మండల కేంద్రంలోని కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపి కార్యాలయాల్లో అద్యక్షులు సిద్దెన రమేష్, బాల్నె వెంకన్న, దామెరుప్పుల శేఖర్ జెండాలు ఆవిష్కరించారు. కాగా చెన్నారావుపేట గ్రామ పంచాయతీలో గ్రామ సర్పంచ్ కంది శ్వేత జాతీయ జెండాను ఎగురవేశారు. వీటితో పాటే సిద్ధార్థ గురుకులంలో కరస్పాండెంట్ కంది గోపాల్‌రెడ్డి జెండా ఆవిష్కరించారు. మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలు, యువజన సంఘాలు, ఆటో యూనియన్ హమాలీ కార్మికులు, మహిళా సంఘాల్లో జాతీయ జెండాలను ఎగురవేశారు.

## ఖానాపురం పెరిక కుల సంఘం ఎన్నిక

**ఖానాపురం, ఆగస్టు 15, ప్రభాతవార్త:** ఖానాపురం పెరిక కుల సంఘం కమిటిని శనివారం ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా తూణం స్వామి, ఉపాధ్యక్షులుగా వడ్డే సతీష్, క్యాషియర్‌గా వడ్డే రాజశేఖర్, కార్యదర్శిగా కన్నె యాకన్న, సలహాదారులుగా సిరిపోతుల విక్రమ్‌లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఎన్నికైన కమిటి పెరిక కుల అభివృద్ధికి తమవంతు కృషి చేస్తామన్నారు. ఎన్నికైన కమిటిని కుల బాందవులు శుభాకాంక్షలు తెలిపారు.



# నర్సంపేట వార్త

## ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

నర్సంపేట, ఆగస్టు 15, ప్రభాతవార్త:



80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని నర్సంపేట డివిజన్ వ్యాప్తంగా శనివారం వేడుకలు ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి జెండావిష్కరించారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. అదేవిధంగా మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్ పెండెం లక్ష్మీరామానంద్ జెండా ఆవిష్కరించారు. రెవిన్యూ డివిజన్ కార్యాలయంలో ఆర్డీవో ఉమారాణి, ఏసీపీ కార్యాలయంలో రవీందర్‌రెడ్డి, తహసీల్దార్ కార్యాలయంలో రవిచందర్‌రెడ్డి, మార్కెట్ కార్యాలయంలో చైర్మన్ పాలాయి శ్రీనివాస్, పోలిస్టేషన్‌లో ఎస్ఐ అరుణ్, అదేవిధంగా పలు పార్టీల కార్యాలయాలు, పలు సంఘాల యూనియన్ కార్యాలయాల్లో ఆయా పార్టీలు జెండావిష్కరణ చేయగా అదేవిధంగా పట్టణంలోని 30 మున్సిపల్ వార్డుల్లో వార్డు కౌన్సిలర్లు జెండావిష్కరణలు చేశారు. క్యాంపు కార్యాలయం కార్యక్రమంలో పిసిసి సభ్యులు పెండెం రామానంద్, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు కర్నాటి పార్వతమ్మ, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు పంబి వంశీకృష్ణ, పట్టణ మహిళా అధ్యక్షురాలు దోని కీర్తన, పలువురు పాల్గొన్నారు.



## పాపయ్యపేటలో అలరించిన విద్యార్థుల విన్యాసాలు

చెన్నారావుపేట, ఆగస్టు 15, ప్రభాతవార్త:



మండలంలోని పాపయ్యపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు చేపట్టిన సంస్కృతిక ప్రదర్శనలు విన్యాసాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని ఉదయమే పాఠశాల విద్యార్థులు యూనిఫామ్ ధరించి మార్చ్ పాస్టు నిర్వహించారు. దేశ భక్తి గేయాలు, నినాదాలు, బ్యాండు మేళాలతో గ్రామంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ప్రధాన కూడల్లలో జాతీయ గీతాన్ని ఆలపించారు. అలాగే పాటశాల హెచ్ఎం కృష్ణమూర్తి జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం విద్యార్థులు పిరమిడ్ ప్రదర్శన, యోగాసనాలు, ఉపన్యాస పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందించారు. కాగా పాఠశాల విద్యార్థులు చేపట్టిన విన్యాసాలు అబ్బురపరిచాయి. ప్రతిభ చాటిన విద్యార్థులను ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు అభినందించారు. ఇందులో ప్రథమ స్థానంలో నిలిచిన మురహరి మోక్షానంద్ అనే విద్యార్థికి సామాజిక వేత్త మేడి కమల్‌గౌడ్ నగదు పురస్కారాన్ని అందించి అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బూర సుదర్శన్‌గౌడ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఘనంగా దొంతుల శ్రీనివాస్ జన్మదిన వేడుకలు...

**టేకుమట్ల ఆగస్టు 15 ప్రభాతవార్త:**

జిల్లా కాంగ్రెస్ ఎగ్జిక్యూటివ్ మెంబర్, మాతృశ్రీ ఫౌండేషన్ చైర్మన్ దొంతుల శ్రీనివాస్ జన్మదిన వేడుకలు. టేకుమట్ల మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టేకుమట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిప్పిరెడ్డి కృష్ణారెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ శ్రేణులు మండల కేంద్రంలోని అంబేద్కర్ కూడలి వద్ద దొంతుల శ్రీనివాస్ ను శాలువాతో ఘనంగా సత్కరించి, కేక్ కట్ చేసి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ, ప్రజా సేవకు అంకితభావంతో పనిచేస్తున్న దొంతుల శ్రీనివాస్ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని ఆకాంక్షి ంచారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించి ప్రజలకు మరింత సేవ చేసే అవకాశాలు కలగాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి వైనాల రవీందర్, మండల ప్రధాన కార్యదర్శి దాసారపు సదానందం, జిల్లా చేనేత విభాగం అధ్యక్షులు ఆడెపు సంపత్, మండల ఉపాధ్యక్షులు మాదం కొమురయ్య, మోతె రాజమౌళి, బండి రవీందర్, మండల కోశాధికారి శాస్త్రాల కిరణ్, బీసీ మండల అధ్యక్షులు తోడేటి



కుమార్, వివిధ గ్రామాల సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు కుర్రే మల్లయ్య యాదవ్, సర్పంచులు అంబాల కిరణ్, కూర వెంకట రాజిరెడ్డి, నాంపల్లి వీరేశం, దిలీప్ రెడ్డి, తోట సునీత-సాగర్, నేరెళ్ల రామకృష్ణ, వంగ మమత-శ్రీధర్, మారం రచన-శ్రీకాంత్, గునిగంటి రజిని-మహేందర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ ఎంపీపీ తోట గట్టయ్య, కత్తి సంపత్, పోలు దాసరి రాజేశం, కొయ్యల చిరంజీవి, సంపత్ రావు, బండ రఘుత్వం రెడ్డి, వంగ నరేష్, కోరె చందు, స్వామిరావు, గునిగంటి మహేందర్, అంబేద్కర్ యువజన సంఘాల కన్వీనర్ అరుకొండ రాజయ్య, ఉపాధ్యక్షులు పరణంది రాములు, మండల యువజన అధ్యక్షులు అనిల్, జిల్లా యువజన ప్రధాన కార్యదర్శి యశ్వంత్ రాజేందర్, గ్రామ శాఖ అధ్యక్షులు వెంకన్న, గజ్జి రమేష్, ఓదెలు, ఎడ్ల రమేష్, పంజాల రవి, మల్లేష్, సంగి రవి, అంబాల రమేష్ తదితరులు పాల్గొన్నారు.




# డాక్టర్ కూరపాటి రాజేష్‌కు జిల్లా స్థాయి ఉత్తమ అధికారి పురస్కారం

**భూపాలపల్లి, ఆగస్ట్ 15, ప్రభాతవార్త:**



జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రభుత్వ మెడికల్ కాలేజ్ వైస్ ప్రిన్సిపాల్, అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ కూరపాటి రాజేష్‌కు జిల్లా స్థాయిలో ఖిఉత్తమ అధికారిఖీ పురస్కారం లభించింది. 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా వైద్య రంగంలో ఆయన అందిస్తున్న విశిష్ట సేవలకు గుర్తింపుగా ఈ పురస్కారాన్ని ప్రకటించారు. జిల్లా కేంద్రంలో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ అధికారిక వేడుకల్లో ముఖ్యఅతిథి, ప్రభుత్వ విప్ యన్నం శ్రీనివాస్ రెడ్డి, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు, జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీల చేతుల మీదుగా డాక్టర్ రాజేష్ ఈ ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. ప్రభుత్వ వైద్య కళాశాల అభివృద్ధికి కృషి చేయడంతో పాటు, రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించడంలో పరిపాలనా పరంగా డాక్టర్ రాజేష్ కనబరిచిన ప్రతిభను అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రత్యేకంగా అభినందించారు. జిల్లా స్థాయిలో ఉత్తమ అధికారి అవార్డు రావడం పట్ల మెడికల్ కాలేజీ వైద్యులు, అధ్యాపకులు, విద్యార్థులు సిబ్బంది హర్షం వ్యక్తం చేస్తూ ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

# ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు..

**టేకుమట్ల ఆగస్టు 15 ప్రభాతవార్త:** టేకుమట్ల మండల కేంద్రంతో పాటు, పలు గ్రామాల్లో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ స్వరూప రాణి, మండల అభివృద్ధి అధికారి కార్యాలయంలో ఎంపీడీవో వసంతరావు, పోలీస్ స్టేషన్లో ఎస్సై జి అమూల్య, కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తిప్పి రెడ్డి కృష్ణారెడ్డి, టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు సట్ల రవి, బిజెపి పార్టీ మండల అధ్యక్షులు గుర్రపు నాగరాజు గౌడ్, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా తాసిల్దార్ స్వరూప రాణి మాట్లాడుతూ. మండల ప్రజలకు స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. బ్రిటిష్ పాలన నుంచి భారతదేశానికి విముక్తి కల్పించేందుకు స్వాతంత్ర సమరయోధులు చేసిన త్యాగాలు చిరస్మరణమని అన్నారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తిప్పిరెడ్డి కృష్ణారెడ్డి మాట్లాడుతూ. దేశానికి స్వతంత్రం సాధించేందుకు ఎందరో మహనీయులు తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడని ఆయన గుర్తు చేశారు. దేశ స్వతంత్ర పోరాటంలో మహాత్మా గాంధీతో పాటు నెహ్రు, ఇందిరాగాంధీ పాత్ర ఎంతో గొప్పదని పేర్కొన్నారు. ఎస్సై అమూల్య జాతీయ జెండాను



ఎగురవేసి గౌరవ వందనం సమర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ. స్వతంత్ర సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ ప్రజల రక్షణ, శాంతి భద్రతల పరిరక్షణకు పోలీస్ శాఖ నిరంతరం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి దాసరపు సదానందం, మండల ఉపాధ్యక్షులు మాధమ కొమురయ్య, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఎగ్జిక్యూటివ్ సభ్యులు దొంతుల శ్రీనివాస్, టిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి ఆకునూరు తిరుపతి, టిఆర్ఎస్ మండల నాయకులు కొండ్ర ఓదేలు, బందెల నరేష్, మాజీ ఎంపీటీసీ వెంకటేశ్వర్ రెడ్డి, మాజీ సర్పంచులు గజ్జి సుజాత రమేష్, టిఆర్ఎస్ సీనియర్ నాయకులు పసరగొండ లక్ష్మణ్, గొల్లపల్లి రఘుపతి తదితరులు పాల్గొన్నారు.

# ఉత్పత్తి లక్ష్యాల సాధనకు సమిష్టి కృషి అవసరం

**- సింగరేణి ఆధ్వర్యంలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు**

**- ఉత్తమ ఉద్యోగులకు ఘనంగా సన్మానం**

**భూపాలపల్లి, ఆగస్టు 15, ప్రభాతవార్త :**

భూపాలపల్లి జిల్లాలోని సింగరేణి ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయ ప్రాంగణంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భూపాలపల్లి ఏరియా జీఎం ఏనుగు రాజేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన అనంతరం, జీఎం రాజేశ్వర్ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. జెండా వందనం స్వీకరించిన అనంతరం జీఎం ఏనుగు రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. సింగరేణి ఉద్యోగులు, కార్మికులు ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. దేశ స్వాతంత్రం కోసం ప్రాణాలర్పించిన మహనీయుల త్యాగాలను ఈ సందర్భంగా ఆయన గుర్తుచేసుకున్నారు. 136 ఏళ్ల సుదీర్ఘ చరిత్ర కలిగిన సింగరేణి సంస్థ తెలంగాణ పారిశ్రామిక ప్రగతికి, విద్యుత్ ఉత్పత్తికి మరియు వేలాది కుటుంబాల జీవనోపాధికి వెన్నెముకగా నిలిచింది. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం తర్వాత ఉత్పత్తి, ఉత్పాదకత, కొత్త ప్రాజెక్టులు ఉద్యోగుల సంక్షేమంలో సంస్థ గణనీయమైన ప్రగతిని సాధించింది. విస్తరణ కొత్త ప్రాజెక్టుల పురోగతిసింగరేణి సంస్థ సి అండ్ ఎండి డా. బుద్ధ ప్రకాష్ జ్యోతి నాయకత్వంలో ప్రణాళికాబద్ధమైన అభివృద్ధిపథంలో పయనిస్తోంది. బొగ్గు తవ్వకాలతో పాటు థర్మల్, సౌర విద్యుత్ రంగాల్లో పురోగతి సాధిస్తూ కొత్త అవకాశాలను అన్వేషిస్తుందని అన్నారు. ఒడిశాలోని నైనీ గని నుండి సుమారు 4,000 టన్నుల బొగ్గుతో కూడిన తొలి రైల్వే రేక్ 1,131 కిలోమీటర్లు ప్రయాణించి తెలంగాణలోని జైపూర్ థర్మల్ పవర్ స్టేషన్‌కు చేరుకోవడం ఒక చారిత్రాత్మక మైలురాయి కొనియాడారు. తాడిచెర్ల2 బ్లాక్ సుమారు 182 మిలియన్ టన్నుల నిల్వలు కలిగి ఉండి, ఏటా 6 మిలియన్ టన్నుల ఉత్పత్తి సామర్థ్యం సాధించే దిశగా నివేదికలు సిద్ధమయ్యాయి. ప్రకాశం ఖని ఓసీ2 కేటాయింపు ద్వారా భవిష్యత్తు ఉత్పత్తి, ఉపాధి అవకాశాలకు మరింత బలం చేకూరింది. గడిచిన 37 ఏళ్లలో వేగంగా అభివృద్ధి చెందిన భూపాలపల్లి ఏరియా ప్రాంతీయ ఆర్థికాభివృద్ధికి దోహదపడుతోంది. వివిధ బ్లాకులలో అంచనా వేసిన బొగ్గు నిల్వల వివరాలుమల్లంపల్లి బ్లాక్ 276.00 మిలియన్ టన్నులు, వెంకటాపూర్ బ్లాక్1 డిప్ సైడ్ బ్లాక్2 లో 126.00 మిలియన్ టన్నులు, పసర బ్లాక్1 బ్లాక్2 90.00 మిలియన్ టన్ను లు , భూపాలపల్లి ఎక్స్‌టెన్షన్ బ్లాక్ 43.40 మిలియన్ టన్నులు, పెద్దాపూర్ థిక్ సీమ్ 31.00 మిలియన్ టన్నులు, పాలంపేట బ్లాక్ యూజీ 8.50 మిలియన్ టన్నులు ఉంటుందని పేర్కొన్నారు. సంస్థ మొత్తం లక్ష్యం 202627 ఆర్థిక సంవత్సరానికి గాను 650 లక్షల టన్నుల ఉత్పత్తి లక్ష్యం ఇప్పటివరకు 187 లక్షల టన్నుల లక్ష్యానికి 169 లక్షల టన్నులు (90 సాధన) పూర్తి చేసింది. భూపాలపల్లిఏరియాలో రూ. 96 కోట్ల నష్టం నమోదైనప్పటికీ, 46 లక్షల టన్నుల వార్షిక లక్ష్యంతో ముందుకు సాగుతోంది. 10.76 లక్షల టన్నుల రవాణా లక్ష్యానికి గాను 10.38 లక్షల టన్నులు (97 సాధన) సాధించింది. వర్షాల కారణంగా ఓసి2, ఓసి3లలో ఉత్పత్తి తగ్గింది. మిగిలిన కాలంలో





లక్ష్యం సాధించడానికి రోజుకు సగటున 14,905 టన్నుల ఉత్పత్తి సాధించాల్సి ఉంది. పాత ఎస్ డి ఎల్ యంత్రాలు, ఇసుక కొరత, నైపుణ్యం కలిగిన ఉద్యోగుల పదవీ విరమణ గైర్హాజరు ప్రధాన సవాళ్లుగా మారాయి. పద్ధతి ప్రకారం స్టోవింగ్ కోసం ఇసుకకు బదులుగా బాటమ్ యాష్ ను ఉపయోగిస్తున్నారు. భద్రతకు ప్రథమ ప్రాధాన్యంఉత్పత్తి కంటే ఉద్యోగుల ప్రాణ రక్షణ, భద్రతకే అత్యున్నత ప్రాధాన్యత." మల్టీ డిపార్ట్‌మెంటల్ బృందాల ద్వారా గనుల తనిఖీలు నిరంతరం జరుగుతున్నాయి. భూపాలపల్లి ఏరియాలో ప్రస్తుతం సుమారు 25 గైర్హాజరు నమోదవుతోంది. ముఖ్యంగా యువ ఉద్యోగులు క్రమం తప్పకుండా విధులకు హాజరై సంస్థ ఉత్పత్తిని, ఆర్థిక స్థితిని బలోపేతం చేయాలని యాజమాన్యం విజ్ఞప్తి చేస్తోంది. పారిశ్రామిక సంబంధాలను సజావుగా కొనసాగిస్తున్న గుర్తింపు, ప్రాతినిధ్య కార్మిక సంఘాలకు ధన్యవాదాలు తెలిపారు. కారుణ్య నియామకాలుభూపాలపల్లి ఏరియాలోనే ఇప్పటివరకు 1,534 మందికి కారుణ్య నియామకాల ద్వారా ఉద్యోగాలు కల్పించారు. ఉద్యోగుల పిల్లల కోసం మెడికల్ కాలేజీలో 7, జెఎన్టియు లో 36, కొత్తగూడెం ఇంజనీరింగ్ కాలేజీలో 10 సీట్లు కేటాయించబడ్డాయి. సింగరేణి సేవా సమితి, స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ ద్వారా యువతకు టైలరింగ్, బ్యూటీషియన్, మగ్గం వర్క్, డ్రైవింగ్, కంప్యూటర్ డిటిపి వంటి కోర్సుల్లో శిక్షణ ఇస్తున్నారు. 202627లో నిర్దేశిత ఉత్పత్తి లక్ష్యాన్ని సాధించి భూపాలపల్లి ఏరియాను తిరిగి లాభాల బాటలోకి తీసుకెళ్లడమే ప్రధాన ధ్యేయం. భద్రత, ఉత్పత్తి, ఉత్పాదకత, సంక్షేమం పర్యావరణ పరిరక్షణతో ప్రతి ఒక్కరూ సమిష్టిగా కృషి చేసి సింగరేణి ద్వారా భూపాలపల్లి ఉనికిని, తెలంగాణ అభివృద్ధిని ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. అనంతరం విధి నిర్వహణలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన పలువురు ఉత్తమ ఉద్యోగులను జీఎం చేతుల మీదుగా సన్మానించి అవార్డులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఓ టు జీఎం శ్యామ్ సుందర్, ఏ సి యం వో డాక్టర్ పద్మజ, ఏజీఎం (సివిల్) రవికుమార్ , ఏజీఎం (ఐ ఈ డీ ) జోతి , పిఒ, కేటీకే ఓసి3 డి. రామస్వామి,, డీజీఎం (ఎఫ్ ఏ) పి. రాజేశ్వర్, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ మాటూరి రవీందర్ , కేటీకే1 గ్రూప్ ఏజెంట్ ములుకుంట్ల తిరుపతి, పర్సనల్ మేనేజర్ ఎస్.శ్యామ్ సుందర్ , సీనియర్ పర్సనల్ ఆఫీసర్ సాదన్ , సాయి కృష్ణ, గుర్తింపు సంఘం ఏ ఐ టి యు సి బ్రాంచ్ కార్యదర్శి మోట పలుకుల రమేష్, ప్రాతినిధ్య సంఘం ఐఎన్‌టియూసి బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ బి .మధుకర్ రెడ్డి , సింగరేణి అధికారుల సంఘం భూపాలపల్లి బ్రాంచ్ అధ్యక్షులు నజీర్, అన్ని గనుల , డిపార్ట్మెంట్ల సింగరేణి అధికారులు, ఉద్యోగులు, కార్మికులు, సింగరేణి సేవా సమితి సభ్యులు, వివిధ పాఠశాలల విద్యార్థులు, ఉపాధ్యాయులు, కళాకారులు, ఉద్యోగుల కుటుంబ సభ్యులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**మహబూబాబాద్ టౌన్, ఆగస్టు15, ప్రభాతవార్త:**

80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని శనివారం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని నర్సంపేట బైపాస్ నందు టిపిసిసి ఎస్టి సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ గుగులోతు వెంకట్ నాయక్ ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించినారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మహబూబాబాద్ పార్లమెంటరీ సభ్యులు పోరిక బలరాం నాయక్, మహబూబాబాద్ శాసన సభ్యులు భూక్య మురళి నాయక్, మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు భూక్య ఉమా, మహబూబాబాద్ జిల్లా మాజీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జన్నారెడ్డి భరత్‌చందర్ రెడ్డి పాల్గొని జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంపి బలరాంనాయక్ మాట్లాడుతూ భారత స్వతంత్ర ఉద్యమంలో పాల్గొన్న నాయకుల త్యాగాలను కొనియాడుతూ నాటి త్యాగధనుల ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని నేటి యువత దేశభక్తిని



పెంపొందించుకొని, దేశం పట్ల ప్రేమను కలిగి ఎలాంటి కుల, మత, ప్రాంతీయ భేదాలకు తావు లేకుండా, దేశ అభివృద్ధి కోసం పని చేయాలని, స్వతంత్ర సమరయోధుల మాదిరిగా లక్ష్యం సాధించేంతవరకు కృషి చేయాలని, విద్య, జ్ఞానం పెంపొందించుకొని రాజ్యాంగాన్ని చట్టాలను గౌరవిస్తూ ఓటు హక్కును సరైన రీతిలో వినియోగించుకోవాలని, ఇతరులపై ఆధారపడకుండా స్వయం ఉపాధి కల్పన ఎవరికి వారు చేసుకొని దేశ ఆర్థిక వ్యవస్థలో భాగం కావాలన్నారు. ఈ దేశం నాకు ఏమిచ్చింది అని భావించకుండా ఈ దేశానికి నేను ఏమి ఇచ్చాను అనే భావనతో మాత్రమే ఉండాలని, యువత మద్యపానం, ధూమపానం, డ్రగ్స్, లాంటి అసాంఘిక కార్యక్రమాలకు చెడు అలవాట్లకు లోనవ్వకుండా భారతదేశ సార్వభౌమత్వాన్ని కాపాడాలని యువతకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఘనపురపు అంజయ్య, అర్బన్ ఓబీసీ అధ్యక్షులు లింగాల వీరభద్రం గౌడ్, అర్బన్ ఎస్టీ సెల్ చైర్మన్ తేజావత్ శంకర్ నాయక్, బిసి సెల్ జిల్లా ఉపాధ్యక్షులు చెన్న సీతారాములు, మోకు దెబ్బ జిల్లా అధ్యక్షులు ముంజాల రాజేందర్ గౌడ్, చెన్నూరు విజయలక్ష్మి, సత్య మనోరమ, జిన్నా రెడ్డి పద్మజ, ఎండి అరుణ్, ఎడ్ల రమేష్, ప్రసాద్ నాయక్, మదన్ లోయ, నారాయణ నాయక్, బెల్లంకొండ శ్రీనివాస్ గౌడ్, వెన్నమల్ల వెంకటస్వామి, శోభన్, ఎస్.కె గఫూర్, విజయ్, వెంకన్న, కొత్త యుగంధర్ రెడ్డి, దేశెట్టి మల్లయ్య, స్వర్ణలత తదితరులు పాల్గొన్నారు.

మహబూబాబాద్ వార్త

మహబూబాబాద్, తొర్రూరు

## రక్తదానం చేసి మానవత్వం చాటుకున్న నయీం

**మహబూబాబాద్, ఆగస్టు15, ప్రభాతవార్త:**



మహబూబాబాద్‌కు చెందిన అల్ అన్సార్ యూత్ ఉపాధ్యక్షుడు, ఎల్ఐసి ఏజెంట్ ఎం.ఎ నయీం 25వ సారి రక్తదానం చేసి మానవత్వం చాటుకున్నాడు. వివరాల్లోకి వెళితే.. ములకలపల్లికి చెందిన అనూష అనే మహిళకు రక్తం అవసరమని తెలిసిన వెంటనే స్పందించి ఎలాంటి ఆలస్యం చేయకుండా రక్తదానం చేసి మానవత్వాన్ని చాటుకున్నారు. ఇది ఆయన చేసిన 25వ సారి రక్తదానం కావడం విశేషం. ఈ సందర్భంగా నయీం మాట్లాడుతూ అత్యవసర సమయంలో రక్తం అందించి ఒక ప్రాణాన్ని కాపాడటం తన బాధ్యతగా భావిస్తున్నానని తెలిపారు. ప్రతి ఒక్కరు రక్తదానం చేయడానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

## వికలాంగులకు వీల్‌చైర్‌ల పంపిణీ

**మహబూబాబాద్ టౌన్, ఆగస్టు15, ప్రభాతవార్త:**



స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని వికలాంగులు, వృద్ధులకు ఉచిత వీల్‌చైర్ల పంపిణీ చేసినట్లు బీజేపీ నాయకులు ధరంసోత్ సీతారాం నాయక్‌తెలిపారు. శనివారం మహబూబాబాద్ మున్సిపాలిటీ 8వ వార్డు బాబునాయక్ తండాలో భారతీయ జనతా పార్టీ నాయకులు డాక్టర్ ధరంసోత్ సీతారాం నాయక్ ఆధ్వర్యంలో పీపుల్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా నాయకులు సేవ్యా సహకారంతో ఉచిత వీల్‌చైర్ల పంపిణీ సేవా కార్యక్రమం నిర్వహించామన్నారు. వృద్ధాప్యం, శారీరక అంగవైకల్యం కారణంగా నడవడానికి ఇబ్బందులు ఎదుర్కొంటున్న బాదావత్ శంకర్, భూక్య వాలి, బానోత్ సోనీ, ఆంగోత్ శ్రీను, ఆంగోత్ కాలి లకు ఉచితంగా వీల్‌చైర్లు అందజేశారు. ఈ సందర్భంగా సీతారాం నాయక్ మాట్లాడుతూ వికలాంగులు నడవడానికి ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారికి వీల్‌చైర్లు అందించడం ద్వారా వారి రోజువారీ జీవితంలో కొంత సౌలభ్యం కల్పించాలనే ఉద్దేశంతో ఈ సేవా కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. ప్రజల సంక్షేమం కోసం ఇలాంటి సేవా కార్యక్రమాలను భవిష్యత్తులో కూడా కొనసాగిస్తానని తెలిపారు.

## కలెక్టరేట్ ఏవో పవన్‌కుమార్‌కు ఉత్తమ అవార్డు

**మహబూబాబాద్ టౌన్, ఆగస్టు15, ప్రభాతవార్త:**



80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని శనివారం జిల్లా కేంద్రంలోని ఎన్.టి.ఆర్ స్టేడియంలో జాతీయ జెండా ఆవిష్కరించి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టరేట్ పరిపాలన అధికారిగా విధులు నిర్వహిస్తున్న కె.వి పవన్‌కుమార్ వృత్తి నిబద్ధతతో విధులు నిర్వహించడంతో పాటు చేసిన సేవలకు గాను ఉత్తమ ఉద్యోగిగా ప్రశంస పత్రాన్ని ప్రభుత్వ విప్ జాటోతు రామచంద్రునాయక్ అందజేశారు. ఈ సందర్భంగా పలువురు ఉద్యోగులు అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ స్నేహాశబరీష్, ఎస్పీ శబరీష్, జిల్లా అధికారులు ఉన్నారు.

## సింగారంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**బయ్యారం, ప్రభాతవార్త, ఆగస్టు15:**



స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని సింగారం కమ్యూనిటీ హాలులో శనివారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ సపవత్ సరస్వతి రాందాస్ నాయక్ జాతీయ జెండాను ఆవిష్కరించి జెండాకు వందనం చేశారు. ఈ సందర్భంగా దేశ స్వాతంత్రం కోసం పోరాడిన మహనీయుల త్యాగాలను ఈ సందర్భంగా స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ చుంచు మమత, వార్డు సభ్యులు చుంచు అనిల్ కుమార్, చెరుకుపల్లి మనీషా, గుగులోత్ అనూష, గుగులోత్ బద్రు నాయక్, బానోత్ సరిత, సపవత్ అనిత, పంచాయతీ కార్యదర్శి బాధవత్ సరిత, మాలోత్ శంకర్, గంగావత్ పద్మ, విద్యా కమిటీ చైర్మన్ గుగులోత్ స్వరూప, రమాదేవి, మాజీ ఎంపీటీసీ గంగావత్ గోపాల్ నాయక్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గంగావత్ రవికుమార్, నాయకులు వెంకన్న, రవి, వెంకన్న, విజయ్, బాలరాజు, రాందాస్, మంగీలాల్, గ్రామ పంచాయతీ సిబ్బంది, మహిళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## జగ్గుతండ పంచాయతీలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**బయ్యారం, ప్రభాతవార్త, ఆగస్టు15:**

బయ్యారం మండలంలోని జగ్గుతండ గ్రామపంచాయతీలో 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో సర్పంచ్ బొల్లి జయంతి వెంకటకృష్ణ హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ స్వాతంత్రం కోసం ఎంతోమంది జాతియ నాయకులు తమ ప్రాణాలను అర్పించి ఈ దేశం కోసం బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా పోరాటాలు చేశారన్నారు. వారి యొక్క ప్రాణ త్యాగాల ఫలితమే మనం అనుభవిస్తున్న స్వేచ్ఛ సమానత్వం అని కొనియాడారు. ఈ వేడుకల్లో ఉప సర్పంచ్ గుంజ వీరస్వామి, వార్డ్ సభ్యులు సావిత్రి, యాకేష్, రూపేష్, పావని, స్వాతి, దుర్గారావు, లలిత, కవిత, రాఘవేంద్రరావు, గ్రామ పెద్దలు చంద్రు మల్లయ్య, రామదాసు, వీరలక్ష్మి ్మ, పద్మా, నరసింహారావు, రామాచారి, వెంకటేశ్వర్లు, ముత్తయ్య, వర్ధయ్య, రమణయ్య, సోమన్న, ప్రభాకర్, సతీష్, సక్రు, మోలా, రసూల్, సైదులు, ఆనంద్, శ్రీహరి, పంచాయతీ సిబ్బంది గ్రామ ప్రజలు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అంకితభావంతో చేసిన సేవలకు దక్కిన గౌరవం

### -మార్కెటింగ్ శాఖ సూపర్‌వైజర్ రమేష్‌కు ఉత్తవ ఉద్యోగి అవార్డు

**మహబూబాబాద్ టౌన్, ఆగస్టు15, ప్రభాతవార్త:**



80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని శనివారం జిల్లా కేంద్రంలోని ఎన్.టి.ఆర్ స్టేడియంలో జాతీయ జెండా ఆవిష్కరించి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మార్కెటింగ్ శాఖలో సూపర్‌వైజర్‌గా విధులు నిర్వహిస్తున్న సంఘ రమేష్‌కు ఉత్తమ ఉద్యోగిగా ప్రశంస పత్రాన్ని ప్రభుత్వ విప్ జాటోతు రామచంద్రునాయక్, కలెక్టర్ స్నేహశబరీష్‌ల చేతుల మీదుగా అందజేశారు. అంకితభావంతో విధులు నిర్వహించినందుకు దక్కిన గౌరవంగా పలువురు ఉద్యోగులు అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ శబరీష్, జిల్లా మార్కెటింగ్ అధికారి వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

## ఉత్తమ ప్రతిభ అవార్డు అందుకున్న ఆర్ఐ సాయి సందీప్

**బయ్యారం, ప్రభాతవార్త, ఆగస్టు15:**



స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా జిల్లాలో ఉత్తమ సేవలు అందించిన వివిధ ప్రభుత్వ శాఖల అధికారులకు ప్రతి సంవత్సరం ఉత్తమ సేవా పురస్కారాలు అందజేస్తారు. అందులో భాగంగా రెవెన్యూ శాఖ తరఫున ప్రజలకు ఉత్తమ సేవలందించినందుకు గాను బయ్యారం మండల రెవిన్యూ ఇన్‌స్పెక్టర్ జి.సాయి సందీప్ కు ప్రభుత్వ చీఫ్‌విప్ రామచంద్ర నాయక్, కలెక్టర్ స్నేహ శబరిష్, ఎస్పీ డాక్టర్ శబరిష్ ల చేతుల మీదుగా శనివారం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో నిర్వహించిన 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో ఉత్తమ సేవా పురస్కారం అందుకున్నారు. ఈ సందర్భంగా బయ్యారం మండల కేంద్రంలో తహసీల్దార్ నాగరాజు సందీప్ ను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

నర్సింహులపేట,ఆగస్టు15 ప్రభాతవార్త:







80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శనివారం ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు,సొసైటీలు,వివిధ పార్టీల కార్యాలయాల్లో అత్యంత ఘనంగా నిర్వహించారు.మండల పరిషత్ కార్యాలయంలో జిల్లా పంచాయతీ అధికారి,మండల ప్రత్యేక అధికారి రేవంత్ రెవిన్యూ కార్యాలయంలో తహశీల్దార్ రమేష్ బాబు, పోలీస్ స్టేషన్ లో ఎస్ఐ బానోత్ వెంకన్న,జిల్లా పరిషత్ పాఠశాలలో విద్యాశాఖ అధికారి రామ్మోహన్ రావు,రైతు వేదిక కార్యాలయంలో వ్యవసాయ శాఖ అధికారి వినయ్ కుమార్,పశు వైద్యశాలలో మంజి ఖాన్,ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘంలో చైర్మన్ సమ్మెట రాము గౌడ్,గాంధీ విగ్రహం వద్ద ఉప సర్పంచ్ కాస యాకయ్య,కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంచినీళ్ల రఘు రెడ్డి,గ్రామ పంచాయతీల్లో పంచాయతీ కార్యదర్శులు,కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో ప్రిన్స్ పాల్ స్వప్న,మండల సమైక్య కార్యాలయంలో ఏపిఎం రాములు జెండావిష్కరణ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు.

# తొర్రూరు వార్త

## ఘనంగా పంద్రాగస్టు వేడుకలు

నెల్లికుదురు ఆగస్టు15 ప్రభాతవార్త:



భారత స్వతంత్ర 80వ పంద్రాగస్టు వేడుకలు మండలంలో ఘనంగా జరిగాయి తహసిల్దార్ కార్యాలయంలో ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ నితీష్ అతిథిగా పాల్గొనగా తహసిల్దార్ చందా నరేష్ మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో సింగారపు కుమార్ పోలీస్ స్టేషన్లో ఎస్సై గంగారపు కరుణాకర్ ఎంఆర్సి లో ఎంఈఓ రాందాస్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ వీరస్వామి మోడల్ స్కూల్లో ప్రిన్సిపాల్ ఉపేందర్ రావు తో పాటు వివిధ గ్రామాలలో ఆయా గ్రామాల సర్పంచులు పలువురు అధికారులు, పలు ప్రైవేట్ రంగ సంస్థలు వ్యాపార సంస్థలలో జాతీయ జెండా ఆవిష్కరించి జాతీయ గీతాలపన చేశారు.

# కార్యకర్తలే కాంగ్రెస్ పార్టీకి కొండంత బలం

**- ఎంపీ బలరాం నాయక్, ఎమ్మెల్యే మురళి నాయక్**




**నెల్లికుదురు ఆగష్టు15 ప్రభాతవార్త:** కార్యకర్తలే కాంగ్రెస్ పార్టీకి క్షేత్రస్థాయిలో పనిచేస్తూ కొండంత బలంగా నిలుస్తున్నారని ఎంపీ బలరాం నాయక్ ఎమ్మెల్యే మురళి నాయక్ అన్నారు శనివారం మండల కేంద్రంలో నూతన కాంగ్రెస్ పార్టీ మండల కార్యాలయాన్ని జిల్లా పార్టీ అధ్యక్షురాలు భూక్య ఉమ మురళి నాయక్ మాజీ జిల్లా పార్టీ అధ్యక్షులు జన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి తో కలిసి ప్రారంభించిన అనంతరం నూతన మండల అధ్యక్షుడు ఎదల్ల యాదవ రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు గడిచిన అసెంబ్లీ పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ కార్యకర్తలు నిబద్ధతతో పనిచేసి పార్టీని అధికారంలోకి తీసుకువచ్చారని అవకాశం ఇచ్చిన కార్యకర్తల ప్రజల రుణం వారి కష్టసుఖాల్లో పాలుపంచుకొని తీర్చుకుంటామని అన్నారు సర్ ప్రక్రియలో అలసత్వం వహించకుండా ప్రజలకు అవగాహన కల్పించి పార్టీ ఓట్లను కాపాడుకోవాల్సిన బాధ్యత ఉందన్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం ప్రవేశపెడుతున్న అనేక సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీ పటిష్టతకు పాటుపడాలని సూచించారు ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ పులి వెంకన్న, వివిధ మండలాల పార్టీ అధ్యక్షులు బైరు అశోక్ గౌడ్, చిలువేరు సమ్మయ్య గౌడ్, జిల్లా కాంగ్రెస్ నాయకులు నాయిని సత్యపాల్ రెడ్డి, హెచ్ వెంకటేశ్వర్లు,కాసం రంజిత్ రెడ్డి, మాజీ మండల అధ్యక్షుడు గొల్లపల్లి ప్రభాకర్ గౌడ్,గుగులోతు బాలాజీ నాయక్,ఆకుతోట సతీష్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మద్దిరాజేష్,సర్పంచ్ లు,వీరన్న,మాదరి ప్రశాంత్,అశోక్, మమత, హేమలత,కరుణ, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు పలువురు మండల నాయకులు పాల్గొన్నారు.

## ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రోత్సాహకాలు

నెల్లికుదురు ఆగస్టు 15 ప్రభాతవార్త :



గత ఐదు దశాబ్దాల క్రితం పదో తరగతి స్థానిక ప్రభుత్వ హైస్కూల్లో(హెచ్ ఎస్ సి)పూర్తి చేసుకున్న పూర్వ విద్యార్థులు పాఠశాలలో నేడు విద్యాభ్యాసం చేస్తు పదవ తరగతి ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరుస్తున్న విద్యార్థులను ప్రోత్సహిస్తూ ప్రోత్సాహకాలు అందించారు ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా స్థానిక జిల్లా పరిషత్,ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదవ తరగతిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు నగదు బహుమతులు అందజేస్తున్నామని తెలిపారు. అందులో భాగంగానే శనివారం 80వ స్వాతంత్ర దినోత్సవ పురస్కరించుకొని ఆ పాఠశాలలో 196469 హెచ్ ఎస్ సి బ్యాచ్ కు చెందిన పూర్వ విద్యార్థులు ఎస్ ఆంజనేయులు,జి సోమయ్య,బి శేషావతారం,ఎల్ వీరారెడ్డి,జి ఉప్పలయ్య,అప్పన్న లు ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఇద్దరికీ ,జిల్లా పరిషత్ హైస్కూల్లో ఇద్దరికీ చొప్పున నగదు బహుమతి అందజేశారు.

# సామాజిక సేవలో బంజారా డెవలప్మెంట్ ట్రస్ట్

**- బీడీటి సెక్రెటరీ బిఆర్ఎస్ నాయక్**

నెల్లికుదురు ఆగస్టు15 ప్రభాతవార్త:



నాలుగు దశాబ్దాలుగా ప్రజా సేవే లక్ష్యంగా ఈ ప్రాంతంలో సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజల గుండెల్లో నిలిచిపోయేలాగా అనేక కార్యక్రమాలు నిర్వహించామని బంజారా డెవలప్మెంట్ ట్రస్ట్ సెక్రెటరీ బి.రామస్వామి నాయక్ తెలిపారు.శనివారం మండలంలోని హనుమాన్ నగర్(తారా సింగ్ బావి తండ) లో బంజారా బాప్టిస్ట్ ప్రాథమికోన్నత పాఠశాలలో 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. జాతీయ జెండా ఆవిష్కరించి గీతాలాపన చేశారు.ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. అనంతరం ట్రస్ట్ సెక్రెటరీ బిఆర్ఎస్ నాయక్ మాట్లాడుతూ బంజారా డెవలప్మెంట్ ట్రస్ట్ ద్వారా అనేక సామాజిక కార్యక్రమాలు ప్రధానంగా విద్య వైద్యం మహిళ అభ్యున్నతి కోసం ఎంతో పని చేశామని గుర్తు చేశారు. నిరుపేదలను ఆదుకునేందుకు ఎన్నో జీవనోపాధి కార్యక్రమాలు నిర్వహించమని తెలిపారు. అనేక పాఠశాలలను నెలకొల్పి పేద విద్యార్థులకు విద్యను అందే విధంగా కృషి చేస్తున్నట్టు వెల్లడించారు ట్రస్ట్ చైర్మన్ జెడ్.బావ్ సింగ్,ట్రస్ట్ మెంబర్ పాఠశాల కరస్పాండెంట్ గుగులోత్ మాల్సుర్ నాయక్ మాట్లాడుతూ బంజారా బాప్టిస్ట్ పాఠశాల ద్వారా ఎంతో మంది ఎంతోమంది ఉన్నత స్థానానికి చేరుకున్నారని, పాఠశాలను మరింత బలోపేతం చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ గుగులోతు అశోక్ నాయక్,ఉప సర్పంచ్ సునీత యాకు నాయక్, పాఠశాల హెచ్ఎం ఠాగూర్, ట్రస్ట్ ట్రెజరీ వి హనుమ,పాల్సు మూర్తి, సామ్యానాయక్, లాల్,జెన్ని,తండా పెద్దలు లింగ్యా నాయక్, హనుమ, వెంకన్న, జగన్, తారాచంద్, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# జాతీయ పతాకావిష్కరణలో సాంకేతిక లోపం...

- విప్పుకోని ముడి...!
- నిచ్చెనపై ఎక్కి సరిచేసిన ఆలయ సిబ్బంది..
- ఊపిరి పీల్చుకున్న అధికారులు...

**మహాదేవపూర్, ఆగస్టు 15, ప్రభాతవార్త:** స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా కాళేశ్వర ముక్తీశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమంలో స్వల్ప సాంకేతిక లోపం చోటుచేసుకుంది. ముందుగా నిర్ణయించిన ముహూర్తానికి ముఖ్య అతిథి తాడుని లాగినప్పటికీ, పైకి చుట్టిన జెండా ముడి విప్పుకోలేదు. ఎంత ప్రయత్నించినా జెండా విచ్చుకోకపోవడంతో అక్కడున్న అధికారులు, ప్రజాప్రతినిధులు ఒక్కసారిగా తీవ్ర ఆందోళనకు గురయ్యారు. సమయస్ఫూర్తితో వ్యవహరించిన ఆలయ సిబ్బంది వెంటనే ఓ పొడవాటి నిచ్చెనను తెప్పించి, స్తంభంపైకి ఎక్కి జెండా ముడిని సరిచేశారు. అనంతరం పతాకం నింగికెగిరి మువ్వన్నెల వెలుగులు చిమ్మడంతో కార్యక్రమం యథావిధిగా కొనసాగింది. దీంతో అక్కడున్న అధికారులు, ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. ఈ ఘటనపై విచారణ జరిపి, నిరక్ష ్యంగా వ్యవహరించిన వారిపై చర్యలు తీసుకుంటామని సంబంధిత అధికారులు తెలిపారు.




# గౌతమ్ మోడల్ స్కూల్లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవం...

**- క్రీడల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతుల ప్రదానం..**

మహాముత్తారం, ఆగస్టు 15, ప్రభాతవార్త:



మహాముత్తారం మండల కేంద్రంలోని గౌతమ్ మోడల్ స్కూల్లో శనివారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను నిర్వహించారు. పాఠశాల ప్రిన్సిపాల్ రాంచందర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. జాతీయ పతాకావిష్కరణ అనంతరం ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.. విద్యార్థులు స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్ఫూర్తిగా తీసుకుని, చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా నిర్వహించిన వివిధ క్రీడా పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. అనంతరం విద్యార్థులకు తీపి పదార్థాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడాలి

*గూడూరు, ఆగస్టు 15, ప్రభాతవార్త*

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడాలని ఎంసిపిఐయు రాష్ట్ర కార్యదర్శి గాదేగోని రవి అన్నారు. గూడూరులో శుక్రవారం నిర్వహించిన పార్టీ జిల్లా స్థాయి జనరల్ బాడీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కేంద్రంలో బిజెపి, రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు అమలు పరచడంలో



విఫలమైనారని మోడీ ప్రభుత్వం రైతాంగం పట్ల, నిరుద్యోగులు నీట్ విద్యార్థుల పట్ల నిరక్ష ్యంగా వ్యవహరిస్తూ కార్పోరేటు రంగాల అభివృద్ధి కోసం పాటుపడుతూ దేశంలోని కార్మిక, రైతు, పేద ప్రజల హక్కుల ను హరిస్తూ కొత్త కొత్త చట్టాలు తీసుకువచ్చి అనేక ప్రభుత్వ రంగ సంస్థలు, పరిశ్రమలు మూసివేస్తున్నారని విమర్శించారు. రాష్టంలో కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం గత ప్రభుత్వం పైన ఆరోపణలు చేస్తూ కాలాయాపన చేస్తూ ప్రజల సమస్యల ను పక్కదారి పట్టించడం తప్ప ఏది పూర్తిగా అమలు చేయలేదని విమర్శించారు. ఇందిరమ్మ ఇండ్లకు బిల్లులు ఇవ్వకపోవడంతో లబ్ధిదారులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. సమావేశానికి ముందు అమరవీరుల స్తూపం వద్ద ఎంసీపీఐయు పొలిట్ బ్యూరో సభ్యులు మోర్తాల చందర్ రావు జెండా ఆవిష్కరించారు. ఈ సమావేశంలో కేంద్ర కమిటీ సభ్యులు గోనె కుమారస్వామి, పానుగంటి నరసయ్య, జిల్లా కార్యదర్శి కంచ వెంకన్న, జిల్లా నాయకులు నూకల ఉపేందర్, మారం నరసింహారెడ్డి, లాలు, బందెల వీరస్వామి, బొల్లోజు రామ్మోహన చారి, ధారావత్ రమేష్, అరకాల స్వామి, కటకం బుచ్చిరామయ్య, ఈసం రామయ్య తోపాటు కొత్తగూడ, కే సముద్రం, గూడూరు ,ఇనుగుర్తి, తొర్రూరు ,గార్ల, మహబూబాద్ ,మండలాల పార్టీ ముఖ్యులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు టీ షర్ట్స్ పంపిణీ

*గూడూరు, ఆగస్టు 15, ప్రభాతవార్త*

మండలంలోని మచ్చర్ల శివారు బేతంచర్ల గిరిజన ప్రాథమిక పాఠశాల



విద్యార్థులకు హెచ్ఎం ముయ్యబోయిన వెంకన్న తన సొంత ఖర్చులతో ఖరీదు చేసిన టీ షర్ట్స్, లోయర్స్ ను టి డబ్ల్యూ డిడి గుగులోతు దేశిరాం చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ మేరకు శుక్రవారం పాఠశాల లో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న డిడి 26 మంది విద్యార్థులకు వాటిని అందజేశారు. ఈ సందర్భంగా హెచ్ఎం వెంకన్నను ఆయన అభినందించారు. పాఠశాలకు ప్రహరీ గోడ, డబుల్ డెస్క్ బెంచీలు అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సి ఆర్పి వాలు, ఎటిఎ జిల్లా అధ్యక్షులు పెనుక ప్రభాకర్, ఒలంపిక్ అసోసియేషన్ మండల అధ్యక్షులు రేగ పాపారావు, ఉపాధ్యాయుడు రేగ సాంబయ్య, అంగన్వాడి టీచర్ తిరుపతమ్మ ఆయా కొట్టెం పూలమ్మ పాల్గొన్నారు.

## అక్రమంగా నిలువ చేసిన కలప పట్టివేత

*గూడూరు, ఆగస్టు 15, ప్రభాతవార్త*

మండలంలోని ఎర్రకుంటతండా శివారు సురేష్ నగర్ గ్రామంలో అక్రమంగా నిలువచేసిన టేకు దుంగలను స్వాధీన పరుచుకున్నట్లు గూడూరు ఎఫ్ఆర్ఓ ప్రసాదరావు తెలిపారు. టేకు కలపను అక్రమంగా నిలువ చేసినట్లు అందిన సమాచారం మేరకు మహబూబాబాద్ ఎఫ్డిఓ వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో పోలీసుల సహకారంతో గ్రామంలో దాడులు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా రూ. లక్ష విలువ చేసే ఇరవై టేకు దుంగలు పట్టుకొని గూడూరు అటవీ కార్యాలయానికి తరలించినట్లు తెలిపారు. ఈ దాడుల్లో గూడూరు, మహబూబాబాద్, బయ్యారం రేంజ్ ల ఎఫ్ఆర్ఓ లు, డిఆర్ఓ లు, ఎఫ్ఎస్ఓ లు, ఎఫ్ బి ఓ లు పాల్గొనట్లు తెలిపారు.

## అడవి పందిని వేటాడిన వ్యక్తికి రిమాండ్

*గూడూరు, ఆగస్టు 15, ప్రభాతవార్త*

అడవి పందిని ఉచ్చులతో వేటాడి చంపి దాని మాంసం విక్రయించే ప్రయత్నం చేసిన వ్యక్తిని అరెస్టు చేసి కోర్టులో హాజరుపరచిన్నట్లు గూడూరు ఎఫ్ ఆర్ ఓ ప్రసాదరావు తెలిపారు. మండలంలోని ఆదివారం పేట గ్రామానికి చెందిన భూక్య ఈర్యా అనే వ్యక్తి చిన్న ఎల్లాపురం గ్రామం పక్కన తన తోట వద్ద ఉచ్చులు పెట్టి అడవిపందిని వేటాడి చంపి దాని మాంసాన్ని విక్రయిస్తున్నట్లు అందిన సమాచారం మేరకు దాడి చేసి పట్టుకోవడం జరిగిందని, దీనిపై కేసు నమోదు చేసి అతనిని శుక్రవారం కోర్టులో హాజరుపరచగా కోర్టు 14 రోజుల రిమాండ్ విధించిందని ఎఫ్ఆర్ఓ తెలిపారు.

## ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

*గూడూరు, ఆగస్టు 15, ప్రభాతవార్త*

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శనివారం గూడూరు మండలంలో ఘనంగా జరుపుకున్నారు. ప్రభుత్వ, ప్రైవేటు విద్య సంస్థలు, కార్యాలయాల



ప్రాంగణాలు, ప్రధాన స్థలాలలో జాతీయ జెండాలను ఎగురవేసి ర్యాలీలు నిర్వహించారు. తహసిల్ కార్యాలయంలో తహసిల్దార్ నాగభవాని, గ్రామపంచాయతీలో సర్పంచ్ సునీత కొమ్మాలునాయక్, పిఏసిఎస్ లో చైర్మన్ చల్ల లింగారెడ్డి, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో సత్యనారాయణ, పోలీస్ స్టేషన్ లో సిఐ వినయ్ కుమార్, వ్యవసాయ కార్యాలయం వద్ద ఏవో మాలిక్, అటవీ కార్యాలయం వద్ద ఎఫ్ఆర్ఓ ప్రసాదరావులు జాతీయ జెండాలను ఎగురవేశారు.

## పోలీసుల ఆధ్వర్యంలో భారీ తిరంగా ర్యాలీ

*గూడూరు, ఆగస్టు 15, ప్రభాతవార్త*

భారత స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం గూడూరు పోలీసుల ఆధ్వర్యంలో పట్టణంలో జాతీయ సమైక్యత ర్యాలీ



నిర్వహించారు. సుమారు 500 మీటర్ల నిడివి గల జాతీయ పతాకంతో నిర్వహించిన ఈ భారీ ర్యాలీని సీఐ వినయ్ కుమార్ పోలీస్ స్టేషన్ నుండి ప్రారంభించారు. పట్టణ ప్రధాన వీధుల్లో ఈ ర్యాలీ నిర్వహించిన అనంతరం బస్టాండ్ సెంటర్లో ఏర్పాటు చేసిన సమావేశంలో పోలీసు అధికారులు ఇతర శాఖల అధికారులు ప్రసంగించారు. ఈ సమైక్యత ర్యాలీలో సర్పంచులు, అధికారులు, రాజకీయ పార్టీల నాయకులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. భారీ జాతీయ పతాకంతో కొనసాగిన ఈ ర్యాలీ పట్టణవాసులను ఆకట్టుకుంది.

## బస్సు స్టేషన్ కు గోడ గడియారం అందజేత

*గూడూరు, ఆగస్టు 15, ప్రభాతవార్త*

ప్రయాణికుల సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకొని గూడూరు ఆర్టిసి బస్సు స్టేషన్ కు స్థానిక కేశవ కిరాణం వ్యాపారి చిదురాల వెంకటేశ్వర్లు గోడ గడియారం బహుకరించారు. ఈ మేరకు బస్ స్టేషన్ కంట్రోలర్ శనిగరపు సంపత్ కు గడియారాన్ని అందజేయగా దానిని గోడకు అమర్చారు. ఇప్పుడిప్పుడే అభివృద్ధి చెందుతున్న గూడూరు బస్టాండ్ లో కంట్రోలర్ గా విధులు నిర్వహిస్తున్న సంపత్ ప్రయాణికుల సౌకర్యాల దిశగా దృష్టి సారిస్తున్నారు. ఇందుకు పలువురి సహకారం తీసుకుంటున్నారు.







## గంగారంలో ఘనంగా స్వతంత్ర దినోత్సవం వేడుకలు

*గంగారం ఆగస్టు 15, ప్రభాతవార్త*



గంగారం మండలంలో పలు ప్రభుత్వ కార్యాలయాలు ప్రభుత్వ పాఠశాలలో వివిధ పార్టీ కార్యాలయంలో శనివారం 80 వ స్వతంత్ర దినోత్సవం వేడుకలను మండలంలో ఘనంగా జరుపు కున్నారు తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ బాలకిషన్ ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో వైష్ణవి పోలీస్ స్టేషన్లో ఎస్సై కోటేశ్వరరావు అటవీశాఖ కార్యాలయంలో వంశీకృష్ణ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అధ్యక్షురాలు వీరభద్ర బీఆర్ఎస్ కార్యాలయంలో అధ్యక్షులు ఈర్ప సూరయ్య జెండా ఆవిష్కరణ చేశారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మాజీ ప్రజాప్రతినిధులు అధికారులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా స్వాతంత్ర దినోత్సవం

*కొత్తగూడ ఆగస్టు 15 ప్రభాతవార్త*

80 వ స్వాతంత్ర దినోత్సవాన్ని శనివారం మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో, పాఠశాలల్లో, పార్టీ కార్యాలయాలవద్ద, ప్రైవేట్ కార్మిక సంఘాలు జాతీయ జెండాన్ని ఎగురవేసి ముందుగా వందేమాతరం



పాడి ఆ తర్వా!!!తజాతీయ గీతం గేయంతో ఘనంగా నిర్వహించారు. ముందుగా తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ రాజు, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో అనురాధ, అటవీశాఖ కార్యాలయంలో ఎఫ్ ఆర్ వో వంశీ కృష్ణ , ఏ టి డబ్ల్యూ ఓ కార్యలయం వద్ద డిడి దేశి రామ్ నాయక్, విద్యుత్ కార్యాలయం వద్ద ఏఈ సురేష్, మండల విద్యా వనరుల కార్యాలయం వద్ద, ఎంఈఓజి. లక్షీ ్మనారాయణ, గిరిజన బాలుర స్పోర్ట్స్ పాఠశాలలో హెచ్ఎం సారయ్య, గిరిజన బాలికల ఉన్నత పాఠశాలలో!!!హెచ్ఎం బంగారి ఆదిలక్షి ్మ, ఎంపీ యుపిఎస్ పాఠశాలలో జి. లలిత, గిరిజన బాలికల వసతి గృహంలో వార్డెన్ అనూష, గిరిజన బాలుర ఆశ్రమ ఉన్నత పాఠశాల కామారంలో!!!హెచ్ఎం వెంకటేశ్వర్లు, కొత్తగూ!!!!డగ్రామపంచాయతీలో సర్పంచ్ మల్లెల భాగ్యమ్మ, కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బానోతు రూప్ సింగ్, జవహర్ లాల్నెహ్రూ యువజన సంఘం అధ్యక్షులు మల్లెల రణధీర్, బియ్యాల జనార్ధన్ విగ్రహం వద్ద బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కొమ్మనబోయిన వేణు, ముసలమ్మ ఆటో యూనియన్ సంఘం అధ్యక్షులు ఎండి అప్సర్ జాతీయ జెండాలను ఎగురవేశారు.

## ఉప్పరపల్లిలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

*కేసముద్రం ఆగస్టు 15 ప్రభాతవార్త*

మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలోని లాల్ బహదూర్ స్కూల్లో శనివారం 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ జోగు డాంగయ్య జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి స్వాతంత్ర్య సమరయోధులకు నివాళులర్పించారు. దేశ స్వాతంత్రం కోసం మహనీయులు, జాతీయ నాయకులు చేసిన త్యాగాలు, పోరాటాల గురించి విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా



విద్యార్థులు ప్రదర్శించిన దేశభక్తి గీతాలు, నృత్యాలు, ఇతర సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

-జెండా ఆవిష్కరించిన ప్రభుత్వ విప్ రామచంద్రునాయక్
-అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు



**మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త:**
భారత 80వ స్వతంత్ర్య దినోత్సవ వేడుకలను శనివారం మహబూబాబాద్‌లో ఘనంగా నిర్వహించారు. జిల్లాకేంద్రంలోని ఎన్.టి.ఆర్ స్టేడియంలో జరిగిన వేడుకల్లో ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే జాటోతు రామంచంద్రునాయక్ ముఖ్య అతిధిగా హాజరై జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గౌరవ వందనం స్వీకరించి మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ వారి ఆశయాలకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమం, అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇస్తుందన్నారు. ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీల హామిల్లో భాగంగా జిల్లాకు 10651 ఇళ్ల కేటాయించడం జరిగిందని అందులో భాగంగా 3685ఇళ్ల లక్ష్యాన్ని వందశాతం పూర్తి చేసి రాష్ట్రంలో నాల్గవ స్థానంలో ఉన్నామన్నారు. భూభారతి చట్టం 2025లో భాగంగా జిల్లాలోని నారాయణపురం గ్రామంలో రీ సర్వే విజయవంతంగా పూర్తి అయిందన్నారు. అదేవిధంగా జిల్లాలో 21ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, 173హెల్త్ సబ్ సెంటర్లు, ఒక పట్టణ ఆరోగ్య కేంద్రం, ఒక బస్తీదవాఖాన, రెండు కమ్యూనిటి సెంటర్లు, ఒక టీచింగ్ ఆసుపత్రి, ఒక నర్సింగ్ కళాశాల ద్వారా ఆరోగ్య సేవలు ప్రజలకు అందించడం జరుగుతుందన్నారు. జిల్లాలో సర్ ప్రక్రియ, డిజిటలైజేషన్ ప్రక్రియ వందశాతం పూర్తిచేసి డ్రాఫ్ట్ రోల్ ప్రచురించడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. 2025-26 సంవత్సరంలో కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాల కింద 3223మంది లబ్ధిదారులకు 92.6లక్షలు అందజేయడం జరిగిందని, 2026-27లో 557 మంది లబ్ధిదారులకు 53.42కోట్లు పంపిణీ చేయడం జరిగిందన్నారు. వివిధ ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాల్స్, అభివృద్ధి కార్యక్రమాల ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయని, వ్యవసాయ, పంచాయతీరాజ్, వైద్య ఆరోగ్య, మత్స్య, గృహ నిర్మాణ, విద్య, రెవెన్యూ, పశుసంవర్ధక శాఖలు తమ శాఖల ద్వారా అమలు చేస్తున్న కార్యక్రమాలను, ప్రదర్శనల ద్వారా వివరించాయి.అదేవిధంగా కె.జి.బి.వి కేసముద్రం, టి.జి.ఎస్.ఆర్.ఎస్, కె.జి.బి.వి చిన్నగూడూరు, ఆనంతారం మోడల్ స్కూల్, జె.డ్పి.హెచ్.ఎస్ గర్ల్స్, ట్రైబల్ వెల్ఫేర్ ఆశ్రమ పాఠశాల ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు నిర్వహించిన దేశభక్తి, సాంస్కృతిక కార్యక్రమాలు వేడుకలకు మరింత శోభను తీసుకొచ్చి, ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. అనంతరం విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన అధికారులు, ఉద్యోగులకు విప్ రాంచంద్రునాయక్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు, ప్రదానం చేశారు. అంతకుముందు జిల్లా పరిషత్ కార్యాలయంలో 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా ప్రత్యేక అధికారి, జిల్లా కలెక్టర్ డాక్టర్ స్నేహ శబరిష్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ శబరీష్, జిల్లా అధనపు కలెక్టర్లు, జిల్లా పరిషత్ సీఈఓ, వివిధ శాఖల అధికారులు, జెడ్పీ సిబ్బంది పాల్గొని జాతీయ గీతాన్ని ఆలపించారు. భారత స్వాతంత్ర పోరాట త్యాగాలను స్మరించుకుంటూ ప్రజలకు మరియు ఉద్యోగులకు ఈ సందర్భంగా స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

# కేయూ సైన్స్‌విభాగాల డీన్‌గా ఆచార్య బి.వెంకట్రామరెడ్డి



**ఎడ్యుకేషన్ కేయూ, ఆగస్టు 15 ప్రభాతవార్త :**
కాకతీయ విశ్వవిద్యాలయ సైన్స్ విభాగాల డీన్‌గా ఆచార్య బి.వెంకట్రామరెడ్డిని రెండేళ్ల కాలానికి నియమిస్తూ వైస్ ఛాన్సలర్ ఆచార్య కె. ప్రతాప్‌రెడ్డి ఆదేశాలమేరకు రిజిస్ట్రార్ ఆచార్య వి.రామచంద్రం ఉత్తర్వులు జారీచేశారు. ఆచార్య వెంకట్రామరెడ్డి ప్రస్తుత డీన్ ఆచార్య జి.హనుమంత్ నుంచి బాధ్యతలు స్వీకరించనున్నారు. ఆచార్య బి.వెంకట్రామరెడ్డి గతంలో కాకతీయ విశ్వవిద్యాలయ గోదావరిఖని పీజీ సెంటర్ ప్రిన్సిపాల్, హాస్టల్ డైరెక్టర్, భౌతికశాస్త్ర విభాగాధిపతి, పాఠ్యప్రణాళికల బోర్డు చైర్మన్, అదనపు పరీక్షల నియంత్రణాధికారి, పరీక్షల నియంత్రణాధికారి, రిజిస్ట్రార్, తెలంగాణ రాష్ట్ర ఎడ్‌సెట్ కన్వీనర్ వంటి కీలక బాధ్యతలు నిర్వహించారు. ప్రస్తుతం ఆఫీసర్ ఆన్ స్పెషల్ డ్యూటీ (ఓఎస్‌డీ)గా సేవలందిస్తున్నారు. మూడు దశాబ్దాలకుపైగా బోధన, పరిశోధన, పరిపాలనరంగాల్లో విశేష అనుభవం కలిగిన ఆచార్య బి.వెంకట్రామరెడ్డికి నూతన బాధ్యతలు అప్పగించడంపై విశ్వవిద్యాలయ అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు అభినందనలు తెలిపారు.

# రాష్ట్రవ్యాప్తంగా 1.05 కోట్ల కుటుంబాలకు స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణి

-డోర్నకల్ శాసనసభ్యులు,ప్రభుత్వ విప్ రాంచంద్రునాయక్



**మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త:**
రాష్ట్రవ్యాప్తంగా 1.5కోట్ల కుటుంబాలకు స్మార్ట్ రేషన్‌కార్డులు పంపిణీ చేయడం జరిగిందని ప్రభుత్వ విప్ రామచంద్రునాయక్ తెలిపారు. శనివారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయ ఆవరణలో పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె. అనిల్ కుమార్, ఇంచార్జి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పురుషోత్తం లతో కలసి ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రాంచంద్రునాయక్ లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడుతూ ప్రతి కుటుంబానికి 6 కిలోల బియ్యం పొందే సౌకర్యంతో పాటు, క్యూఆర్ కోడ్ ద్వారా స్మార్ట్ రేషన్ కార్డుకు భద్రత కల్పించామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 1.05 కోట్ల కుటుంబాలకు సుమారు రూ. కోటి 87 లక్షల స్మార్ట్ రేషన్ కార్డులు అందించేందుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని, తద్వారా సుమారు 3.43 కోట్ల మంది ప్రయోజనం పొందనున్నారని అన్నారు. పుట్టిన పిల్లల నమోదు, కొత్త రేషన్ కార్డులు, పెన్షన్ల కోసం దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించామని, ఈ ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని చెప్పారు. స్మార్ట్ రేషన్ కార్డుతో సంక్షేమ సేవలు అందించుట, ప్రతి చివరి గడపకు పథకాల ఫలితాలను చేరవేయుట, ఆరు కిలోల బియ్యం సరఫరా, కోడ్ ద్వారా రేషన్ పరిమాణాన్ని పరిశీలించడం, ఆరోగ్య పథకాలు, విద్యా ఫీజు రాయితీలు, ఇతర ప్రయోజనాలకు కార్డు ఎంతోగానో ఉపయోగపడుతుందన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీకి ప్రభుత్వం శ్రీకారం చుట్టడం సంతోషకరమన్నారు. ఆధార్ కార్డు తరహాలో స్మార్ట్ రేషన్ కార్డు కూడా రాష్ట్ర ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు పొందేందుకు ఉపయోగపడుతుందని తెలిపారు.స్మార్ట్ రేషన్ కార్డులో 11 ప్రత్యేక ఫీచర్లు ఉంటాయని, క్యూఆర్ కోడ్ వంటి భద్రతా అంశాలతో కార్డును నకిలీ చేయడం అత్యంత కష్టతరమని అన్నారు. జిల్లాలో మంజూరైన 2,78,379 స్మార్ట్ రేషన్ కార్డులను మండల స్థాయి అధికారులు, శాసనసభ్యుల ద్వారా 15 రోజుల్లో లబ్ధిదారులకు పంపిణీ చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ జ్యోతి, జిల్లా అధికారులు మధుసూధనరాజు,రమేష్,రేషన్ కార్డు లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

# యాదవ మహాసభ హనుమకొండ జిల్లా నూతన అధ్యక్షునిగా ముగల కుమార్ యాదవ్





**ఆగస్టు 15, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :**
హనుమకొండ జిల్లా యాదవ మహాసభ అధ్యక్షునిగా ముగల కుమార్ యాదవ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శనివారం అఖిలభారత యాదవ మహాసభ ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జ్ గిరబోయిన రాజేష్ యాదవ్ అధ్యక్షతన హనుమకొండ జిల్లా ఎన్నికలు జరిగాయి. అందులో ముగ్గురు పోటీ పడగా ముగల కుమార్ యాదవ్ ( ఫైన్ విద్యాసంస్థల అధినేత ) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లాలోని 14 మండలాల యాదవులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా అధ్యక్షులు సిద్ధిరాజు యాదవ్, వరంగల్ జిల్లా అధ్యక్షులు బొల్ల కిషోర్ బోయిన యాదవ్, వర్కింగ్ ప్రెసిడెంట్ దూడయ్య యాదవ్ మరియు వరంగల్ వర్కింగ్ ప్రెసిడెంట్ దొంగల చెన్నమల్లు యాదవ్, వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి మూగబోయిన సమ్మయ్య యాదవ్, కార్పొరేటర్లు జక్కుల రవీందర్ యాదవ్, జక్కుల శ్రీనివాస్, మామిండ్ల రాజు యాదవ్, హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి ( మాజీ )బంక సంపత్ యాదవ్, ఎల్లావుల కుమార్ యాదవ్, రాజేందర్ యాదవ్, బొజ్జ రవీందర్ యాదవ్, బొజ్జ సమ్మయ్య యాదవ్ మరియు 14 మండలాల సర్పంచులు, ఎంపీటీసీలు, ఎంపీపీలు, జడ్పిటిసిలు మండల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన ముగల కుమార్ యాదవ్ మాట్లాడుతూ హనుమకొండ జిల్లాకు యాదవ్ మహాసభకు రెండు ఎకరాల స్థలం కేటాయించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# ఇసుక లారీ ఢీకొని ఇద్దరి మృతి





**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో, ప్రభాతవార్త**
80వ స్వాతంత్ర్య దినోత్సవ వేళ ములుగు జిల్లా తాడ్వాయి మండల పరిధిలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఇసుక లారీ ఢీకొన్న ఘటనలో కారులో ప్రయాణిస్తున్న ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందారు. వరంగల్ జిల్లా డీఎంవో, ఆత్మకూరు ఇన్‌చార్జి మార్కెట్ కార్యదర్శిగా పనిచేస్తున్న కలకోట్ల సురేఖ శనివారం ఉదయం 8 గంటలకు ఆత్మకూరు మార్కెట్‌లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం బంధువుల ఇంట్లో జరిగే శుభకార్యానికి హాజరయ్యేందుకు సమీప బంధువు చింత విజయబాబుతో కలిసి కారులో మణుగూరుకు బయలుదేరారు. సుమారు 10:30 గంటల సమయంలో పసర-తాడ్వాయి మార్గంలోని కొండపర్తి సమీపంలోకి చేరుకోగానే ఎదురుగా వస్తున్న ఇసుక లారీ డ్రైవర్ అతివేగంగా, అజాగ్రత్తగా వాహనం నడుపుతూ కారును ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న కలకోట్ల సురేఖ, చింత విజయబాబు తీవ్రంగా గాయపడి సంఘటనా స్థలంలోనే మృతి చెందారు. మృతురాలు కలకోట్ల సురేఖ సోదరి కలకోట్ల హారిక ఇచ్చిన ఫిర్యాదు మేరకు తాడ్వాయి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# ఘనంగా 80వ స్వాతంత్ర్య వేడుకలు

## దేశభక్తి నినాదాలతో, మార్మోగిన ప్రధాన పసర చౌరస్తా





**గోవిందరావుపేట ప్రభాతవార్త** పసర ఆగస్టు 15వ తేదీన 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా, 163 వ జాతీయ రహదారి పసర చౌరస్తాలో జాతీయ భావోద్వేగంతో ఉప్పొంగింది. సెయింట్ మేరీస్ హైస్కూల్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన వేడుకలు అత్యంత ఘనంగా జరిగాయి.పాఠశాలకు చెందిన సుమారు 800 మంది విద్యార్థులు ఉపాధ్యాయులు, సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. వేడుకల్లో ప్రధాన ఆకర్షణగా 500 అడుగుల పొడవైన భారీ త్రివర్ణ పతాకం నిలిచింది. సెయింట్ మేరీస్ హై స్కూల్ నుండి ఆవరణంలో ప్రారంభమై పసర ప్రధాన చౌరస్తా నుంచి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం క్రాస్ ర్యాలీ ప్రధాన వీధుల గుండా ఉత్సాహంగా సాగింది. విద్యార్థులు భారీ జాతీయ పతాకాన్ని చేతబూని "భారత్ మాతా కీ జై", "వందేమాతరం" నినాదాలు చేస్తూ ,ముందుకు కదిలారు. జాతీయ గీతాలు, దేశభక్తి గీతాలు, సాంస్కృతిక ప్రదర్శనలతో ర్యాలీ ఆద్యంతం ఆకట్టుకుంది.రెపరెపలాడుతున్న త్రివర్ణ పతాకంతో పసర వీధులు జాతీయ స్ఫూర్తితో కళకళలాడాయి. సమరయోధుల త్యాగాలను స్మరించుకుందాం: ఎస్ఐ తాజుద్దీన్ కార్యక్రమానికి పస్రా పోలీస్ ఎస్ఐ తాజుద్దీన్ ముఖ్య అతిథిగా హాజరై జాతీయ జెండా ర్యాలీని ప్రారంభించి మాట్లాడుతూ... "దేశ స్వాతంత్రం కోసం ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడిన ,స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలి. దేశ ఐక్యత, సమగ్రతను కాపాడుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత. భిన్నత్వంలో ఏకత్వమే భారతదేశ బలం" అని పేర్కొన్నారు.విభిన్న సంస్కృతులు, సంప్రదాయాలు, భాషలను గౌరవిస్తూ యువత దేశాభివృద్ధిలో క్రియాశీలక పాత్ర పోషించాలని ఆయన యువతకు సూచించారు.విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు పసర ప్రధాన చౌరస్తాలో జరిగిన సభలో విద్యార్థులు దేశభక్తి గీతాలు ఆలపించారు. స్వాతంత్ర్య సమరయోధుల గొప్పతనాన్ని వివరిస్తూ ప్రసంగాలు చేశారు. దేశ ఐక్యత, జాతీయ సమగ్రతపై అవగాహన కల్పించారు. విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి.దేశ సేవే లక్ష్యంగా ఎదగాలి: స్టీఫెన్ రెడ్డి సెయింట్ మేరీస్ హైస్కూల్ కరస్పాండెంట్ స్టీఫెన్ రెడ్డి మాట్లాడుతూ, విద్యార్థులకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. "దేశభక్తి, క్రమశిక్షణ, విద్య, సేవా భావాన్ని అలవర్చుకుని ఉన్నత లక్ష్యాలను సాధించాలి. భవిష్యత్తులో దేశ అభివృద్ధికి విద్యార్థులు తమ వంతు సేవ చేయాలి" అని ఆకాంక్షించారు.కార్యక్రమంలో జర్నలిస్టులు, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. 500 అడుగుల త్రివర్ణ పతాకం, వందలాది మంది విద్యార్థుల క్రమశిక్షణతో సాగిన ర్యాలీ పస్రాలో స్వాతంత్ర్య స్ఫూర్తిని చాటిచెప్పింది.

## మండలంలో మురిసిన మువ్వన్నెల జెండా

### ఘనంగా 80 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

### ప్రభుత్వ కార్యాలయాల్లో జెండావిష్కరించిన అధికారులు




**వెంకటాపూర్ (రామప్ప),::** 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు వెంకటాపూర్ మండలంలో శనివారం ఘనంగా జరిగాయి. మండలంలోని గ్రామ పంచాయతీల వద్ద ఆయా గ్రామాల సర్పంచులు జెండా ఎగురవేశారు. అదేవిధంగా మండలం లోని ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలల్లో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు జెండాను ఎగురవేశారు. అంతేకాకుండా మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో తాహసిల్దార్ గిరిబాబు, మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో రాజు, పోలీస్ స్టేషన్లో ఎస్సై చల్లా రాజు, ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్ చీర్ల శ్రీకాంత్, విద్యుత్ సబ్ స్టేషన్ లో ఏఈ రమేష్ గౌడ్ లు జెండాలను ఎగురవేసి వేడుకలను నిర్వహించారు. అలాగే మండలంలోని పాలంపేట గ్రామంలో గల జర్నలిస్ట్ కాలనీలో రామప్ప జర్నలిస్టు సొసైటీ నూతన అధ్యక్షుడు ఒద్దుల మురళీ జెండాను ఎగరవేసి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు మిఠాయిలు, పెన్నులు, పుస్తకాలు పంపిణీ చేశారు. వెంకటాపూర్ మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ మామిడిశెట్టి సుగుణ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలు అంబరాన్ని అంటాయి. ఈ వేడుకల్లో మండలంలోని జర్నలిస్టులు, ఆయా గ్రామాల సర్పంచులు, అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మంత్రి సీతక్క చేతుల మీదుగా ఉత్తమ అంగన్వాడీ టీచర్ గా ప్రశంసా పత్రం అందుకున్న గార దేవి



**ప్రభాతవార్త ఏటూరు నాగారం ఆగస్టు 15:** మండలం లోని కోయగూడ గ్రామ పంచాయతీ పరిధిలోని రాంనగర్ అంగన్వాడీ సెంటర్ 1 టీచర్ గార దేవి ఉత్తమ అంగన్వాడి టీచర్ గా ఎంపికైనారు. స్వాతంత్ర దినోత్సవం సందర్భం గా శనివారం ములుగు జిల్లా కేంద్రంలో నిర్వహించినటువంటి స్వాతంత్ర వేడుకల్లో రాష్ట్ర పంచాయతి రాజ్ ,గ్రామీణ అభివృద్ధి మహిళ స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) చేతుల మీదుగా ఉత్తమ అంగన్వాడీ టీచర్ ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు . ఈ సందర్భంగా పలువురు గార దేవిని అభినందించారు.

## ఉత్తమ పురస్కారాలు అందుకున్న మండల అధికారులు

**వెంకటాపూర్ (రామప్ప ) ప్రభాతవార్త ::** 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని పురస్కరించుకొని ములుగు జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వెంకటాపూర్ మండలంలోని వివిధ శాఖలకు చెందిన ఉద్యోగులకు మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ అవార్డులు అందుకున్నారు. తహసిల్దార్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్గా విధులు నిర్వహిస్తున్న రవీందర్ తో పాటు ఓ ఎస్ అబ్దుల్ రహీమ్ లు తమ ఉద్యోగులుగా అవార్డు దక్కించుకున్నారు. అదేవిధంగా మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో కార్యాలయంలో కంప్యూటర్ ఆపరేటర్ గా విధులు నిర్వహిస్తున్న దశరథ్, ఈసీ సురేష్ లు అవార్డు అందుకున్నారు. అంతేకాకుండా మైనార్టీ కాలేజీ ప్రిన్సిపల్ వందన సైతం మంత్రి సీతక్క చేతుల మీదుగా ఉత్తమ ప్రిన్సిపాల్ గా అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా ఉత్తమ అవార్డు అందుకున్న అధికారులకు, ఉద్యోగులకు మండల ప్రజలు అభినందనలు తెలియజేశారు.



## మండలంలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు





**గోవిందరావుపేట ప్రభాతవార్త ఆగస్టు 15:**

గోవిందరావుపేట మండల వ్యాప్తంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శనివారం దేశభక్తి, ఉత్సాహభరిత వాతావరణంలో ఘనంగా నిర్వహించారు. మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది జాతీయ జెండాలను ఆవిష్కరించి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో సర్పంచ్లు, పంచాయతీ సిబ్బంది, ప్రజాప్రతినిధులు వేడుకలను నిర్వహించారు.అదేవిధంగా వివిధ రాజకీయ పార్టీల కార్యాలయాల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలు జాతీయ జెండాలను ఎగురవేసి స్వాతంత్ర్య సమరయోధులకు ఘన నివాళులు అర్పించారు. స్వాతంత్రం సాధించేందుకు మహనీయులు చేసిన త్యాగాలను స్మరించుకుంటూ దేశ స్వాతంత్ర్య ప్రాధాన్యత, ప్రజాస్వామ్య విలువలు, పౌరుల బాధ్యతలపై ప్రసంగించారు. మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లోనూ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఉత్సాహంగా జరిగాయి. విద్యార్థులు దేశభక్తి గీతాలు, సాంస్కృతిక కార్యక్రమాలు, ప్రసంగాలతో ఆకట్టుకున్నారు. ఉపాధ్యాయులు స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను, దేశభక్తి ప్రాముఖ్యతను విద్యార్థు లకు వివరించారు.వేడుకల అనంతరం విద్యార్థులు, ఉపాధ్యాయులు, ప్రభుత్వ ఉద్యోగులు, రాజకీయ నాయకులు, కార్యకర్తలు మరియు ప్రజలకు స్వీట్లు పంపిణీ చేశారు.మండల వ్యాప్తంగా జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు దేశభక్తి, జాతీయ సమైక్యతను చాటుతూ ఉత్సాహభరితంగా ముగిశాయి. దేశ ఐక్యత, సమగ్రత, అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని పలువురు పిలుపునిచ్చారు.

## యువతకు బాధ్యతలు అప్పగించిన దేపాక కృష్ణ

### ఘన సత్కారం"23 ఏళ్ల సుదీర్ఘ సేవలకు వీడ్కోలు.

### అంబేద్కర్ గ్రామ కమిటీ నూతన అధ్యక్షుడిగా మడిపల్లి శ్యాంబాబు

**గోవిందరావుపేట ప్రభాతవార్త** పసర:అంబేద్కర్ ఆశయాల సాధన కోసం గత 23 సంవత్సరాలుగా అవిశ్రాంతంగా పనిచేసిన దేపాక కృష్ణ గ్రామ అంబేద్కర్ కమిటీ అధ్యక్ష పదవికి స్వచ్ఛందంగా రాజీనామా చేశారు. "యువత చేతుల్లోకి కమిటీ బాధ్యతలు వెళ్లాలి" అనే ఆలోచనతో ఆయన ఈ నిర్ణయం తీసుకున్నారు.శనివారం గ్రామ అంబేద్కర్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో మాజీ అధ్యక్షుడు దేపాక కృష్ణను కమిటీ సభ్యులు శాలువా, జ్ఞాపికతో ఘనంగా సత్కరించారు.

అదే కార్యక్రమంలో నూతన అధ్యక్షుడిగా మడిపల్లి శ్యాంబాబు బాధ్యతలు స్వీకరించారు.దేపాక కృష్ణ మాట్లాడుతూ,23 ఏళ్లుగా మీరు నాపై ఉంచిన ప్రేమ, ఆదరాభిమానాలకు రుణపడి ఉంటాను. అంబేద్కర్ గారి సిద్ధాంతాలను ప్రతి ఇంటికి తీసుకెళ్లడానికి మనమంతా కృషి చేశాం. ఇప్పుడు యువతరం ముందుకు రావాల్సిన సమయం ఆసన్నమైంది. నూతన అధ్యక్షుడు శ్యాంబాబు నాయకత్వంలో కమిటీ మరింత బలంగా పనిచేస్తుందని నమ్ముతున్నాను. నేను ఎప్పుడూ కమిటీకి అండగా ఉంటాను" అని అన్నారు.నూతన అధ్యక్షుడు మడిపల్లి శ్యాంబాబు మాట్లాడుతూ,ఇంతటి బాధ్యతను అప్పగించినందుకు అందరికీ ధన్యవాదాలు. దేపాక కృష్ణ సేవలే మాకు స్ఫూర్తి. యువతను కమిటీలో భాగస్వాములను చేసి, అంబేద్కర్ ఆలోచనలు, రాజ్యాంగ విలువలను ప్రతి గడపకు చేర్చుతాం. విద్య, ఉపాధి, సామాజిక సమస్యలపై ప్రత్యేకంగా దృష్టి సారిస్తాం" అని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. నాయకత్వ మార్పును గ్రామస్థులు హర్షించారు. అనుభవానికి, యువత ఉత్సాహానికి జోడింపుగా ఈ మార్పు గ్రామంలో మంచి మార్పు తెస్తుందని అందరూ ఆకాంక్షించారు.



# జాతీయోద్యమ స్ఫూర్తితో హక్కుల కోసం పోరాడుదాం

ప్రభుత్వ మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్

ఆగస్టు 15, ప్రభాతవార్త, హనుమకొండ టౌన్

:జాతీయ ఉద్యమ స్ఫూర్తితో హక్కుల కోసం పోరాడుదాం అని ప్రభుత్వ మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. బాలసముద్రంలోని భారత రాష్ట్ర సమితి పార్టీ హనుమకొండ జిల్లా కార్యాలయం నందు శనివారం రోజున 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి ఘనంగా నిర్వహించారు. మొదట భారతమాత, మహాత్మా గాంధీజీ, డా.బీఆర్ అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేశారు. తెలంగాణ తల్లి విగ్రహానికి పూల మాలలు వేశారు. అనంతరం జాతీయ జెండాను దాస్యం వినయ్ భాస్కర్ ఎగరవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... దేశ స్వాతంత్ర్య కోసం అసువుబాసిన స్వతంత్ర సమరయోధులందరకీ ధన్యవాదాలు, వారి పోరాట ఫలితంగానే దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించింది. భారత మాతకు స్వేచ్ఛావాయువులు అందించేందుకు మహాత్మా గాంధీజీ శాంతి మార్గంలో పోరాడారని కొనియాడారు. సుభాష్ చంద్రబోస్, భగత్‌సింగ్, సుఖ్‌దేవ్, రాజ్‌గురు, చంద్రశేఖర్ అజాద్ వంటి ఎందరో ప్రాణాలను లెక్కచేయకుండా దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడారని అన్నారు.దేశ స్వతంత్రం ఎందరో వీరుల పోరాట ఫలితం80 ఏండ్ల స్వతంత్ర భారతావనిలో ఇంకా రైతాంగానికి ఎరువులు, విత్తనాలు అందడం లేదు. దేశ రాజధానిలో ఏడాది పాటు రైతులు ఉద్యమించి వారి హక్కులను సాధించుకున్నారునిన్న మొన్నటి వరకు విద్యార్థులు వారికి జరిగిన అన్యాయంపై పోరాడి, కేంద్ర ప్రభుత్వ మెడలు వంచడం జరిగింది. స్వాతంత్ర్య ఉద్యమ స్ఫూర్తితో మనం మన హక్కుల సాధన కోసం



ఉద్యమిద్దామని పిలుపునిచ్చారు. తెలంగాణ స్వరాష్ట్రాన్ని కేసీఆర్ గారు గాంధీజీ చూపిన అహింస, శాంతియుత నిరసన మార్గాల్లో సాధించారు. సాధించిన తెలంగాణను 10 ఏండ్లలో దేశంలోనే అగ్రభాగాన నిలిపిన ఘనత కేసీఆర్ కే దక్కుతుంది అని అన్నారు. రెండున్నరేళ్ల కాంగ్రెస్ పాలనలో తెలంగాణ సమాజానికి ఇచ్చిన ఏ ఒక్క హామీని అమలు చేయలేదు. 6 గ్యారంటీలు, 420 హామీలు అమలును ఈ కాంగ్రెస్ ప్రభుత్వం విస్మరించింది, అందుకే తెలంగాణ ప్రజల తరపున బీఆర్ఎస్ పోరాడుతుంది అని అన్నారు. కార్యక్రమంలో మాజీ చైర్మన్లు, మాజీ కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

ఆత్మకూర్, ప్రభాత వార్త ఆగస్టు 15



80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఆత్మకూర్ మండలం నీరుకుల్లా గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా నీరుకుళ్ల గ్రామంలోని పీఏసీఎస్ భవనం వద్ద నిర్వహించిన వేడుకల్లో పీఏసీఎస్ వైస్ చైర్మన్ పోతరాజు రాజు జాతీయ జెండాను ఎగురవేసి త్రివర్ణ పతాకానికి గౌరవ వందనం చేసి జాతీయ గీతం ఆలపించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ స్వాతంత్రం కోసం ప్రాణత్యాగం చేసిన స్వాతంత్ర్య సమరయోధుల సేవలను స్మరించుకోవాలని అన్నారు. వారి త్యాగాలను స్ఫూర్తిగా తీసుకుని దేశాభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని సూచించారు. రైతుల సంక్షేమం కోసం సహకార సంఘాలు మరింత సమర్థవంతంగా పనిచేయాలని ఆకాంక్షి ంచారు. కార్యక్రమంలో సర్పంచ్ నీరజ, సీఈవో లక్ష్మయ్య పీఏసీఎస్ డైరెక్టర్లు, సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## బ్రిటిష్ పాలన నుండి మన దేశం విముక్తి పొందిన రోజు స్వాతంత్ర్య దినోత్సవం

కాజిపేట్ మండలం ఆగస్టు 15(ప్రభాతవార్త)

కాజిపేట్ రహమత్ నగర్ మేధా స్కూల్ లో స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. భారతదేశంలో ప్రతి సంవత్సరం ఆగస్టు 15 వ తేదీన స్వాతంత్ర్య దినోత్సవం ఘనంగా,జరుపుకుంటారు.1947 ఇదే రోజున సుమారు 200 సంవత్సరాల బ్రిటిష్ వలస పాలన నుండి మన దేశం విముక్తి పొందింది. ఇది దేశం కోసం ప్రాణాలర్పించిన స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకునే అత్యంత ముఖ్యమైన జాతీయ పండుగ.ఈ సందర్భంగా మేధా స్కూల్ లో స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మేధా స్కూల్,చైర్మన్,డాక్టర్,వి.మధుకర్ రెడ్డి, దివ్య శృతి రెడ్డి. హాజరై మాట్లాడుతూ రెండు శతాబ్దాల పరాయి పాలన తర్వాత భారతదేశం ఒక స్వతంత్ర సార్వభౌమ దేశంగా అవతరించింది. 1947 ఆగస్టు 15న తొలి




ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ ఢిల్లీలోని ఎర్రకోటపై త్రివర్ణ,పతాకాన్ని,ఆవిష్కరించారు.మహాత్మా గాంధీ, భగత్ సింగ్, సుభాష్ చంద్రబోస్ వంటి ఎంతో మంది వీరుల పోరాట ఫలితమే నేడు మనం అనుభవిస్తున్న స్వేచ్ఛ.అన్నారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు నృత్యాలతో,గాంధీ,నెహ్రూ,సుభాష్ చంద్రబోస్,లాంటి పాత్రలు వేషధారణ,రూపంలో,విద్యార్థులు నిలిచారు. పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్ వారియర్స్ క్రికెటర్ వైష్ణవ్‌కు విష్ణువర్ధన్ రెడ్డి నివాళి

ఆగస్టు 15, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్:



వరంగల్ వారియర్స్ క్రికెటర్ వైష్ణవ్ మృతి పట్ల వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అల్లుడు, యువ నాయకుడు విష్ణువర్ధన్ రెడ్డి తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. ఈరోజు వైష్ణవ్ స్వగృహానికి వెళ్లిన విష్ణువర్ధన్ రెడ్డి, ఆయన పార్థివదేహానికి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. వైష్ణవ్ అకాల మరణం తీవ్రంగా కలచివేసిందని, చిన్న వయసులోనే ఆయన మృతి చెందడం కుటుంబ సభ్యులతో పాటు వరంగల్ క్రీడా అభిమానులకు తీరని లోటని అన్నారు. వైష్ణవ్ కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## నేడు పరకాల కు సీఎం రేవంత్ రెడ్డి వెయ్యి మంది బలగాలతో భారీ బందోబస్తు

పరకాల ఆగస్ట్ 15 (ప్రభాత వార్త )

రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్‌రెడ్డి పర్యటన కు పోలీసులు భారీ భద్రతా ఏర్పాట్లు చేశారు. ఆదివారం పరకాల సీఎం పర్యటన కు వెయ్యి మంది పోలీసు అధికారులు, సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేస్తున్నారు.ముగ్గురు డీసీపీలు, 15 మంది ఏసీపీలు, 25 మంది సీఐలు, 45 మంది ఎస్ఐలతో పాటు ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొంటున్నారు. హెలిప్యాడ్, సభా ప్రాంగణం, సీఎం రాకపోకల మార్గాలు, వీఐపీ ప్రాంతాలు, పార్కింగ్ ప్రదేశాల వద్ద భద్రతను కట్టుదిట్టం చేశారు.సీఎం సభకు భారీగా ప్రజలు వచ్చే అవకాశం ఉండటంతో ట్రాఫిక్ నియంత్రణ, వాహనాల పార్కింగ్, ప్రజల ప్రవేశ మార్గాలు, బారికేడింగ్, అత్యవసర మార్గాలపై ప్రత్యేక దృష్టి సారించారు. అనుమానాస్పద వ్యక్తులు, వస్తువులపై నిఘా ఉంచడంతో పాటు సభా ప్రాంగణంలో భద్రతా తనిఖీలు నిర్వహిస్తున్నారు.పోలీస్, రెవెన్యూ, మున్సిపల్, వైద్య, అగ్నిమాపక తదితర శాఖల అధికారులు సమన్వయంతో ఏర్పాట్లు చేస్తున్నారు. సభకు వచ్చే ప్రజలకు తాగునీరు, వైద్య సేవలు, పారిశుధ్యం వంటి సౌకర్యాలు కల్పిస్తున్నారు.సీఎం రేవంత్‌రెడ్డి పరకాలలో పూర్తయిన 100 పడకల ఏరియా ఆస్పత్రి, డిగ్రీ కళాశాల భవనాలను ప్రారంభించడంతో పాటు పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేయనున్నారు. అనంతరం పశువుల సంత మైదానంలో ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో పాల్గొంటారు. సీఎం పర్యటనకు సంబంధించి అవసరమైన అన్ని భద్రతా ఏర్పాట్లను పూర్తి చేసినట్లు పోలీసులు తెలిపారు



## బీఆర్ఎస్ హయాంలో పరకాల అభివృద్ధి కాంగ్రెస్ హయాంలో రంగులు, ప్రారంభోత్సవాలే!మాజీ ఎమ్మెల్యే చల్లా

పరకాల ఆగస్ట్ 15 (ప్రభాత వార్త )



బీఆర్ఎస్ హయాంలో,కేసీఆర్ సహకారంతో పరకాల ప్రజల ఆకాంక్ష మేరకు మంజూరుచేసి పూర్తి చేసిన 100 పడకల ఆసుపత్రి, డిగ్రీ కళాశాలకు రంగులు వేసి,తామే అభివృద్ధి చేసినట్లు ఎమ్మెల్యే గొప్పలు చెప్పుకుంటున్నారని మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి విమర్శించారు. శనివారం పరకాలలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ రెండున్నరేళ్లలో పరకాల పట్టణానికి కాంగ్రెస్ ప్రభుత్వం కొత్తగా చేసిందేమీ లేదని, పూర్తయిన 100 పడకల ఆసుపత్రిని ఇంతకాలం ప్రజలకు ఎందుకు అందుబాటులోకి తీసుకురాలేకపోయారో ఎమ్మెల్యే ఆత్మవిమర్శ చేసుకోవాలని అన్నారు.ఇప్పటికీ హాస్పిటల్ కి సంబంధించిన పరికరాలు అందుబాటులో లేవని,సిబ్బంది నియామకం కూడా కాలేదని అన్నారు.సిబ్బంది నియామకం పారదర్శకంగా ఉండాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ చేసిన పనులకు రంగులు వేసుకోవడం కాదు.. కాంగ్రెస్ చేసిన ఒక్క కొత్త అభివృద్ధి పనినైనా ప్రజలకు చూపించాలని చల్లా ధర్మారెడ్డి సవాల్ విసిరారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## 62వ డివిజన్,రహమాత్ నగర్ లోస్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

కాజిపేట్ మండలం ఆగస్టు 15(ప్రభాతవార్త)



స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు కాజిపేట ,62వడివిజన్,రహమాత్,నగర్,లోఘనంగానిర్వహించారుఈ,కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జక్కుల.రవీందర్ యాదవ్ తాజా మాజీ కార్పొరేటర్ పాల్గొని జాతీయ,జెండానుఆవిష్కరించారు.అనంతరం దేశ స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ, దేశభక్తి స్ఫూర్తితో ఈ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంల ో,తాడూరి.ప్రశాంత్,గిన్నారపు శ్యామ్,నద్దునురి రోహిత్, మంద కుమార్, కలువల.ప్రవీణ్, పిల్లి కమలాకర్, కమలాకర్ కలువల కరుణాకర్, కలువల,మనోహర్,సాగర్,జీవన్ ప్రకాష్,కలువల భాస్కర్,ఎల్లా స్వామి,మదాసి ఖాసీం, తదితరులు పాల్గొన్నారు.